
**Rahul's ✔**
*Topper's Voice*

**AS PER CBCS SYLLABUS**



**LATEST EDITION**
**2021 - 2022**

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## I Year II Sem

# తెలుగు

- స్టడీ మ్యాన్యువల్
- స్వల్ప సమాధాన ప్రశ్నలు
- బహుళైచ్ఛిక ప్రశ్నలు
- ఖాళీలను పూరించండి
- మాదిరి ప్రశ్నాపత్రములు
- ప్రశ్నాపత్రములు

**Price ` 119-00**

- by -
**WELL EXPERIENCED LECTURER**

**Rahul Publications™**
**Hyderabad. Ph : 66550071, 9391018098**

All disputes are subjects to Hyderabad Jurisdiction only

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## I Year II Sem

# తెలుగు

*Inspite of many efforts taken to present this book without errors, some errors might have crept in. Therefore we do not take any legal responsibility for such errors and omissions. However, if they are brought to our notice, they will be corrected in the next edition.*

© *No part of this publications should be reporduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording and/or otherwise without the prior written permission of the publisher*

***Price ` 119-00***

*Sole Distributors :* ☎ : **66550071, Cell : 9391018098**

VASU BOOK CENTRE

**Shop No. 3, Beside Gokul Chat, Koti, Hyderabad.**

**Maternity Hospital Opp. Lane, Narayan Naik Complex, Koti, Hyderabad.**

**Near Andhra Bank, Subway, Sultan Bazar, Koti, Hyderabad -195.**

C O N T E N T S

# తెలుగు


| | |
|---|---|
| **యూనిట్ - I: ప్రాచీన కవిత్వం** | **1 - 58** |
| **1. గజేంద్ర మోక్షం – పోతన** | **1 - 22** |
| పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యములు | **2 - 11** |
| వ్యాసరూప ప్రశ్నలు | **12 - 13** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **13 - 19** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **20 - 22** |
| బహుళైచ్ఛిక ప్ర శ్నలు | **20 - 20** |
| ఖాళీలను పూరింపుము | **21 - 21** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **22 - 22** |
| **2. హనుమత్ సందేశము – మొల్ల** | **23 - 36** |
| పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యములు | **25 - 30** |
| వ్యాసరూప ప్రశ్నలు | **31 - 33** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **33 - 36** |
| **3. సుభాషితములు – ఏనుగు లక్ష్మణకవి** | **37 - 58** |
| ప్రతిపదార్థ తాత్పర్యములు | **38 - 50** |
| సంక్షిప్త సమాధానాలు గల ప్రశ్నలు | **51 - 53** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **53 - 56** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **57 - 58** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **57 - 57** |
| ఖాళీలను పూరింపుము | **58 - 58** |

| | |
|---|---|
| **యూనిట్ - II: ఆధునిక కవిత్వం** | **59 - 94** |
| **1. స్నేహలతలేఖ - రాయప్రోలు సుబ్బారావు** | **59 - 66** |
| వ్యాసరూప ప్రశ్నలు | **61 - 61** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **61 - 62** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **62 - 66** |
| **2. అంతర్నాదం - దాశరథి** | **67 - 74** |
| వ్యాసరూప ప్రశ్నలు | **68 - 69** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **69 - 69** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **69 - 71** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **72 - 74** |
| బహుళైచ్ఛిక ప్ర శ్నలు | **72 - 72** |
| ఖాళీలను పూరింపుము | **73 - 73** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **74 - 74** |
| **3. ప్రపంచపదులు - సి. నారాయణరెడ్డి** | **75 - 86** |
| వ్యాసరూప ప్రశ్నలు | **77 - 77** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **77 - 78** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **78 - 83** |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | **84 - 86** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **84 - 84** |
| ఖాళీలను పూరింపుము | **85 - 85** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **86 - 86** |

| | |
|---|---|
| **4. అల్విదా – కౌముది** | **87 - 94** |
| వ్యాసరూప ప్రశ్నలు | **88 - 89** |
| సందర్భ సహిత వ్యాఖ్యలు | **89 - 91** |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | **92 - 94** |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | **92 - 92** |
| ఖాళీలను పూరింపుము | **93 - 93** |
| లఘు సమాధానం గల ప్రశ్నలు | **94 - 94** |
| **యూనిట్ - III: వచన విభాగం** | **95 - 117** |
| **1. యుగాంతం – నెల్లూరి కేశవస్వామి** | **95 - 99** |
| వ్యాసరూప ప్రశ్నలు | **96 - 98** |
| లఘు సమాధాన ప్రశ్నలు | **98 - 99** |
| **2. ఎంకన్న – పి. యశోదారెడ్డి** | **100 - 102** |
| వ్యాసరూప ప్రశ్నలు | **102 - 102** |
| **3. మామిడిపండు – సురవరంప్రతాపరెడ్డి** | **103 - 105** |
| వ్యాసరూప ప్రశ్నలు | **105 - 105** |
| **4. మా ఊరుపోయింది – కృష్ణశాస్త్రి** | **106 - 117** |
| వ్యాసరూప ప్రశ్నలు | **108 - 108** |
| **యూనిట్ - IV** | |
| ఛందస్సు | **109 - 117** |

## ప్రశ్నాపత్రములు


January / February - 2021 118 - 123

May / June - 2019 124 - 129

May / June - 2018 130 - 135


## మాదిరి ప్రశ్నాపత్రములు


మాదిరి ప్రశ్నాపత్రము – I 136 - 139

మాదిరి ప్రశ్నాపత్రము – II 140 - 142

మాదిరి ప్రశ్నాపత్రము – III 143 - 146

# సిలబస్

## యూనిట్ - I: ప్రాచీన కవిత్వం

| | | | |
|---|---|---|---|
| 1. | గజేంద్ర మోక్షం | – | పోతన |
| 2. | హనుమత్ సందేశము | – | మొల్ల |
| 3. | సుభాషితములు | – | ఏనుగు లక్ష్మణకవి |

## యూనిట్ - II: ఆధునిక కవిత్వం

| | | | |
|---|---|---|---|
| 1. | స్నేహలతలేఖ | – | రాయప్రోలు సుబ్బారావు |
| 2. | అంతర్నాదం | – | దాశరథి |
| 3. | ప్రపంచపదులు | – | సి. నారాయణరెడ్డి |
| 4. | అల్విదా | – | కౌముది |

## యూనిట్ - III: వచన విభాగం

| | | | |
|---|---|---|---|
| 1. | యుగాంతం | – | నెల్లూరి కేశవస్వామి |
| 2. | ఎంకన్న | – | పి. యశోదారెడ్డి |
| 3. | మామిడిపండు | – | సురవరంప్రతాపరెడ్డి |
| 4. | మా ఊరుపోయింది | – | కృష్ణశాస్త్రి |

## యూనిట్ - IV

1. ఛందస్సు

UNIT I

ప్రాచీన కవిత్వం

1. గజేంద్రమోక్షము – పోతన
2. హనుమత్ సందేశం – మొల్ల
3. సుభాషితాలు – ఏనుగులక్ష్మణకవి

# 1. గజేంద్రమోక్షము

**– బమ్మెర పోతన**

**కవిపరిచయం :**

బమ్మెర పోతన 15వ శతాబ్దమునకు చెందిన వాడు. ఈయన తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్లు జిల్లాలోని బమ్మెర అనే గ్రామంలో జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు లక్కమాంబ, కేసన. ఈయకు "సహజ పండితుడు" అను బిరుదము కలదు. ఈయన భాగవతమును 12 స్కంధాలలో రచించాడు. భాగవతమును శ్రీరామచంద్రునికే అంకిత మిచ్చాడు.

పోతన వీరభద్రవిజయము, భోగినీదండకము, నారాయణశతకము అను రచనలు చేశారు. భాగవతము భక్తిరస ప్రధాన కావ్యం. పోతన శ్రీరాముని భక్తుడు. ఈయన రచించిన నారాయణ శతకంలోని కొన్ని పద్యాలు అలభ్యము.

**పాఠ్యభాగ సందర్భము :**

పోతనచే రచింపబడిన భాగవంతలోని "గజేంద్రమోక్షము" అనే కథ చాలా విశిష్టమైనది. త్రికూట పర్వత ప్రాంతమందు గల అరణ్యములో ఏనుగులు స్వేచ్ఛగా వనవిహారము చేయసాగాయి. అలా వనవిహారము చేస్తూ అలసిన గజేంద్రుడు దాహంతో సమీపంలోని నీటి కొలనుకు వెళ్లాడు. ఆ సరస్సులో ఆడ ఏనుగులతో సంతోషంగా సంచరిస్తున్న గజేంద్రుని ఆ సరస్సులోని ఓ మొసలి చూసింది. ఆ మొసలి ఆ గజేంద్రుని కాలును పట్టుకుంది. మొసలి నుంచి తన కాలును విడిపించుకునే నిమిత్తం గజేంద్రుడు మకరరాజుతో పోరాడసాగింది. ఈ పోరాటం సుమారు పద్దెనిమిది వేల సంవత్సరాలు (18000) సాగాయి. గజము తన శక్తి నంతా ఉపయోగించి మొసలి బారి నుండి విడిపించుకునే ప్రయత్నం చేశాడు. కాని సాధ్యం కాలేదు. ఈ పోరాటంలో గజేంద్రుడు పూర్తిగా అలసిపోయాడు. ఆపదలో ఆదుకునే భగవంతుడిని రక్షించమని ప్రార్థన చేశాడు. కాని ఫలితం లేకపోయింది. పూర్వ జన్మపుణ్యఫలం వలన గజేంద్రునికి దివ్యజ్ఞానం కలిగింది. ఆ జ్ఞానం చేత గజేంద్రుడు తన మనస్సులో భగవంతుడి గురించి ఆలోచిస్తూ శ్రీమన్నారాయణున్ని ధ్యానించి, మొసలిబారి నుండి రక్షణ పొందే కథయే ఈ 'గజేంద్రమోక్షం' అనే పాఠ్యాంశం.

ఈ పాఠ్యాంశం భాగవతం అష్టమస్కంధంలోని "గజేంద్రమోక్షము" అనే పాఠ్యాంశం లోనిది.

## పద్యాలు - ప్రతిపదార్థ తాత్పర్యములు

**శా :** లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె, బ్రాణంబులున్
తావుల్ దప్పెను, మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్
నీవేదప్ప నితఃపరంబెఱుఁగ మన్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా !

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| రావే యీశ్వర ! | = | రావయ్యా పరమేశ్వర! |
| లావొక్కింతయు | = | నాలో శక్తి ఏ మాత్రం |
| లేదు | = | లేదు |
| ధైర్యము | = | ధైర్యము |
| విలోలంబు అయ్యెను | = | జారుచున్నది (సన్నగిల్లు చున్నది) |
| ప్రాణంబులున్ | = | నాప్రాణాలు |
| తావుల్ తప్పెను | = | పట్టు తప్పు చున్నది |
| మూర్ఛవచ్చెన్ | = | మూర్ఛ వచ్చు చున్నది |
| తనువున్ | = | శరీరము కూడా |
| డస్సెన్ | = | అలసిపోయినది |
| శ్రమంబు అయ్యెడిన్ | = | శ్రమ కలుగుచున్నది |
| నీవే తప్ప | = | నీవు తప్ప |
| ఇతఃపరంబు | = | పరలోకము (మరొక్కదారి) |
| ఎఱుంగన్ | = | తెలియదు |
| దీనునిన్ | = | ఈ దీనుడిని (నన్ను) |
| మన్నింపన్ తగన్ | = | తగురీతి మన్నింపుమా |
| వరద | = | వరముల నిచ్చు వాడా! |
| కావవే | = | రక్షింపవా ? |

| | | |
|---|---|---|
| భద్రాత్మకా | = | భద్రత చేకూర్చు వాడా! |
| సంరక్షింపు | = | నన్ను రక్షింపుము (దేవా) |

**భావము :** ఓ పరమేశ్వరా! నాలో శక్తి నశించినది. ధైర్యం సన్నగిల్లినది. ప్రాణాలు పోతున్నట్లుగా వుంది. మూర్ఛ కలుగుచున్నది. శరీరము అలసి పోయినది. అలసటగా నున్నది. నాకు నీవు తప్ప మరో దిక్కులేదు. నాకు వేరే దారి లేదు. దీనుడినైన నన్ను ఆదుకొనుట న్యాయము. ఓ వరాలిచ్చే దేవా! దేవాదిదేవా! ప్రభూ రావయ్యా! రక్షించు. ఓ మంగళ స్వరూపా నన్ను కాపాడు. కరుణించు అని భావం

**2. ఉ.** ఓ కమలాప్త! యో వరద! యో ప్రతిపక్ష విపక్షదూర! కు
య్యో! కవి యోగి వంద్య! సుగుణోత్తమా! యో శరణాగతమరా
నోకహ! యో మునీశ్వర మనోహర! యో విపులప్రభావ! రా
వే, కరుణింపవే, తలపవే, శరణార్థిని నన్నుఁ గానవే

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| ఓ కమలాప్త | = | ఓ లక్ష్మికి బంధువా!, లక్ష్మీనాధుడా (శ్రీమహా విష్ణువు) |
| ఓ వరద | = | వరము లిచ్చేవాడా! |
| ఓ ప్రతిపక్ష విపక్షదూర | = | శత్రుల యందు కూడా వైరము లేనివాడు |
| కుయ్యో | = | అయ్యో |
| కవి యోగి వంద్య | = | కవుల చేత, యోగుల చేత నమస్కారాలు అందుకునే వాడ (శ్రీమహా విష్ణువు) |
| సుగుణోత్తమా | = | మంచి గుణములు కల్గిన వాడు |
| శరణ | = | శరణు |
| ఆగత | = | పొందిన వారికి |
| అమరఅనోకహ | = | దేవతా వృక్షమైన కల్పవక్షంలా ఆదరించేవాడా! |
| ఓ మునీశ్వరమనోహర | = | మునులు మనసులను దోచుకున్నవాడా! |
| ఓ విమలప్రభావ | = | నిర్మిలమైన మహిమలు కలవాడా! |
| రావే | = | రా(రమ్ము) |

| | | |
|---|---|---|
| కరుణింపవే | = | దయచూపవే |
| తలపవే | = | నన్ను గుర్తు చేసుకో |
| శరణార్థిని | = | శరణు కోరుతున్నాను |
| నిన్నున్ | = | నిన్ను (నాకై) |
| కానవే | = | చూడుము (కాపాడు) |

**భావము :** ఓ లక్ష్మీ నాథా! వరము లిచ్చి ఆదుకునే వాడా! శత్రువులైనా కూడా విరోధము చూపనివాడా! నా మొఱ (ప్రార్థన) వింటున్నావా! కవుల చేత, ముని, యోగుల చేత నమస్కారాలు పొందువాడా! మంచి గుణాలు కల్గినవాడా! నిన్ను శరణుకోరిన వారికి కల్పవృక్షంలా ఆదుకునేవాడా! మునీంద్రులకు యిష్టమైన వాడా! నిర్మలమైన మహిమలు కలిగిన ఓ దేవా! నాకోసం వచ్చి నన్ను కరుణించు, నన్ను కాపాడు (రక్షించు) అని భావము.

**మ 3.** అల వైకుంఠపురంబులో నగరిలో నా మూల సౌధంబు దా
వల మందార వనాంతరామృతసరః ప్రాంతేందుకాంతోపలో
త్పల పర్యంక రమావినోది యగు నాపన్నప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము 'పాహిపాహియనఁ గుయ్యాలించి సంరంభియై

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| అల వైకుంఠపురంబులోన్ | = | ప్రసిద్ధమైన ఆ వైకుంఠ పట్టణములో |
| నగరిలోన్ | = | ఆ అంతఃపురంలో |
| ఆ మూల సౌధంబు | = | ఆ భవనమునకు ఓ మూలన |
| మందారవన | = | కల్ప వృక్షముల తోటల |
| అంతః | = | మధ్యలో |
| అమృతసరః | = | అమృత సరస్సు యొక్క |
| ప్రాంత | = | సమీపంలో వున్న |
| ఇందుకాంత ఉపల | = | చంద్రకాంత శిలలపైన |
| ఉత్పల పర్యంక | = | నల్లకలువల పాన్పుమీద |
| రమా వినోది అగు | = | లక్ష్మీదేవితో సరదాగా విహరించే వాడు |

| | | |
|---|---|---|
| ఆపన్న ప్రసన్నుండు | = | ఆపదలలో ఉన్నవారిని ఆదుకొనుటలో ప్రీతికల వాడు (శ్రీ మహావిష్ణువు) |
| విహ్వల | = | భయముచే అవయవములు స్వాధీనము లేక పట్టు తప్పు చుండగా |
| నాగ + ఇంద్రము | = | గజరాజు |
| పాహి పాహి | = | రక్షించు, కాపాడు |
| అనిన్ | = | అన్నపుడు |
| కుయిన్ ఆలించి | = | ఆ మొర (ప్రార్థన) ఆలకించి |
| సురంభియై | = | రక్షించేందుకు సిద్ధమై |

**భావము :** ఆపదలలో ఉన్నవారిని రక్షించే స్వభావం కలిగిన శ్రీ మహావిష్ణువు ఆ సమయంలో వైకుంఠంలోని అంతఃపురంలో ఉన్నాడు. ఆ అంతఃపుర మధ్యలో గల భవన సమీపంలోని కల్పవృక్షముల మధ్య భాగంలో అమృత సరస్సు ఒకటి వుంది. ఆ సరస్సు సమీపానగల చంద్రకాంత అరుగులపైన నల్ల కలువల పాన్పు (పరుపు) పై శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవితో కలిసి వినోదిస్తున్న సమయంలో, ప్రాణములు పోతాయనే భయంతో "కాపాడు కాపాడు" అని ప్రార్థిస్తున్న గజేంద్రుని ప్రార్థన విష్ణువుకు తెలిసి, ఆ గజేంద్రుని కాపాడుటకు సిద్ధపడినాడు అని భావం.

**మ4.** సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపఁడే
పరివారంబును జేరఁ దభ్రగపతిం బన్నింపఁ దాకర్ణి కాం
తర ధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివాదప్రోద్ధతీ శ్రీకుచో
పరి చేలాంచల మైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| గజప్రాణవనోత్సాహియై | = | గజరాజు ప్రాణాలను రక్షించాలని ఉత్సాహంతో |
| సిరికిన్ | = | లక్ష్మీదేవికి |
| చెప్పడు | = | చెప్పలేదు |
| శంఖ చక్రయుగమున్ | = | శంఖు చక్రము అనే రెంటిని |

| | | |
|---|---|---|
| చేదోయిన్ | = | తన రెండు చేతులలోకి |
| సంధింపడు | = | చేర్చడు, ధరింపడు, తీసుకోలేదు |
| ఏ పరివారంబున్ | = | ఏ పరిజనమును, సేవకులను |
| చేరడు | = | పిలవడు (పిలవలేదు) |
| అభ్రగపతిన్ | = | తన వాహనమైన గరుత్మంతుని కూడా |
| పన్నింపడు | = | ఎక్కేందుకు సిద్ధం చేసుకోలేదు |
| ఆ కర్ణికా అంతర | = | చెవి కమ్మల వరకు జారిన |
| ధమ్మిలమున్ | = | జుట్టు ముడిని |
| చక్కన్ ఒత్తడు | = | సవరించుకోలేదు (సరిచేసుకోలేదు) |
| వివాద | = | ప్రణయకలహములో |
| ప్రోద్ధత | = | మీద ఉండి పోయిన |
| శ్రీ | = | లక్ష్మీదేవి |
| కుచ | = | స్తనముల |
| ఉపరి | = | పై భాగాన కల్గిన |
| చేల అంచలము | = | పైట కొంగును |
| ఐనన్ | = | కూడా (సైతం) |
| వీడడు | = | చేతి నుండి విడిచి పెట్టలేదు. |

**భావము :** శ్రీ మహావిష్ణువు గజేంద్రుని ప్రాణాలను రక్షించాలనే ఉత్సాహంతో బయలు దేరుతున్నప్పుడు ఆ విషయాన్ని తన భార్య అయిన లక్ష్మీదేవికి చెప్పలేదు. తన పరివారము (సేవకులను)ను పిలవలేదు. తన వాహనమైన గరుత్మంతుడిని పిల్వలేదు. చెవి కమ్మల వరకు జారిపోయిన వెంట్రుకలను సవరించుకోలేదు. ప్రణయ కలహంలో లక్ష్మీదేవి పైట కొంగు తన చేతిలో ఉన్నదానిని వదలి పెట్టలేదు. గజేంద్రుని రక్షించాలనే ఉద్దేశంతో శ్రీ మహా విష్ణువు మొసలితో యుద్ధానికి అవసరమైన ఆయుధములను ధరించకుండానే హడావిడిగా బయలు దేరాడు. తన చేతిలో ఉన్న లక్ష్మీదేవి పైటకొంగును కూడ విడిచి పెట్టలేదు. లక్ష్మీదేవి కూడా విష్ణుమూర్తితో సహా గజేంద్రుని కాపాడేందుకు బయలుదేరారని భావం

**మ5.** తన వెంటన్ సిరి, లచ్చి వెంట నవరోధవ్రాతమున్ దాని వె
న్కను బక్షీంద్రుడు, వాని పొంతను ధనుః కౌమోదకీ శంఖ చ
క్రనికాయంబును, నారదుండు, ధ్వజినీకాంతుండుఁదా వచ్చిరొ
య్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాల గోపాలమున్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| తన వెంటన్ | = | విష్ణువు వెనుక |
| సిరి | = | లక్ష్మీదేవియు |
| లచ్చి వెంటన్ | = | లక్ష్మీదేవి వెనుక |
| అవరోధవ్రాతమున్ | = | అంతఃపుర స్త్రీల సముదాయము |
| పక్షీంద్రుడు | = | పక్షిరాజైన గరుత్మంతుడు |
| వాని | = | గరుత్మంతుడి |
| పొంతను | = | సమీపములో |
| చక్రనికాయంబును దనుః | = | శార్ఙ్గము అనే ధనుస్సు |
| కౌమోదక్ | = | కౌమోదకము అనే గవ |
| శంఖ | = | పాంచ జన్యము అనే శంఖము |
| చక్ర | = | సుదర్శనము అనే చక్రము మొదలైన |
| నికాయంబున్ | = | ఆయుధముల యొక్క |
| నారదుండున్ | = | నారదుడు |
| ధ్వజినీకాంతుండున్ | = | సైనాధిపతియైన విష్వక్సేనుడు |
| వైకుంఠపురంబునన్ | = | పిల్లల నుండి పెద్దల వరకు |
| బయ్యనన్ | = | వరుసక్రమములో (ఒక్కరి తరువాత ఒకరు) |
| తాన్ | = | తాము |
| విచ్చిరి | = | వచ్చారు |

**భావము :** ఆ సమయములో విష్ణువు వెనుక లక్ష్మీ, ఆమె వెనుక అతఃపుర స్త్రీలూ, వారి వెనుక గరుత్మంతుడూ, అతని ప్రక్కనే విల్లూ, గద, శంఖమూ, చక్రమూ, నారదుడూ, సైన్యాధిపతి విష్వక్సేనుడు వచ్చారు. వారి వెనుక వరుసగా వైకుంఠ నగరంలో నున్న వారందరూ వచ్చారని భావం.

**మ6.** కరుణాసింధుcడు శౌరి వారి చరమున్ ఖండింపcపగాc బంపె స
త్వరితాకంపిత భూమి చక్రము మహోద్వ ద్విస్ఫులింగచ్ఛటా
పరిభూతాంబర శుక్రమున్ బహువిధ బ్రహ్మాండ భాండ చ్ఛటాం
తర నిర్వక్రమc బాలితాఖిల సుధాంధశ్చక్రముం జక్రమున్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| కరుణాసింధుడు | = | దయకు సముద్రము వంటివాడు |
| శౌరి | = | శ్రీ మహా విష్ణువు |
| వారి చరమున్ | = | నీటిలో సంచరించే మొసలి |
| ఖండింపగాన్ | = | తలను తుంచటము, చంపటము |
| సత్వరితా | = | వేగముతో కూడిన |
| ఆకంపిత | = | అంతటిని కంపింపచేసే |
| భూమి చక్రమున్ | = | భూమండలానికి |
| మహా ఉద్యత్ | = | గొప్పగా పైకి లేచే |
| విస్ఫులింగ | = | అగ్ని కణముల యొక్క |
| ఛటా | = | సమూహములతో |
| పరిభూత | = | తిరస్కరింపబడిన |
| అంబర | = | ఆకాశమందలి |
| శుక్రమున్ | = | శుక్ర గ్రహము |
| బహు విధ | = | అనేక విధములైన మరియు |
| బ్రహ్మాండ | = | బ్రహ్మాండములనే |
| భాండచ్ఛటా | = | కుండలముల యొక్క |
| అంతర | = | సందుల యందు |
| నిర్వక్రమున్ | = | ఆటంకము లేకుండా |

| | | |
|---|---|---|
| పాలిత | = | కాపాడడానికి |
| అఖిల | = | సమస్తమైన |
| సుధాంధః | = | అమృతాహారులైన దేవతల |
| చక్రమున్ | = | సమూహము కల్గిన |
| చక్రమున్ | = | సుదర్శన చక్రమును |
| పంపెన్ | = | శ్రీ మహా విష్ణువు పంపించాడు. |

**భావము :** దయా సముద్రుడైన శ్రీ మహావిష్ణువు, తన భక్తుడైన గజేంద్రుని కాపాడడానికి, మొసలిని సంహరించడానికి సుదర్శన చక్రాన్ని ప్రయోగించాడు. ఆ చక్రం భూమండలాన్నంతా కంపింప చేసే బలం కల్గినది. చక్రం నుండి వెలువడుతున్న అగ్ని కణాలు ఆకాశంలో శుక్ర గ్రహాన్ని సైతం తిరస్కరిస్తూ బ్రహ్మాండ భాండముల మధ్య ఎదురు లేని శక్తితో సమస్త దేవతలను రక్షించే సుదర్శన చక్రాన్ని శ్రీ మహావిష్ణువు తన భక్తుడైన గజేంద్రుని రక్షించేందుకు పంపించాడు అని భావం.

**శా7.** అంభోజాకర మధ్య నూతన నళిన్యాలింగన క్రీడనా
రంభుండైన వెలుంగుఱేని చెలువారన్ వచ్చి నీటన్ గుభుల్
గుంభ ద్వారముతోఁ గొలంకును గలంకం బొందఁగాఁ జొచ్చిదు
ష్టాంభోవర్తి వసించు చక్కటికి డాయంబోయి హృద్వేగమై

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| అంభోజ ఆకర | = | పద్మములకు నిలయమైన సరస్సులో |
| మధ్య | = | మధ్యలో నున్న |
| నూతన | = | కొత్తదైన |
| నళినీ ఆలింగన | = | తామర తీగను కౌగిలించుకోవటం అనే |
| క్రీడన్ | = | ఆటను |
| ఆరంభుఁడైన | = | ప్రారంభించిన వాడైన |
| వెలుంగుఱేని | = | సూర్యుని వలె |
| చెలువారన్ | = | ఒప్పునట్లుగా |

| | | |
|---|---|---|
| వచ్చి | = | వచ్చి |
| నీటన్ | = | నీటిలో |
| గుభుల్ గుంభద్వానముతోన్ | = | గుభుల్, గుభుల్ అనే ధ్వనితో |
| కొలంకున్ | = | సరస్సు అంతా |
| కలంకన్ పొందగాన్ | = | కలత పొందునట్లుగా |
| చొచ్చి | = | సరస్సులో ప్రవేశించి |
| హృత్ వేగము ఐ | = | మనో వేగముతో |
| దుష్టాంభోవర్తి | = | నీళ్ళల్లో నివసించే దుర్మార్గమైన మొసలి |
| వసించు | = | నివసించే |
| చక్కటికిన్ | = | ఆ ప్రదేశానికి |
| డాయున్ పోయి | = | సమీపించే విధంగా వెళ్ళి |

**భావము :** శ్రీ మహా విష్ణువు వదలిన సుదర్శన చక్రం సరస్సులోని నూతన పద్మాలను కౌగిలించుకోవటానికి సూర్యబింబములా ఉంది. ఆ చక్రం మనోవేగంతో వెళుతున్నప్పుడు నీళ్లలో, గుభుల్లు, గుభుల్లు అనే శబ్దం వల్ల సరస్సు కలత పడే విధంగా లోపలికి ప్రవేశించే దుర్మార్గమైన మొసలిని సంహరించేందుకు సుదర్శన చక్రము వచ్చింది అని భావం.

**శా8.** భీమంబై తలఁద్రుంచి ప్రాణములఁ బాపెం జక్ర మాశుక్రియన్
హేమాక్ష్మాధర దేహముం జకిత వనే భ్యేంద్ర సందోహమున్
గామ క్రోధన గేహమున్ గరటి రక్త స్రావ గాహంబుని
స్సీయోత్సాహము వీత దాహము జయశ్రీమోహమున్ గ్రాహమున్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| చక్రము | = | శ్రీ మహా విష్ణువు యొక్క సుదర్శన చక్రం |
| భీమంబై | = | భయంకరంగా |
| హేమక్ష్మాధర | = | బంగారు పర్వతమైన మేరు పర్వతం లాంటి |
| దేహమున్ | = | శరీరము కలిగినది |

| | | |
|---|---|---|
| చకిత | = | భయపడే విధంగా |
| వన్య | = | అడవి లోపల |
| ఇభ + ఇంద్ర | = | గజ రాజుల |
| సందోహమున్ | = | సమూహము |
| కామ | = | కామానికి (కోరికకు) |
| క్రోధ | = | కోపానికి |
| గేహమున్ | = | నిలయమైన |
| కరటి | = | ఏనుగు |
| రక్తస్రావ | = | రక్తప్రవాహంలో |
| గ్రాహంబున్ | = | స్నానం చేసింది (మునిగింది) |
| నిస్సీమ | = | అంతులేని |
| ఉత్సాహమున్ | = | ఉత్సాహముతో |
| జయశ్రీ మోహమున్ | = | జయలక్ష్మిని పొందటానికి (విజయం సాధించటానికి అని అర్థం) |
| గ్రాహమున్ | = | ఆ మొసలిని |
| తలన్ | = | తలను |
| త్రుంచి | = | ఖండించి |
| ఆశుక్రియన్ | = | చాలా వేగముగా |
| ప్రాణములన్ | = | మొసలి ప్రాణాలను |
| పాపెన్ | = | తీసింది |

**భావము :** సుదర్శన చక్రం వేగంగా వెళ్ళి, ఏనుగును భయంకరంగా హింసిస్తున్న మొసలి తలను ఖంచించి, దాని ప్రాణములను తీసింది. ఆ మొసలి మేరు పర్వతం వంటి శరీరం కలిగి వుంది. ఆ మొసలి అడవిలోని గజరాజులను సైతం భయపెట్టింది. కామ, క్రోధ నిలయమైన ఆ సరస్సు ప్రస్తుతం గజేంద్రుడి రక్తధారలతో నిండి పోయింది అని భావం.

## వ్యాసరూప ప్రశ్నలు

**Q1. గజేంద్రుడు భగవంతుని పార్థించిన విధము తెల్పుము ?**

**లేదా**

**విష్ణుమూర్తి గజేంద్రుని రక్షించిన విధానాన్ని వివరించండి?**

**జవాబు:**

పోతన రచించిన ఆంధ్ర మహాభాగవతం అష్టమ స్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాంశ సారాంశము.

త్రికూట పర్వత సమీపము నందలి అరణ్య ప్రాంతము నందు ఏనుగులు స్వేచ్ఛగా విహరించు చుండెను. వన విహారమున అలసిన గజేంద్రుడు సరస్సు సమీపానికి వెళ్ళి, దాహం వేసిన కారణంగా సరస్సులోని నీటిని త్రాగుటకు ప్రయత్నించు సమయమున ఆ సరస్సులో వుండే మకర రాజు (మొసలి) ఏనుగు కాలును నోటకరచి పట్టుకున్నది. ఏనుగు, మొసలుల మధ్య ఈ పోరాటం పద్దెనిమిది వేల సంవత్సరాలు జరిగాయి. అన్ని వేల యేళ్ళ పోరాటంలో గజేంద్రుడు ఎంతగానో అలసి పోయాడు. గత జన్మలోని పుణ్యఫలం వల్ల గజేంద్రునికి జ్ఞానోదయమై గజేంద్రుడు శ్రీ మహా విష్ణువును ప్రార్థించాడు.

గజేంద్రుడు మొసలిబారి నుండి తనను రక్షించమని భగవంతుడిని ప్రార్థించాడు. కాని భగవంతుని రక్షణ తనకు లభించుట లేదు. భగవంతుడు ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాడు కదా! దేవుడు అన్ని దిక్కుల్లో వుంటాడు కదా! మరి అలాంటి దేవుడు తనను రక్షించడానికి ఎందుకు రావటం లేదు? దుర్జనుల చేతిలో చిక్కిన సజ్జనులను కాపాడే ఆ భగవంతుడు మరి నాకు ఎందుకు సహాయం చేయటం లేదు. లోకాతీతమైనవాడు, ఆదిమధ్యాంతరములు లేని వాడు, మోక్షాన్ని అందించే ఆ పరమపురుషుడు నాకు తప్పక సాయం చేస్తాడు.

"భగవంతుడా! నాలో శక్తి క్షీణించినది. ధైర్యం కోల్పోయాను. ప్రాణం పోతున్నట్లుగా వుంది. మూర్ఛ కలుగుతున్నది. మొసలితో పోరాడి, పోరాడి అలసి పోయాను. నాకు నీవు తప్ప మరో దారి లేదు. ఆపదలో ఉన్న నన్ను ఆదుకోవటం నీ ధర్మం. ఈశ్వరా! వచ్చి రక్షించు. శత్రువుల యందు కూడా వైర భావం లేకుండా రక్షించే సుగుణములు కలిగిన వాడివి. శరణు కోరిన వారిని కల్ప వృక్షము వలె ఆదరించే వాడివి. ఓ దేవా నన్ను కనికరించి కరుణించు తండ్రి! "అని శరణు వేడుతున్న గజేంద్రుని ప్రార్థన విశ్వమంతా వ్యాపించి ఉండే బ్రహ్మాది దేవతలకు వినిపించింది. గజేంద్రుని మొఱ వైకుంఠపురందాకా చేరింది.

**వైకుంఠములో శ్రీ మహావిష్ణువు గజేంద్రుని రక్షణకైసిద్ధమగుట**

వైకుంఠనగరంలోని అంతఃపురములో సుందరమైన భవనమునకు దగ్గరలో అమృత సరస్సు సమీపంలో, చంద్ర కాంత శిలాతల్పంపై, కలువపూల పానుపుపై లక్ష్మీదేవితో కలిసి వినోదిస్తున్న సమయంలో గజేంద్రుని పార్థన విని, మహావిష్ణువు అతడి ప్రాణాలను రక్షించాలనే తొందరలో తన భార్య అయిన లక్ష్మీదేవికి మాట

మాత్రమైనా చెప్పకుండా, తన ఆయుధాలైన శంఖ చక్రాలను చేతుల్లోకి తీసుకోకుండా, తన వాహనమైన గరుడుని కూడా సిద్ధం చేసుకోలేదు. తన పరివారాన్ని (సేవకులను) పిలవలేదు. ప్రణయ కలహంలో చెవి మీదకి జారిన వెంట్రుకలను సైతం సవరించుకోలేదు. లక్ష్మీదేవి పైటకొంగు తన చేతిలో ఉందన్న విషయాన్ని మర్చి పోయి, ఆ కొంగును వదలకుండా ఉన్నపళంగా బయలుదేరాడు.

ఈ విధంగా శ్రీ మహా విష్ణువు గజేంద్రుని రక్షించేందుకు ఆకాశ మార్గాన బయలు దేరాడు. విష్ణుమూర్తి వెనుక లక్ష్మీదేవి, ఆమె వెనుక అంతఃపుర స్త్రీలు, వారి వెనుక గరుత్మంతుడు, అతడి పక్కన విల్లు, గద, శంఖ చక్రాలు, వాటి వెనుక నారదుడు, విష్వక్సేనుడు, ఇలా అందరూ శ్రీ మహా విష్ణువును అనుసరిస్తూ వైకుంఠ వాసులంతా ఆకాశ మార్గాన వస్తున్నారు.

లక్ష్మీదేవి విష్ణుమూర్తి చేతిలో ఉన్న పైట కొంగును అనుసరించి నడవసాగింది. ' నా స్వామి ఇంత తొందరగా వెళ్ళడానికి కారణం ఏమై ఉంటుంది? అడుగుదామనుకుంది. కానీ అడగలేక అయన్న, అనుసరించి నడవసాగింది. బహుశ స్వామి అనాథ స్త్రీల దీనాలాపనలు విన్నాడేమో!, లేదా దొంగలు వేదాలను దొంగిలిస్తున్నారేమో!, అని అనేక ఆలోచనలతో తొట్రుపాటుతో స్వామి వారిని అనుసరిస్తున్నది. ఆకాశ మార్గాన వస్తున్న స్వామి వారిని చూసిన దేవతలు " నమో నారాయణ" అని నమస్కరించారు. కాని స్వామి వారు వారి నమస్కారాలను స్వీకరించే స్థితిలో లేరు. గజేంద్రుని ఏ విధంగా కాపాడాలి అనే ఆయన ఆలోచన ముందు ఇతరములేవి కానరాలేదు.

**విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో మొసలి తలను నరకటం**

సముద్రుడైన శ్రీ మహా విష్ణువు ఏనుగు, మొసలి పోరాడుతున్న చెరువు సమీపానికి వచ్చి, మొసలిని చంపి రమ్మనమని తన సుదర్శన చక్రాన్ని వదిలాడు.

ఆ సుదర్శన చక్రం సరస్సులో పద్మాలను ఆలింగనం చేసుకోడానికి వస్తున్న సూర్యబింబింలా వుంది. ఆ చక్రం శరవేగంతో వెళుతున్నది. ఆ వేగానికి ఆ నీటిలో గుభిల్లు, గుభిల్లుమని ధ్వని ప్రతిధ్వనిస్తుంది. సరస్సులో గజేంద్రుడు, మొసలితో పోరాడుతున్న ప్రదేశానికి వేగంగా వెళ్ళి, మేరు పర్వతమంత తలకలిగిన మొసలి శిరస్సును సుదర్శన చక్రం ఖండించి, రెప్పపాటు కాలంలో దాని ప్రాణాలు తీసి, గజేంద్రుడిని రక్షించింది.

ఈ విధంగా తనను ప్రార్థించిన గజేంద్రుని శ్రీ మహా విష్ణువు రక్షించాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1.** కలఁడందురు దీనుల యెడ (లేదా)

గలఁడందురన్ని దిశలను (లేదా)

గలఁడు గలండనెడువాడఁడు గలఁడో లేఁడో

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** గజేంద్రుడు కొన్ని వేల సంవత్సరాలు మొసలితో పోరాటం చేశాడు. తన శరీరంలోని శక్తి సన్నదిల్లినది. తాను ఈ మొసలిని జయించలేనని భావించి, భగవంతుని అనేక విధాలుగా ప్రార్ధించాడు. కాని భగవంతుడు తన మొర ఆలకించలేదు. భగవంతుడు తనను కరుణించలేదు. అసలు భగవంతుడు ఉన్నాడా!? అనే సందేహం కలిగింది. ఆ విధంగా దేవుని ఉనికి అనుమానిస్తున్న, సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :**

1. దేవుడు దీనుల యందు ఉంటాడని భావము
2. దేవుడు అన్ని దిక్కులందును ఉంటాడని భావం
3. అసలు భగవంతుడు ఉన్నా(డో) డా? లేదా? అని భావము.

**వ్యాఖ్యానము (వివరణ) :** దేవుడనే వాడు ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాడు కదా! దేవుడు అన్ని దిక్కుల్లోను ఉంటాడు. నా లాంటి దిక్కులేని వారికి ఆ దేవుడేగా దిక్కు. అసలు దేవుడు అనే వాడు ఉన్నాడా? లేదా? మరి ఉంటే నా ప్రార్ధన విని నన్ను కాపాడలేదు ఎందుకని? అని గజేంద్రుడు ఆ భగవంతుని గురించి ఆలోచిస్తున్నాడు.

---

**2.** భక్తజనముల దీనుల పాలివాఁడు (లేదా) వినఁడె చూడఁడె తలపఁడె వేగరాఁడె.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అషమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** గజేంద్రుడు మొసలితో పోరాడు చుండగా దాని శరీరములో శక్తి సన్నగిల్లి, అలసిపోసాగాడు. తాను ఎంత ప్రార్ధించినా ఆ దేవుడు తనను కరుణించటం లేదు. కనికరించటం లేదు. అసలు దేవుడనే వాడు ఉన్నాడా? అనే సందేహం కలిగినప్పటికీ, తన వంటి దీనులను కాపాడటానికి ఆ దేవుడు తప్పక వస్తాడు అనే ప్రగాఢ విశ్వాసంతో ప్రార్ధిస్తున్న, సందర్భంలోనిది.

**భావం :**

1. భక్తులను, దీనులను భగవంతుడు రక్షిస్తాడు అని భావము.
2. అసలు భగవంతుడు నా ప్రార్ధన వింటున్నాడా? నా బాధను చూస్తున్నాడా? నన్ను రక్షించడానికి త్వరగా రాడా? అని భావము.

**వ్యాఖ్యానము :** భగవంతుడు కలిమి లేములను చూడకుండా అందరినీ ఆదరిస్తాడు. దుర్జనుల చేతికి చిక్కిన సజ్జనులను ఆదుకుంటాడు. భక్తుల ప్రార్ధనలను విని తనను తానే మరచిపోయే వాడు. అలాంటి నా దైవం నా మొఱ వింటాడు, నా బాధను చూసి వేగంగా వచ్చి నన్ను రక్షిస్తాడు అని నిర్ణయించుకున్నాడు.

**3.** పరమ పురుషవే భజియింతున్.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాశంము లోనిది.

**సందర్భము :** గజేంద్రుడు ఎన్ని విధాలుగా ప్రార్థించినా ఆ దైవం తనను కరుణించటం లేదు. భగవంతునిపై సందేహం కలిగినది. ఆది మధ్యాంతరహితుడైన ఆ పరమ పురుషుడు తనను తప్పక రక్షిస్తాడు అనే నమ్మకంతో ప్రార్థిస్తున్న సందర్భంలోనిది.

**భావం :** పరమ పురుషుడైన ఆ భగవానునినే ప్రార్థిస్తాను అని భావము.

**వ్యాఖ్యానము :** భగవంతుడు ఈ విశ్వ సృష్టికర్త, కాని విశ్వానికి దూరంగా ఉన్నాడు. అందుకే అతనిని విశ్వాత్మకుడు అని అంటారు. అతడు వేరెవరో కాదు. విశ్వవేద్యుడైన ఆ శ్రీమన్నారాయాణుడు శాశ్వతుడైన ఆ పరమపురుషుని ప్రార్థిస్తాను. అని గజేంద్రుడు నిర్ణయించుకున్నాడు.

---

**4.** రావే యీశ్వర! కావవే వరద! (లేదా) సంరక్షింపు భద్రాత్మకా!

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అషమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాశంము లోనిది.

**సందర్భము :** భగవంతుడు తన మొఱవిని తనను రక్షిస్తాడు, అనే నమ్మకంతో ఓ పరమాత్మ! నాలోని శక్తి క్షీణించినది. ధైర్యం కోల్పోయాను. నా ప్రాణాలు కాపాడుదేవా! అని దైవాన్ని వేడుకునే సందర్భంలోనిది.

**భావం :** ఓ దివ్య మంగళ స్వరూపా ! వచ్చి నన్ను రక్షించు అని భావం.

**వ్యాఖ్యానము :** గజేంద్రునిలో శక్తి సన్నగిల్లినది. ధైర్యం కోల్పోయాడు. శరీరం అలసి పోయింది. ప్రాణం పోతున్నట్లుగాను, మూర్ఛ వచ్చుచున్నది. నాకు నీవు తప్ప వేరే దిక్కులేదు. అని అంటూ బాధతో నన్ను రక్షింపుమని, ఆపదలో ఉన్న నన్ను రక్షించటం నీకు న్యాయమని, వరాలు ఇచ్చి కాపాడే వాడా! ఓ పుణ్యాత్మా! నన్ను రక్షించు అని గజేంద్రుడు మొఱ పెట్టుకున్నాడు.

---

**5.** వినుదcట జీవుల మాటలు, (లేదా) సందేహయ్యెc గరుణావారే!

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాశంము లోనిది.

**సందర్భము :** గజేంద్రుడు భగవంతుని అనేక విధాలుగా వేడుకున్నాడు. అయినా దైవానికి తనపై దయ కలుగలేదు. భగవంతుని గురించి ప్రజలు మాట్లాడుకునే మాటల విషయంలో అనుమానం కలిగిన గజేంద్రుడు భగవంతుని ఉనికిని సందేహిస్తున్న సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :** 1. నీవు ప్రాణుల మాటలు వింటావు కదా? అని భావం

2. ఓ దయా సముద్రుడా ! నీపై అనుమానం కలుగుతుంది. అని భావము

**వ్యాఖ్యానము :** సముద్రమంతటి దయగల భగవంతుడా! నీవు ఎవరు పిలిచినా పలుకుతావని, భక్తులను కరుణించటానికి నీవు ఎంత దూరమైన వెళతావని, భక్తులు శరణు జొచ్చితే నీవు అన్నిటిని వీడి వారిని కరుణిస్తావని ప్రజలు కథలు కథలుగా చెబుతారు. కాని నీవు నన్ను రక్షించక పోవటం వలన నాకు వారి మాటలపై నమ్మకం పోతున్నది. అని గజేంద్రుడు భగవంతుడిని ఉద్దేశించి బాధ పడుతున్నాడు.

---

**6.** యో విపుల ప్రభావ! రావే, కరుణింపవే, తలఁపవే, శరణార్థిని నన్నుఁగానవే.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అషమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్మాశంము లోనిది.

**సందర్భము :** గజేంద్రుడు మొసలిని జయించ లేక పోయాడు. భగవంతుడు తనను రక్షించడేమో అని బాధపడ్డాడు. పూర్వ జన్మ పుణ్యం వలన కలిగిన జ్ఞానంతో భగవంతుడిని సందేహించటం, అనుమానించటం సరికాదని భావించాడు. అలా అనుకుంటూ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :** 1. నిర్మలమైన మహిమలు కలవాడా, నాపై దయ చూపించు అని భావం.

2. శరణు కోరుతున్న నన్ను చూడుము (రక్షించు) అని భావం.

**వివరణ :** ఓ లక్ష్మీ ప్రియానందా! వరదాయక! శత్రువులపై కూడా కనికరం చూపేవాడా! కవులచేత, యోగీశ్వరుల చేత నమస్కారాలు పొందే వాడా! శరణన్న వారిని కల్పవృక్షంవలె ఆదుకొనే వాడా! ఓ సుగుణోత్తమా! నీ మహిమలతో నన్ను కరుణించు దేవా, అని చివరిసారి ఆర్తితో భగవంతుడిని వేడుకున్నాడు.

---

**7.** ఏ పరివారంబును జీరఁదభ్రగపతి (లేదా)

వివాద ప్రోద్ధత శ్రీకుచో పరిచేలాంచలమైన వీడఁడు (లేదా)

గజ ప్రాణావనోత్సాహియై.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** గజేంద్రుని ప్రార్థన విన్న శ్రీ మహా విష్ణువు వానిని రక్షించటానికి సిద్ధమయ్యాడు. ఆ విధంగా గజేంద్రుని కాపాడాలనే తొందరలో శ్రీ మహా విష్ణువు లక్ష్మీదేవి పైట కొంగును సైతం విడువ కుండా ఉన్న ఫళంగా బయలు దేరాడని చెప్పు సందర్భంలోనిది.

**భావం :** 1. శ్రీ మహా విష్ణువు తన పరివారంలో ఎవరినీ పిలువలేదని భావము

2. గజేంద్రుని ప్రాణాలు రక్షించాలనే తొందరలో లక్ష్మీదేవి పైట చెంగును విడువ కుండా బయలుదేరాడని భావము

3. గజేంద్రుని ప్రాణాలు రక్షించేందుకు శ్రీ మహా విష్ణువు ఉత్సాహంతో వస్తున్నాడని భావం.

**వ్యాఖ్యానము :** గజేంద్రుని రక్షించడానికి వెళుతున్న శ్రీ మహా విష్ణువు తన పక్కనే ఉన్న లక్ష్మీదేవికి చెప్పలేదు. ఆయుధాలు ధరించలేదు. తన పరివారాన్ని, సేవకులను పిలువలేదు. తన వాహనమైన గరుత్మంతుని పిలువలేదు. చెవుల వరకు జారిన తల వెంట్రుకలను సవరించుకోలేదు. ప్రణయ కలహంలో మునిగి ఉన్నపుడు చేజిక్కిన లక్ష్మీదేవి పైట కొంగును వీడలేదు. తన భక్తులను రక్షించేందుకు భగవంతుడు ఎంత తొందరపాటుతో వస్తాడో ఈ పద్యం వెల్లడిస్తుంది.

---

**8.** "వచ్చిరొయ్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాల గోపాలమున్.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను లోనిది.

**సందర్భము :** గజేంద్రుని రక్షించేందుకు వెళుతున్న శ్రీ మహా విష్ణువును, లక్ష్మీదేవి అనుసరించి నడుస్తుంది. ఆమె వెనకాల మిగిలిన పరివారము అంతా వైకుంఠము విడిచి ఆకాశమార్గాన బయలు దేరిన సందర్భంలోనిది.

**భావం :** వైకుంఠములోని పిల్లల నుండి పెద్దల వరకు అందరు వచ్చారని భావం.

**వ్యాఖ్యానము :** గజేంద్రుడిని రక్షించడానికి శ్రీ మహా విష్ణువు బయలు దేరగానే ఆయన వెంట లక్ష్మీదేవి, వారి అంతఃపురకాంతలు, గరుత్మంతుడు, విష్ణువు ఆయుధాలైన ధనుస్సు, గద, శంఖ చక్రములు, నారదుడు, సైన్యాధిపతియైన విష్వక్సేనుడు ఇలా పరివారమంతా ఒకరి తరువాత ఒకరు బయలు దేరారని అర్థము.

---

**9.** దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో (లేదా) ధిక్కరించిరో దుర్జనుల్.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను లోనిది.

**సందర్భము :** గజేంద్రుని ప్రాణాలను రక్షించేందుకు వెళుతున్న శ్రీ మహా విష్ణువు ఇంత తొందరగా ఎందుకు వెళుతున్నాడో తెలియక, ఆకారణాలు లక్ష్మీదేవి మనసులో అసలు ఏమి జరిగివుంటుందో! అని ఆలోచిస్తున్న సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :** 1. రాక్షసులు దేవతల రాజధాని అయిన అమరావతి పైన దండెత్తారా? అని భావము

2. దుర్మార్గులు (రాక్షసులు) తన భక్తులను ధిక్కరించి హింసిస్తున్నారేమో అని భావము.

**వ్యాఖ్యానము :** శ్రీ మహా విష్ణువు ఇలా ఉన్న పళంగా బయలు దేరడానికి గల కారణాలను లక్ష్మీదేవి విశ్లేషించుకుంటూ ఊహించింది. బహుశా అనాథ స్త్రీల ఆర్తనాదాలను విన్నాడేమో! వేదాలను దొంగలు ఎత్తుకెళుతున్నారేమో! రాక్షసులు స్వర్గలోకం పైకి దండయాత్రకి వచ్చారేమో! లేకపోతే దుర్మార్గులు భక్తులను విష్ణుమూర్తి ఎక్కడ ఉన్నాడో చూపించమని హింసిస్తున్నారేమో! అని లక్ష్మీదేవి పూర్వం జరిగిన కొన్ని అనుభవాలను గుర్తు చేసుకుంటుంది.

---

**10.** అడిగెద నని కడువడిఁ జను (లేదా) అడుగిడదు జడిమ నడుగిడు నెడలన్.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అష్టమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను లోనిది.

**సందర్భము :** గజేంద్రుడిని కాపాడటానికి వెళుతున్నామని శ్రీ మహా విష్ణువు లక్ష్మీదేవికి మాట మాత్రంగా నైనా చెప్పలేదు. చేతిలో ఉన్న లక్ష్మీదేవి కొంగును విడిచి పెట్టలేదు. ఇంత హడావిడిగా ఎక్కడికి వెళుతున్నామో తన భర్తను అడుగు దామని ఒక్క అడుగు ముందుకేసి, అడిగినా చెప్పడు అని శ్రీ మహా విష్ణువు వెనుక లక్ష్మీదేవి నడుస్తున్న సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :** 1. శ్రీ మహా విష్ణువు ఎక్కడికి వెళుతున్నాడో అడుగుదామని లక్ష్మీదేవి భావం

2. అడుగులు (నడిచేటప్పుడు) వేసేటప్పుడు శ్రీ మహా విష్ణువు అంత వేగంగా లక్ష్మీదేవి అడుగులు వేయలేక నడుస్తున్నది అని భావము.

**వ్యాఖ్యానము :** శ్రీ మహా విష్ణువు తొందరగా బయలు దేరినపుడు ఎక్కడికి వెళుతున్నాడో తెలుసుకుందామని భర్తను అడగాలని వేగంగా ఒక అడుగు ముందుకు వేసి, అడిగినా సమాధానం చెప్పడు, అని శ్రీ మహా విష్ణువు వెనుక నడుస్తూ అలసట చెందుతుంది. ఒకప్పుడు లక్ష్మీదేవి నడిస్తే అలసట కలుగుతుందని నడిచేది కాదు. కాని ప్రస్తుతం భర్తను అనుగమిస్తుంది అని చెప్పిన పోతన గారి వర్ణన అద్భుతం.

---

**11.** కరుణాసింధుఁడు శౌరి వారి చరమున్ ఖండింపఁగాఁ బంపె.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అషమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాశంము లోనిది.

**సందర్భము :** గజేంద్రుడి ప్రాణ రక్షణ కోసం విష్ణువు సుదర్శన చక్రాన్ని వదలిన సందర్భంలోనిది ఈ వాక్యం

**భావం :** దయా సముద్రుడైన శ్రీ మహా విష్ణువు, గజేంద్రుడి ప్రాణ రక్షణ కోసం సుదర్శన చక్రాన్ని వదిలాడు అని భావం.

**వ్యాఖ్యానము :** గజేంద్రుని రక్షించడానికి వచ్చిన విష్ణువు మొసలి తలను ఖండించి దాని ప్రాణాలు తీయమని సుదర్శన చక్రానికి చెప్పాడు.

**12.** భీమం బై తలఁద్రుంచి ప్రాణములఁ బాపెం.

**కవి పరిచయం :** ఈ వాక్యము బమ్మెర పోతనచే రచింపబడిన ఆంధ్ర మహా భాగవతం అషమస్కంధంలోని గజేంద్ర మోక్షము అను పాఠ్యాశంము లోనిది.

**సందర్భము :** విష్ణువు వదలిన సుదర్శన చక్రం మొసలి ప్రాణాలను తీస్తున్న సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :** భయంకరంగా మొసలి ప్రాణాలను తీస్తుందని భావం

**వ్యాఖ్యానము :** విష్ణువు వదలిన సుదర్శన చక్రం మనో వేగంగా వెళుతూ మేరు పర్వతమంత శరీరం గల మొసలి తలను బలంగా ఖండించి దాని ప్రాణాలను తీసింది.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. గజేంద్ర మోక్షము పాఠ్యభాగము ఏ స్కంధం నుండి గ్రహింపబడినది. [ c ]

   (a) ద్వితీయ స్కంధం (b) సప్తమ స్కంధం

   (c) అష్టమ స్కంధం (d) దశమ స్కంధం

2. పోతన ఎవరి ప్రేరణతో భాగవత రచనను చేశాడు. [ c ]

   (a) శ్రీ కృష్ణుడు (b) శివుడు

   (c) శ్రీరాముడు (d) విష్ణువు

3. గజేంద్రుడు ఎవరికి మొర పెట్టుకున్నాడు [ b ]

   (a) శివుడు (b) విష్ణువు

   (c) రాముడు (d) కృష్ణుడు

4. గజేంద్రుని ఎవరు బంధించారు. [ a ]

   (a) మొసలి (b) సర్పము

   (c) సింహం (d) పులి

5. "గజేంద్ర మోక్షము"పాఠ్యభాగ రచయిత [ d ]

   (a) తిక్కన (b) ఎఱ్ఱన

   (c) శ్రీనాథుడు (d) పోతన

# ఖాళీలను పూరింపుము

1. గజేంద్ర మోక్షము అను పాఠ్యాంశము ________నుండి గ్రహింపబడినది.
2. పోతన ________ భక్తుడు.
3. ఏనుగులు ________ పర్వత ప్రాంతమున వనవిహారము చేయసాగాయి.
4. వరద అనగా ________ అని అర్థం
5. సరస్సులో గజేంద్రుని ________ (అడ్డగించి) బంధించెను
6. కమలాప్తుడు అనగా ________.
7. అభ్రకపతి అనగా ________.
8. అంబోజాకరమున ________ నివసించేది.
9. వారి చరము అనగా ________.
10. మొసలిని సంహరించడానికి విష్ణువు ________ ను పంపించాడు.

**జవాబులు**

1. భాగవతము, అష్టమ స్కంధము
2. పోతన రామ భక్తుడు
3. త్రికూట
4. వరములను యిచ్చేవాడా!
5. మొసలి
6. శ్రీ మహా విష్ణువు
7. గరుడ పక్షి
8. మొసలి
9. మొసలి
10. సుదర్శన చక్రము

# లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. మొసలితో జరిగిన పోరాటంలో గజేంద్రుడు ఎందుకు పూర్తిగా అలసి పోయాడు.**

**జవాబు:**

మొసలితో గజేంద్రుడు వేల సంవత్సరాలు పోరాటం సాగించాడు. అందుకే పూర్తిగా అలసి పోయాడు.

**2. గజేంద్రుడు శ్రీ మహా విష్ణువును ఏమని సంభోదించాడు?**

**జవాబు:**

శరణు కోరిన వారిని ఆదుకునే కల్పవక్షమా అని సంభోదించాడు.

**3. గజేంద్రుని ప్రార్థన విని వెళుతున్న విష్ణువుతో లక్ష్మీదేవి కూడా ఎందుకు వెళ్ళాల్సి వచ్చింది?**

**జవాబు:**

లక్ష్మీదేవి పైట కొంగు తన చేతిలో వుందని మరచి వెళుతున్న స్వామి వారిని లక్ష్మీదేవి అనుసరించవలసి వచ్చింది.

**4. విష్ణువును అనుసరించిన వారు ఎవరెవరు?**

**జవాబు:**

విష్ణువు వెనుక లక్ష్మీదేవి, ఆమె వెనుక అంతఃపుర స్త్రీలు, గరుత్మంతుడు, ఆ వెనుక శంఖ చక్రాలు, నారదుడు, సేనాధిపతి విష్వక్సేనుడు స్వామిని అనుసరించారు.

**5. మొసలిని చంపమని విష్ణువు దేనిని వదిలాడు?**

**జవాబు:**

సుదర్శన చక్రమును

# 2. హనుమత్ సందేశము

- మొల్ల

## కవయిత్రి పరిచయం :

కవయిత్రి మొల్ల హనుమత్ సందేశము అను పాఠ్యాంశమును రచించినది. ఈమె కాలము 1581 అని యిదమిద్ధముగా చెప్పబడినది. ఈమె జన్మస్థలము నెల్లూరుజిల్లాకు సమీపంలో ఉన్న గోపవరపు గ్రామంలో జన్మించింది. ఈమె యింటి పేరు "ఆతుకూరి" ఈమె రచన రామాయణం మాత్రమే. అందుకే ఆమె రచించిన రామాయణం "మొల్ల రామాయణం" గా ప్రసిద్ధి. తెలుగులో రామాయణం రాసిన మొదటి కవయిత్రిగా ఈమె ప్రసిద్ధి. ఈమె రచించిన 'రామకథ'ను మొల్ల రామాయణమని వ్యవహరిస్తారు. ఈమె శ్రీ కంఠ మల్లేశుని వరంవల్ల కవితలు రచించింది. మొల్ల తన రామాయణాన్ని, ఆరు కాండలతో, 900 పద్యాలతో వున్నాయి. మొల్లకు కందపద్యాలు రాయడంలో మంచి ఔచిత్యం ఉంది.

## పాఠ్యభాగ సందర్భం :

### హనుమ లంకానగర ప్రవేశం :

సీతాన్వేషణ చేస్తున్న హనుమ సముద్రాన్ని దాటి లంకానగరం చేరుకున్నాడు. లంకానగరంలో వెదకి వెదకి  అశోకవనం చేరుకున్నాడు. అక్కడ శింశుపా వృక్షముపై కూర్చున్నాడు. సూక్ష్మాకారము ధరించిన వానర రూపంలో కూర్చున్నాడు. తెల్లవారే సరికి రావణుడు సీత దగ్గరకు వచ్చి తన భార్యగా ఉండమని బ్రతిమిలాడాడు. సీత రావణుని కోరికను తిరస్కరించింది. కోపం వచ్చిన రావణుడు నీవు నా మాట వినకపోతే ఈ రెండు నెలల సమయంలో చంపివేస్తాను అని సీతను హెచ్చరించి, సీతకు కావలిగా ఉన్న రాక్షస స్త్రీలకు, మీరు ఎలాగైనా ఆమె నాతో ఉండేలా ఒప్పించండి, లేదా నచ్చచెప్పండి అని వారిని ఆజ్ఞాపించి వెళ్ళిపోయాడు.

రావణుని మాటలు విన్న సీత ప్రాణత్యాగానికి సిద్ధపడింది. ఆమె ప్రయత్నాన్ని విభీషణుడి కూతురు "త్రిజట" ఆపి సీతను రక్షించింది. తనకు కలవచ్చిందని, ఆ కలలో రాముడు లంకానగరం పై దండెత్తి వచ్చి, రావణుని చంపి, సీతను సగౌరవంగా తీసుకెళతాడు. అని సీతకు నచ్చజెప్పి, రాక్షస స్త్రీలకు ఆ విషయాన్ని వివరించింది. అప్పుడు ఆ రాక్షస స్త్రీలు సీతను క్షమించమని అడిగారు. సీతపెద్ద మనసుతో వారిని క్షమించింది.

**హనుమ ప్రవేశం**

హనుమంతుడు చెట్టు మీది నుండి ఈ జరిగిన దంతా చూశాడు. చెట్టు మీద నుండే సీతకు వినిపించేలా రామకథని, రామలక్ష్మణుల క్షేత్రాన్ని క్షేమాన్ని వానర సైన్యంతో యుద్ధానికి సిద్ధంగా ఉన్న సుగ్రీవుడి గురించి, రాముడు రావణునితో యుద్ధం చేసి, రావణుని సంహరించి సీతను తీసుకెళతాడు. నామాట నమ్ము అని రామకథను గాన చేశాడు. ఆ మాటలను విని సీత చెట్టు పైకి చూసింది. అక్కడ సూక్ష్మ రూపంలో దాగివున్న వానరం కనిపించింది. రాముడి క్షేమ సమాచారం మనసుకు సంతోషం కలిగించినా, అది రాక్షస మాయగా భావించింది. సీత హనుమను నమ్మలేదు. ఆ విషయం తెలిసిన హనుమ చెట్టు కిందికి దిగి వచ్చి, సీతమ్మ తల్లికి నమస్కరించి. “అమ్మా రామలక్ష్మణులు మాల్యవంత పర్వతం పై వానర సైన్యంతో యుద్ధానికి సిద్ధంగా ఉన్నారు. సీతాన్వేషణ చేసి రమ్మని, వానరులను అన్ని దిక్కులకు పంపాడు. మిమ్మల్ని వెదికేందుకు మేము దక్షిణవైపుగా వచ్చాం అని ఇదిగో రాముడు తన గుర్తుగా ఈ ఉంగరాన్ని ఇచ్చి పంపాడు చూడు, అని సీతకు అందించాడు. ఆ ఉంగరం తీసుకున్న సీత, అది రాముడిది అని గ్రహించింది. హనుమంతుడు లంకానగరం రావడానికి గల కారణాలను, రాముని విషయాన్ని నమ్మకము కుదిరేలా చెప్పమని, సీత హనుమను అడిగింది.

అప్పుడు హనుమ సీతకు రాముడి వృత్తాంతాన్ని వివరించటంతో పాఠ్యాంశం ప్రారంభమౌతుంది.

**పాఠ్యభాగ సారాంశం :**

హనుమంతుడు సీతకు రాముని గురించి, తన గురించి వివరాలు తెలియచేయడం

అమ్మా రావణుడు నిన్ను అపహరించుకొని ఆకాశ మార్గాన వెళుతున్నప్పుడు, నీవు నీ నగలను ఋమూక పర్వతంపై వదలి వేశావు. మేము ఆ నగలను తీసి భద్రపరిచాము. సీతాన్వేషణ చేస్తూ, రామలక్ష్మణులు మా వద్దకు వచ్చినపుడు సుగ్రీవుడు ఆ నగలను రాముడికి చూపించాడు. ఆ నగలను చూసిన రాముడు చాలా దుఃఖించాడు. ఆ తర్వాత కొద్ది సేపటికి దుఃఖం నుండి తేరుకొని, సుగ్రీవుడు అక్కడ వుండడానికి కారణాలు తెలుసుకొని వాలి, సుగ్రీవుల మధ్య గల ఘర్షణను తెలుసుకొని, రాముడు సుగ్రీవునికి అభయ మివ్వగా, సుగ్రీవుడు రామునికి మాట ఇచ్చాడు. ఈ విధంగా పరస్పర ఒప్పందాలతో ముందు రాముడు యిచ్చిన మాట ప్రకారం వాలిని వధించి, సుగ్రీవుని భార్య రుమను విడిపించాడు. సుగ్రీవుడికి పట్టాభిషేకం చేసి వాలి కుమారుడైన అంగదుడిని యువరాజును చేశాడు.

సుగ్రీవుడు కూడా రామునికి యిచ్చిన మాట ప్రకారం సీతాన్వేషణ చెయ్యడానికి వానర వీరులందరిని నలువైపులా పంపగా, మేము దక్షిణ దిశగా వచ్చి, సముద్రము దాటి, లంకానగరంలో ప్రవేశించి మిమ్మల్ని చూశాను. రావణాసురుడు మాట్లాడిన మాటలను విన్నాను. అని హనుమ చెప్పినప్పటికీ సూక్ష్మరూపంలో ఉన్న హనుమను చూసిన సీత అతనిని నమ్మలేదు. రాముని లక్షణాలను తెలుపమని కోరింది. దానికి హనుమ “అమ్మా! రాముడు నీలిమేఘచ్ఛాయ వంటి శరీరం కలిగిన వాడు. పొడవైన భుజాలు కలిగిన ఆజాను బాహుడు కపటం

తెలియని శుభ లక్షణాలు కలిగిన వాడు. లక్ష్మణుడు బంగారు వన్నె రంగు దేహము కలవాడు. ఇరువురి గుణ గుణాలు ఇంచు మించు ఒక్కటే అని తెలియజేశాడు.

**హనుమంతుడు సీతకు తన వృత్తాంతాన్ని చెప్పటం**

మా తల్లి అంజనాదేవి వాయుదేవుడు గూర్చి తపస్సు చేసి నన్ను పుత్రునిగా పొందింది. నేను సుగ్రీవుని కడ మంత్రిగా చేస్తాను. నా పేరు హనుమ రాముడు యిచ్చిన ఉంగరాన్ని సీతకు యిచ్చాడు. ఉత్త చేతులతో వెళ్ళటం దూతలకు భావ్యం కాదు. కనుక మీరు మీ శిరోరత్నాన్ని యివ్వమని హనుమ అడిగాడు. అప్పుడు సీత నీ నిజరూపం చూపితే ఈ శిరోరత్నాన్ని ఇస్తానని చెప్పింది. హనుమ ఆకాశమంత ఎత్తు ఎదిగాడు. అది చూసి సీత సంతోషించింది. తిరిగి హనుమ సూక్ష్మరూపం ధరించాడు. సీత తన శిరోరత్నాన్ని అందించింది.

ఇంత శుభవార్త అందించిన నీకు బహుమతి ఏమి ఇవ్వలేను అని నీవు బ్రహ్మకల్పము వరకు చిరంజీవిగా ఉండమని ఆశీర్వాదం చేసింది.

**సీత రామునికి పంపిన సందేశం**

రాముని పాదాలను నిరంతరం నా హృదయంలో ధ్యానిస్తున్నాను. అని రామునికి చెప్పు రావణుడు ఇందాక మాట్లాడిన మాటలు అన్నీ రామునికి నా మీద జాలి కలిగేలా తెలియజేయి. లక్ష్మణుని అనరాని మాటలు అన్నాను. దాని ఫలితం యిప్పుడు అనుభవిస్తున్నావని చెప్పు. నేనన్న మాటలు మనసులో పెట్టుకోకుండా నన్ను కాపాడమని లక్ష్మణునికి చెప్పు అని హనుమ ద్వారా సీత సందేశాన్ని పంపింది.

సీత మాటలు విన్న హనుమ "అమ్మా మీరు నా వీపు పై ఎక్కి కూర్చోండి సూర్యోదయ సమయానికి మిమ్మల్ని రాముని వద్దకు చేరుస్తాను అని అన్నాడు దానికి సీత "హనుమా నీవు అంతటి సమర్ధుడవే నీవు నాకు పుత్ర సమానుడవు. నీతో రావటం తప్పు కాకపోయినా, శత్రు సంహారం జరగాలి. నీతో వస్తే రాముని వీరత్వం ముల్లోకాలకు తెలియదు. రాముడు రావణుని చంపి నన్ను తీసుకెళ్ళటమే ధర్మం అని తెలిసింది.

అమ్మా రాముడు సముద్రాన్ని దాటి సుగ్రీవ, సుషేణాది వానర వీరులతో లంకకు వచ్చి, దుర్మార్గుడై రావణుని యుద్ధంలో హతమార్చి, మిమ్మల్ని అయోధ్యా నగరానికి తీసుకెళతాడు. ఇది నిజం తల్లి అని సీతను హనుమ ఓదార్చాడు.

## పద్యాలు – ప్రతిపదార్థ తాత్పర్యాలు

**ఉ1.** రాముని డాఁ గురించి నిను రావణుడెత్తుక వచ్చు వేళ నీ
హేమ విభూషణావళుల నేర్పడ ఋష్యమహాద్రివైచినన్
మేమవి తీసి దాచితిమి మీ పతియచ్చటి కేఁగుదేరఁగాఁ
దామరసాప్తనందనుడు తానవి సూపినఁజూచి మెచ్చుచున్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| రాముని | = | శ్రీరాముని |
| దాగురించి | = | మోసము చేసి |
| నినున్ | = | నిన్ను (సీత) |
| రావణుడు | = | రావణాసురుడు |
| ఎత్తుకవచ్చు వేళన్ | = | అపహరించి తీసుకు పోయే సమయంలో |
| నీ | = | నీవు ధరించిన |
| హేమ | = | బంగారముతో తయారు చేసిన |
| విభూషణ | = | నగల |
| ఆవళులన్ | = | రాశులను |
| ఏర్పడన్ | = | కనబడే విధంగా |
| ఋష్యమహాద్రిన్ | = | ఋష్యమూక పర్వతం పైన |
| వైచినన్ | = | పడవేస్తుండగా |
| మేము | = | మా వానరుల మందరమూ |
| అవి | = | ఆ నగలను |
| తీసిదాచితిమి | = | తీసి దాచాము |
| మీ పతి | = | మీ భర్తయైన శ్రీరాముడు |
| అచ్చటికిన్ | = | ఆ ఋష్యమూక పర్వతము వద్దకు |
| ఏగుదేరగాన్ | = | రావడంతో |
| తామరస ఆప్త | = | తామరల బంధువైన సూర్యుని |
| నందనుడు | = | కుమారుడైన సుగ్రీవుడు |
| తాను | = | తాను |
| అవి | = | ఆ నగలను |
| చూపినన్ | = | రామునకు చూపించగా |
| చూచి | = | చూసి |
| మెచ్చుచున్ | = | అవి చూసి సంతోషిస్తూ |

**భావము :** రావణుడు రాముని మోసం చేసి, మాయా సన్యాసిలా వచ్చి మిమ్మల్ని అపహరించుకొని తీసుకు వెళుతుంటే, వెళుతున్న సమయంలో మీరు, మీ బంగారు నగలను ఋష్యమాక పర్వతం పైన పడేలా వేశారు. ఆ నగలను మా వానరులము తీసి దాచి ఉంచాము. కొన్నాళ్ళ తరువాత మీ భర్త శ్రీరామ చంద్రుడు సీతాన్వేషణ చేస్తూ ఋష్యమూక పర్వతానికి వచ్చినపుడు, సూర్యుని కుమారుడు మా ప్రభువైన సుగ్రీవుడు ఆ నగలను శ్రీరామునికి చూపించాడు. ఆ నగలు చూసిన రాముడు సంతోషించాడు అని భావము.

**ఉ2.** రవికుల వార్థిచంద్రుఁడగు రాముని సేమము చాల వింటి నా
వివిధము లైన పాట్లు పృథివీపతికిందగఁ జెప్పఁగల్గెనేఁ
డు విరళభంగి నీవలన నచ్చుగ నేనుపకార మేమియుం
డవిని మొనర్పలేను వసుధాస్థలి వర్థిలు బ్రహ్మకల్పముల్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| నేడు | = | ఈ రోజు |
| నీ వలనన్ | = | నీ వల్ల (నీ మూలంగా) |
| అవిరళ భంగిన్ | = | అనేక విధాలుగా |
| రవికుల వార్థి | = | సూర్యవంశమనే సముద్రానికి |
| చంద్రుడగు | = | చంద్రుని వంటి వాడైన |
| రాముని | = | ఆ రామ చంద్రుడి |
| సేమము | = | అతని క్షేమము |
| చాలన్ | = | అధికముగా |
| వింటిని | = | విన్నాను |
| నా | = | నాయొక్క |
| వివిధములు ఐన | = | అనేక విధాలుగా ఉన్న |
| పాట్లు | = | కష్టాలు |
| పృథ్విపతికిన్ | = | భూమికి భర్తయైన శ్రీరామునికి |
| తగన్ | = | తగు విధముగా |

| | | |
|---|---|---|
| చెప్పగల్గెన్ | = | చెప్పగలిగినాను |
| అచ్చుగన్ | = | అచ్చుము నీ వలె |
| నేను | = | నేను (సీతను) |
| ఉపకారము ఏమియున్ | = | ఏ ఉపకారము (బహుమానము) |
| తవిలి | = | ప్రయత్నము చేసి |
| ఒనర్పలేను | = | ఇవ్వలేను |
| వసుధాస్థలిన్ | = | ఈ భూమిపై |
| బ్రహ్మకల్పముల్ | = | బ్రహ్మకల్ప పర్వతము (కల్పము అనగా బ్రహ్మ దేవుడికి ఒక్క రోజుతో సమానం) |
| వర్ధిల్లు | = | అభివృద్ధి నొందు (చిరంజీవిగా ఉండు అని అర్థం) |

**భావము :** నీ (హనుమంతుడి) వలన ఈ రోజు సూర్య వంశానికి చెందిన శ్రీరామ చంద్రుడి క్షేమ సమాచారాన్ని విన్నాను. నేను యిక్కడ పడుతున్న కష్టాలు, బాధలను శ్రీరామునికి చెప్పగల్గుతున్నాను. ఇంతలా సహాయం చేసిన నీకు ప్రత్యుపకారం ఏమీ చేయలేక పోతున్నాను. అని నీవు ఈ భూమండలముపై బ్రహ్మ కల్పాంతము వరకు (కల్పము అనగా బ్రహ్మగారికి ఒక రోజు) చిరంజీవిగా ఉండమని దీవించింది.

**మ3.** జనకుని భంగి రామనృప చంద్రుని నన్నును దల్లిమాఱుగా
గనికొలువంగ నేర్చుగుణగణ్యుని లక్ష్మణు నీతిపారగున్
వినఁ గన రానిపల్కు లవివేకము చేతను బల్కినట్టియా
వినుత మహాఫలం బభవించితి నంచునుఁ జాటి చెప్పుమా

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| రామనృప చంద్రునిన్ | = | రాజులలో ఉత్తముడైన |
| జనకుని భంగిన్ | = | శ్రీరాముని తండ్రిలా |
| నన్నును | = | నన్ను (సీత) |
| తల్లిమాఱుగాన్ | = | తల్లిలా |
| కని | = | చూసి |

| | | |
|---|---|---|
| కొలువంగన్ | = | మమ్మల్ని సేవించడానికి |
| నేర్చు | = | ఇష్టపడే |
| గుణగణ్యునిన్ | = | సద్గుణాలచే ఎన్నదగినవాడు |
| నీతి పారగున్ | = | నీతి మంతుడు అయిన |
| లక్ష్మణున్ | = | లక్ష్మణుడిని |
| వినన్కనన్ | = | వినడానికి, చూడటానికి |
| రాని పల్కులు | = | అనరాని మాటలు (భరించలేని) |
| అవివేకము చేతను | = | అజ్ఞానము చేత |
| పల్కినట్టి | = | మాట్లాడాను |
| ఆవినుత మహాఫలంబు | = | ఆ ప్రసిద్ధమైన ఫలితాన్నే |
| అనుభవించితిన్ | = | ఇప్పుడు అనుభవిస్తున్నాను |
| అంచును | = | అనుచూ (అంటూ) |
| చాటి చెప్పుమా | = | చాటి చెప్పు (తెలియ చెయ్యి) |

**భావము :** లక్ష్మణుడు శ్రీరాముని తండ్రి వలె నన్ను తల్లివలె భావించి మమల్ని సేవిస్తున్నాడు. అనుక్షణం మమ్మల్ని ఇష్టపడే నీతిపరుడు, సుగుణవంతుడు అయిన లక్ష్మణుని నేను అనరాని మాటలు అన్నాను. అతనిని బాధపెట్టిన ఫలితాన్ని యిప్పుడు అనుభవిస్తున్నాను. అని లోకానికి తెలిసేలా చెప్పు అని భావం.

**ఉ4.** నీ విభుఁడబ్ధి దాఁటి ధరణీతలనాథులు సన్నుతింపను
గ్రీవసుషేణ ముఖ్యబలబృందముతో నరుదెంచి నీచునిన్
రావణు నాజిలో దునిమి రాజస మొప్పఁగ నిన్నుఁ గొంచు సే
నావళి తోడ నీపురికి నారయ నేగు నిజంబు నమ్ముమా

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| నీ విభుడు | = | నీ ప్రభువైన శ్రీరాముడు |
| అబ్ధిన్ | = | సముద్రాన్ని |

| | | |
|---|---|---|
| దాటి | = | దాటి |
| ధరణీతలనాథులు | = | భూభర్తలైన రాజులు |
| సన్నుతింపన్ | = | అతడిని కొనియాడే విధంగా |
| సుగ్రీవ | = | సుగ్రీవుడు |
| సుషేణ | = | సుషేణుడు |
| ముఖ్య | = | ముఖ్యమైన (ప్రధానమైన) |
| బల | = | వానరసైన్యములు |
| బృందముతోన్ | = | సమూహములతో |
| అరుదెంచి | = | వచ్చి |
| నీచునిన్ | = | దుర్మార్గుడైన |
| రావణునిన్ | = | రావణాసురుడిని |
| ఆజిలోన్ | = | యుద్ధంలో |
| తునిమి | = | చంపి |
| రాజసము | = | క్షత్రీయ వీరత్వాన్ని |
| ఒప్పగన్ | = | తెలియజేసేలా |
| నిన్నున్ కొంచున్ | = | వానర సైన్యముతో |
| నీపుంకిన్ | = | మీ అయోధ్యా నగరానికి |
| ఏగున్ | = | వెళ్తాడు |
| నిజంబు | = | నామాట నిజము |
| నమ్ముమా | = | నమ్ము అని అర్థం |

**భావము :** నీ భర్త అయిన శ్రీరామ చంద్రుడు సముద్రాన్ని దాటి వచ్చి, రాజు లందరి చేత స్తోత్రముల నందు కొనుచూ, సుగ్రీవుడు, సుషేణుడు మొదలైన గొప్ప వానర సైన్యంతో ఇక్కడికి వస్తాడు. నీచుడు, దుర్మార్గుడు అయిన రావణాసురుడిని యుద్ధంలో సంహరించి, ఓ క్షత్రీయ వీరుడిగా మిమ్మల్ని తీసుకొని, వానర సైన్యంతో సహా మీ అయోధ్యా నగరానికి తీసుకెల్తాడు. నామాట నిజము. అని హనుమంతుడు తన మాటను నమ్మమని సీతాదేవిని ఓదార్చాడని భావము.

## వ్యాసరూప ప్రశ్నలు

**Q1.** హనుమత్సందేశాన్ని గురించి వివరించండి?

**(లేదా)**

**శ్రీరాముని దివ్య మంగళ రూపాన్ని హనుమంతుడు సీతమ్మకు తెలియబరచిన వైనం, సీతమ్మ ప్రతిస్పందన వివరించండి?**

**జవాబు:**

"హనుమత్ సందేశము" అను ఈ పాఠ్యాంశము కవయిత్రి ఆతుకూరి మొల్ల గారిచే రచింపబడిన రామాయణము లోని 'సుందరకాండ' నుండి గ్రహింపబడినది.

హనుమంతుడు సీతాన్వేషణకు బయలుదేరినాడు. సముద్రాన్ని దాటి లంకానగరం చేరుకున్నాడు. లంకానగర మంతా వెదుకుతూ అశోకవనం చేరుకున్నాడు. అక్కడ శింశుపా వృక్షము కింద ఉన్నది సీతాదేవియే అని దృఢ పరచుకున్నాడు. సీతమ్మను చూశాడు. కేవలం ఆమెకు వినబడేలా రామకథను గానం చేశాడు. ఆ కథను వినిన సీతాదేవి, చెట్టుపై సూక్ష్మరూపంలో ఉన్న వానరాన్ని చూసినది. అది చూసి ముందు ఓ ఓణం సంతోషించినా, 'ఇది రాక్షస మాయ' అని భావించింది. ఆ విషయం గ్రహించిన హనుమంతుడు చెట్టు దిగి వచ్చి సీతమ్మ తల్లికి నమస్కరించాడు.

**హనుమంతుని సందేశము**

"అమ్మా నేను హనుమను. నేను మా ప్రభువైన సుగ్రీవుని వానర సమూహంలోని వాడిని. అమ్మా రామ లక్ష్మణులు మాల్యవంత పర్వతం వద్ద ఉన్నారు. రామునికి కలిగిన కష్టమును తెలుసుకొని మా ప్రభువు సుగ్రీవుడు మా వానరులను నలువైపులా పంపించాడు. అంగదుడి నేతృత్వంలోని మేమంతా మిమ్ము వెదకుటకు దక్షిణం వైపుగా వచ్చాము. నేను అంజనీదేవి, వాయుదేవుల పుత్రుడను. నేను సముద్రాన్ని దాటి లంకానగరము ప్రవేశించాను. ఇది రాముల వారు తన గుర్తుగా మీకై ఇచ్చిన ముద్రిక (ఉంగరం వంటిది) అని సీతమ్మకు ఆ ఉంగరమును అందించాడు. సీతమ్మకు తనపై నమ్మకం కల్గించటానికి హనుమంతుడు సీత అపహరణ విషయ రాముని వృత్తాంతము, తన చరిత్రను సీతమ్మకు వివరించెను.

అమ్మా! మిమ్ము రావణుడు మాయా సన్యాసి రూపమున వచ్చి, అపహరించాడు. అతని మోసానికి గురియైన మీరు ఆకాశమార్గాన వెళుతున్నపుడు మీ బంగారు నగలను ఋష్యమూక పర్వతంపై పడేలా వేశారు. మేము ఆ నగలను దాచి ఉంచాము. నీ భర్త అయిన శ్రీరాముడు మిమ్ములను వెదకుచూ, మాపర్వత ప్రాంతానికి వచ్చినపుడు మా ప్రభువు సుగ్రీవుడు మీ నగలను రాముల వారికి చూపించారు. దానిని చూసి రాముల వారు ముందు సంతోషించినా, తరువాత దుఃఖించారు.

సుగ్రీవుడు ఋష్యమూక పర్వతంపై ఎందుకు నివాసముంటున్నాడో తెలుసుకున్నాడు. ఆపదవిలో ఉన్న సుగ్రీవునికి మాట యిచ్చాడు. ఇచ్చిన మాట ప్రకారం దుంధుబి శరీరాన్ని దూరంగా పారేశాడు. ఒక్కబాణంతో ఏడు తాటి చెట్లును ఖండించాడు. అద్భుతమైన యుక్తితో 'వాలి'ని సంహరించాడు. సుగ్రీవుడి భార్య రుమను విడిపించి సుగ్రీవునకు అప్పగించాడు. వాలి కోరిన మేర అంగదుడిని యువరాజును చేశాడు. కిష్కిందకు సుగ్రీవుని రాజును చేశాడు.

ఇంతకు కొంత సేపు ముందు రావణాసురుడు మీతో మాట్లాడిన అసభ్యకరమైన మాటలు ఈ చెట్టు మీద నుండి విన్నాను. అని హనుమంతుడు చెప్పినవి అన్నీ విన్న సీతమ్మ సూక్ష్మరూపుడై వున్న హనుమను చూసి ఆమె నమ్మలేదు. అప్పుడు సీతమ్మ రాముని లక్షణాలు ఏమిటో చెప్పు అని ప్రశ్నించింది. అప్పుడు హనుమ "అమ్మా! రాముడు నీలిమేఘచ్ఛాయ శరీరం కలిగినవాడు. ఆజానుబాహుడు. బలమైన భుజస్కంధములు కలవాడు. ఆయన నేత్రములు తెల్లని పద్మపు పూరేకులవలె, కంఠము శంఖము ఆకృతి వలె, కంఠస్వరము దుంధుబి ధ్వనివలె, పాదాలలో పద్మరేఖలు వుంటాయి. రామునికి కపటము తెలియదు. సత్యవాక్యములనే మాట్లాడతాడు. అన్నగారి వలె లక్ష్మణుడు ఇలాంటి గుణగుణాలు కలిగిన వాడే, కాని అతని దేహము మాత్రము బంగారు రంగులో వుంటుంది. అని రామలక్ష్మణుల స్వరూపాలను వర్ణించాడు.

అమ్మా మా అమ్మ అయిన అంజనాదేవి అరణ్యంలో వాయుదేవుని గూర్చి తపస్సు చేసింది. వాయుదేవుని అనుగ్రహంతో నేను ఆమెకు పుత్రుడనై జన్మించాను. నేను హనుమంతుడను. నేను సుగ్రీవుని వద్ద మంత్రిగా పని చేస్తాను అని తన గురించి చెప్పుకున్నాడు.

అమ్మా!రాముల వారి ఉంగరాన్ని మీకిచ్చాను. నేను మిమ్మల్ని చూశానని చెప్పుటకు గుర్తుగా మీ శిరోరత్నమును నాకు ఇవ్వండి. ఎందుకంటే ఒక దూతగా వచ్చిన నేను ఉత్తి చేతులతో వెళ్ళటం సముచితం కాదు అని సీతమ్మతో అంటాడు. అప్పుడు సీతాదేవి నీ నిజస్వరూపాన్ని చూడనిది నేను ఆ రత్నాన్ని యివ్వలేను అని చెప్పింది. సీతకు నమ్మకం కలిగించటానికి హనుమంతుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. మళ్ళీ సూక్ష్మరూపం పొందాడు. అప్పుడు సీతాదేవి హనుమంతునికి తన శిరోరత్నాన్ని యిచ్చింది.

నాయనా హనుమా! సూర్యవంశములో జన్మించిన శ్రీరాముడి క్షేమ వార్తను నీ వల్ల విన్నాను. ఇక్కడ అనేక కష్టాలను అనుభవిస్తున్నాను. ఆ బాధలను నీ ద్వారా నా రామునికి చెప్పుకోగల్గుతున్నాను. నీవు చేసిన ఈ సహాయానికి నీకు ప్రత్యుపకారం ఏమి చెయ్యగలను అంటూ ఈ భూమండలములో బ్రహ్మకల్పాంతము వరకు చిరంజీవిగా ఉండమని ఆశీర్వదించింది.

పుణ్యాత్ముడవైన ఓ హనుమా! నేను నిరంతరం శ్రీరాముని పాదాలను నా హృదయంలో నిలుపుకొని ధ్యానిస్తున్న విషయాన్ని రామునికి తెలియజేయి. రావణుడు కపట బుద్ధితో, అహంకారంతో ఎన్ని దుష్టవాక్యాలు మాట్లాడినాడో, వాటన్నింటిని శ్రీరామునికి నాపై జాలి, దయ కలిగేలా చెప్పు. నా తల వెంట్రుకలు జటలు

కట్టాయి. నా వస్త్రాలు మాసిపోయి, జీర్ణమైపోయాయి. నేలపై ఉన్న దుమ్మును విభూదిగా పూసుకుంటున్నాను. అన్న పానీయాలు సేవించకుండా, నిద్రపోకుండా నిరంతరం రామనామాన్ని జపిస్తున్నాను. ఈరాక్షస లంకలో రామదర్శనం కోసం తపస్సు చేస్తున్నాను. నాకు నా రాముని దర్శన భాగ్యం కల్గించమని చెప్పు.

లక్ష్మణుడు నన్ను తల్లిలా, శ్రీరాముని తండ్రిలా భావించి సేవించేవాడు. నీతిపరుడు, సుగుణవంతుడైన లక్ష్మణుని నేను అజ్ఞానంతో అనరాని మాటలు అని, అతని మనస్సును బాధపెట్టాను. ఆ ఫలితాన్ని ఇప్పుడు అనుభవిస్తున్నాను. నేనన్న మాటలు మనసులో ఉంచుకోక, నన్ను కాపాడమని లక్ష్మణుడికి చెప్పమని కోరింది. ఈ విధంగా రామ లక్ష్మణులకు సీతాదేవి తన సందేశాన్ని పంపింది.

**సీతను హనుమ ఓదార్చటం**

అమ్మా! మీరు ఇలా బాధపడవలసిన పనిలేదు. మీరు నా వీపుపై ఎక్కికూర్చోండి. తెల్లాసరికల్లా నేను మిమ్మల్ని రాముని ముందు ఉంచుతాను అని హనుమంతుడు అంటుండగా, అప్పుడు సీతాదేవి "నాయనా! నీవు పుత్ర సమానుడివి నీతో రావటం తప్పుకాకపోయినా, రావణుని చంపి, శ్రీరాముడు నన్ను తీసుకు వెళ్ళినపుడే, శ్రీరాముడి వీరత్వం ముల్లోకాలకు తెలుస్తుంది. రావణుని చంపి నన్ను తీసుకు వెళ్ళటం ధర్మం కూడా అని తెలిపింది.

అంతా విన్న హనుమంతుడు అమ్మా! రాముడు సముద్రాన్ని దాటి, సుగ్రీవ, సుషేణాది వానరవీరులతో లంకానగరానికి వచ్చి, దుర్మార్గుడైన రావణాసురుని యుద్ధంలో సంహరించి, మిమ్మల్ని అయోధ్యా నగరానికి తీసుకువెళతాడు. అని సీతను హనుమ ఓదార్చాడు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1.** మాల్యవంతంబునం దుండి మనుజవిభుడు (లేదా)

వారి పంపున నవలీల వార్ధిదాఁటి, (లేదా)

బలుకునప్పుడు నున్నాఁడఁ బాదపమున

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** రాముడు మూల్యవంత పర్వత ప్రాంతంలో వున్నాడు. మిమ్ములను వెదకుటకు సుగ్రీవుడు వానరులను నలువైపులా పంపాడు. నేను సముద్రాన్ని దాటి లంకానగరంలో ప్రవేశించి, మిమ్మల్ని వెదకుచూ అశోకవనం చేరాను. ఈ శింశుపా వృక్షంపై సూక్ష్మరూపంలో కూర్చొని రావణుడు యిప్పటిదాకా మాట్లాడిన మాటలు విన్నాను. అని హనుమంతుడు సీతతో చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** 1. మాల్యవంత పర్వతం మీద శ్రీరామ చంద్రుడు ఉన్నాడు అని భావం

2. నేను సునాయాసంగా సముద్రాన్ని దాటి లంకానగరము చేరాను అని భావం

3. రావణాసురుడు మీతో మాట్లాడేటప్పుడు నేను చెట్టుమీదే ఉన్నానని భావం.

**వ్యాఖ్యానము :** మాల్యవంత పర్వత ప్రాంతంలో ఉన్న శ్రీరాముడు మా వానరులను నలువైపులా పంపి మిమ్మల్ని అన్వేషించమని ఆజ్ఞాపించాడు. నేను అంగదుడి నేతృత్వంలో దక్షిణ విభాగానికి వచ్చాను. నేను లంకా నగరం చేరుకున్నాను. మిమ్మల్ని వెదకుచూ అశోకవనానికి వచ్చి, సూక్ష్మ రూపంలో వృక్షంపై వుండి, రావణుడు బెదిరిస్తూ మిమ్మల్ని అన్నమాటలన్నీ విన్నాను. అని సీతతో హనుమంతుడన్నాడు.

---

**2.** కపట మెఱుంగని సత్య వాక్యములవాఁడు (లేదా)

వరుస సౌమిత్రి బంగారు వన్నె వాఁడు

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** సీతాదేవి హనుమంతుడిని రాముని లక్షణాలు చెప్పమని అడిగింది. అప్పుడు హనుమ రాముడు నీలిమేఘ వర్ణము వంటి శరీరము కలవాడు. కపటము తెలియని వాడు. అని రాముని రూపాన్ని వర్ణించి, రాముని లక్షణాలతోనే లక్ష్మణుడు కూడా ఉన్నాడు. కాని లక్ష్మణుడు బంగారు వన్నె రంగు శరీరం కలవాడు.అని సీతకు హనుమ చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** 1. రామునికి కపటము తెలియదు ఎల్లప్పుడు సత్యమును పలుకుతాడు అని భావం

2. లక్ష్మణుడు బంగారు వన్నె రంగు కలిగిన వాడు అని భావం.

**వ్యాఖ్యానము :** రామలక్ష్మణులు ఇద్దరూ గుణగుణాలలోను, రూపురేఖలలోనూ సమానులే కాని, రాముడు నీలిమేఘము వంటి ఛాయకలిగినవాడు. లక్ష్మణుడు బంగారు వన్నె రంగు కలవాడని సీతాదేవితో హనుమంతుడు చెప్పాడు.

---

**3.** నీ దేవుండైన శ్రీరాముండు నా చేతికిచ్చియంపిన నూత్నరత్నాంగుళీయకంబు (లేదా)

రిక్త హస్తంబులతోఁ జనుట దూతలకుచితమైన కార్యంబు గాదు.

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** సీతాదేవికి నమ్మకం కుదరటం కోసం, నేను రాముని దూతను, అని తెలియజేయటానికి హనుమంతుడు శ్రీరాముని ఉంగరాన్ని సీతకు యిచ్చాడు. మిమ్మల్ని చూశాననే నమ్మకం కలిగేలా రాముడికి సాక్ష్యం చూపించాలి. దూతగా వచ్చిన నేను ఉత్త చేతులతో వెళ్ళటం ధర్మం కాదు. అని హనుమంతుడు సీతను తన శిరోరత్నాన్ని యివ్వమని కోరిన సందర్భంలోనిది.

**భావం :** 1. మీ భర్త అయిన శ్రీరాముడు నాకు సాక్ష్యంగా ఇచ్చిన ఉంగరాన్ని మీకు ఇచ్చాను అని భావం

2. దూతగా వచ్చిన వారు ఖాళీ చేతులతో వెళ్లడం సముచిత ధర్మం కాదు అని భావం.

**వ్యాఖ్యానము :** శ్రీరాముడు మీకు గురుతుగా చూపించమని యిచ్చిన తన ఉంగరాన్ని మీకు ఇస్తున్నాను. రామ దూతగా వచ్చిన నేను ఖాళీ చేతులతో వెళ్ళటం మంచిది కాదు. నేను మిమ్మల్ని దర్శించి మీతో మాట్లాడి నందుకు గుర్తుగా రాముడికి నమ్మకం కలిగేలా మీరు ధరించిన శిరోరత్నాన్ని యివ్వమని హనుమంతుడు సీతను కోరాడు.

**4.** నానాథు క్షేమమంతయు (లేదా)

నీ నిజ రూపము చూడక (లేదా)

నే నారత్నంబు నమ్మి నీకీయఁజుమీ

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** హనుమంతుడు సీతాదేవి శిరోరత్నాన్ని తాను యిక్కడికి వచ్చినందుకు గుర్తుగా రామునికి చూపించటానికి యివ్వమని అడిగాడు. అప్పుడు సీతాదేవి, హనుమ! నీ అసలు స్వరూపాన్ని చూడకుండా ఈ శిరోరత్నాన్ని యివ్వలేను అని హనుమతో చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** 1. నీవల్ల నా భర్త అయిన రాముని క్షేమ వార్తను విన్నాను అని భావం

2. నీ నిజరూపాన్ని చూడాలి అని భావం

3 నేను నిన్ను నమ్మినా శిరోరత్నాన్ని యివ్వలేను అని భావం.

**వ్యాఖ్యానము :** హనుమ! నీ నిజరూపాన్ని చూస్తే గానీ ఈ శిరోరత్నాన్ని ఇవ్వను. అని సీతాదేవి చెప్పింది అంటే సీతాదేవి హనుమంతుడిని యింకా పూర్తిగా నమ్మలేదని అర్థం.

**5.** రవికుల వార్ధి చంద్రుఁడగు రాముని సేమము చాల వింటి (లేదా)

వసుధాస్థలి వర్ధిల్లు బ్రహ్మకల్పముల్

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** హనుమంతుడు తన శరీరాన్ని ఆకాశానికి తాకేలా పెంచి, మళ్ళీ సూక్ష్మరూపమును ధరించాడు. అపుడు సీత హనుమకి శిరోరత్నమిచ్చింది. రాముని క్షేమ సమాచారమును ఇన్నాళ్ళకు నీ వలన విన్నాను. నేను యిక్కడపడుతున్న బాధలు శ్రీరామునికి తెలిసేలా చేస్తున్నావ్. ఇంత సాయం చేస్తున్న నీకు ప్రత్యుపకారమేమీ చేయలేక పోతున్నాను. అని, హనుమ నీవు బ్రహ్మ కల్పాంతము వరకు చిరంజీవిగా ఉండుమని సీతాదేవి ఆశీర్వదించిన సందర్భంలోనిది.

**భావం :** 1. సూర్యవంశములో జన్మించిన శ్రీరామచంద్రుడి క్షేమసమాచారాన్ని నీవలన విన్నాను అని భావం

2. ఈ భూమిపై బ్రహ్మకల్పాంతము వరకు జీవించి ఉండుము అని భావం.

**వ్యాఖ్యానము :** హనుమంతుడు తనకు చేసిన ఈ సహాయానికి బదులుగా సీతాదేవి హనుమంతుని ఈ భూమ్మీద చిరంజీవిగా జీవించమని ఆశీర్వదించింది.

---

**6.** ఇపుడు రావణుఁడే తెంచి కపటబుద్ధి (లేదా)

పతికి దయ పుట్టఁగా విన్నపంబు సేయు

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** ఇప్పటిదాకా రావణాసురుడు అహంకారంతో ఎన్ని అనరాని మాటలు మాట్లాడినాడో నీ చెవులారా నీవే విన్నావు కదా! ఆ మాటలను నాపై జాలి దయ కలిగే విధంగా శ్రీరామునికి చెప్పు అని సీతాదేవి హనుమంతుని కోరిన సందర్భం లోనిది.

**భావం :** 1. ఇప్పటిదాకా రావణాసురుడు వచ్చి కపట బుద్ధితో రావణుడు వచ్చి మాట్లాడిన మాటలు అని భావం

2. నా పరిస్థితిని నా భర్తకు దయకలిగే విధంగా తెలియజేయు అని భావము.

**వ్యాఖ్యానము :** రావణాసురుడు సీతాదేవితో మాట్లాడిన మాటలు అన్ని రామునికి చెపితే (తన) యందు రామునికి దయ కలుగుతుంది. అని సీతాదేవి ఉద్దేశ్యం.

---

**7.** పగ తీర్చుక వచ్చు టుచితంబు గాదు. (లేదా)

రాఘవేశ్వరుల కిన్నియం దెలియ విన్నపంబు సేసి తడయక తోడ్కొని రమ్ము.

**కవి పరిచయం :** ఈ వాక్యము మొల్ల రచించిన రామాయణం, సుందరకాండలోని 'హనుమత్ సందేశము' అనే పాఠ్యాంశము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** హనుమ! నీవు రాముడికి యిష్టసేవకుడివి. నాకు పుత్ర సమానుడివి. నీతో రావటం తప్పు కాకపోయినా, పగతీర్చుకోకుండా వెళ్ళటం రాజధర్మం కాదు. రాముడి వీరత్వం ముల్లోకాలకు తెలియాలి. రావణాసురుడు నాకు చేసిన ద్రోహానికి శ్రీరాముడు యుద్ధరంగంలో వాడిని సంహరించి నన్ను తీసుకెళ్ళటయే ధర్మం. అని సీతహనుమతో చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** 1. శత్రువుని యుద్ధరంగంలో సంహరించి మన పగ తీర్చుకొని వెళ్ళడమే న్యాయం అని భావం

2. ఈ విషయాలను అన్ని రాముడికి చెప్పి ఇక్కడికి తీసుకు రమ్ము అని భావం.

**వ్యాఖ్యానము :** హనుమ! నీతో రావటం తప్పుకాకపోయినా, నన్ను అపహరించి తీసుకొచ్చిన రావణుని యుద్ధంలో సంహరించిన తరువాతే నన్ను తీసుకెళ్ళటం ధర్మం అవి సీతాదేవి చెప్పింది.

# 3. సుభాషితములు

**- ఏనుగు లక్ష్మణకవి**

**కవిపరిచయం :**

ఏనుగు లక్ష్మణకవి 18వ శతాబ్దానికి చెందిన వాడు. లక్ష్మణకవి పూర్వీకులతో ఒకరు పెద్దాపురం సంస్థానాధీశులకడ గజారోహణ సత్కారం పొందిన కారణంగా ఆనాటి నుండి వీరి ఇంటి పేరును "ఏనుగు" అని వ్యవహారనామంగా స్థిరపడిపోయింది. ఏనుగు లక్ష్మణకవి భర్తృహరి రచించిన "సుభాషిత త్రిశతి"ని "సుభాషిత రత్నావళి" అను పేరుతో రచించారు. ఏనుగు లక్ష్మణకవి అనువాదం మనోహరమైన శైలిలో వుంటుంది. వీరి పద్యాలు ధారాశుద్ధితో రసవంతంగా సాగిపోతాయి. వీరు రామేశ్వర మహాత్యము, విశ్వామిత్ర చరిత్రము, గంగా మహాత్యము, రామవిలాసము అను వాటినే కాక, సంస్కృతంలో సూర్యశతకాన్ని రచించారు.

**పాఠ్యభాగ సారాంశము:**

1. **మూర్ఖపద్ధతి :** మూర్ఖుని మనసు వాని ప్రవర్తన, తెలిసిన వానికి ఒక విషయం చెప్పవచ్చు. తెలియని వానికి అదే విషయాన్ని చెప్పి ఒప్పించ వచ్చుగాని, తెలిసి – తెలియని వానికి అంటే మూర్ఖుని మనసును మాత్రము మార్చలేము.

2. **విద్వత్పద్ధతి :** విద్య ఎంత అవసరమో వివరించాడు. విద్యార్థికి విద్యపట్లగల శ్రద్ధాసక్తులను గుర్తించాలి. విద్య వినయాన్ని కలిగిస్తుందని తెలసుకోవాలి.

3. **"శౌర్యమాన పద్ధతి" :** మనిషి తన కష్టాల నుండి బయల్పడాలంటే ఎన్నో సాహసాలు చేయాలి. ఎంతో ధైర్యంగా వుండాలి. అని తెలియజేశాడు.

4. **"సుజన పద్ధతి" :** సజ్జనులు అంటే మంచి వారు వారి గుణగుణాలు ఎలాంటివో తెలియజేశాడు.

5. **పరోపకార పద్ధతి :** మేఘము ఎండి పోయిన చేలపై వర్షం రూపంలో నీటిని యిచ్చి ఆ నేలను పులకింప చేయడమే పరోపకారం. ఈ విధంగా పరులకు ఉపకారం చేసే పద్ధతి వివరించాడు.

6. **ధైర్య పద్ధతి :** ధైర్యవంతుడు ఎలాంటి పరిస్థితుల్లో నైనా ఎంతటి ఆత్మవిశ్వాసాన్ని కలిగి వుంటాడో తెలియ చేశాడు.

7. **దైవ పద్ధతి :** మంచివారిని దైవం ఏ విధంగా అనుగ్రహిస్తుందో తెలియజేశాడు.

## ప్రతిపదార్థ తాత్పర్యము

**చ1.** మకరముఖాంతరస్థ మగు మానికమున్ బెకలింప వచ్చుఁబా
యిక చలదూర్మికానికరమైన మహోదధీదాఁట వచ్చు, మ
స్తకమునఁ బూదండ వలె సర్పము నైన భరింపవచ్చు, మ
చ్చిక గటియించి మూర్ఖజన చిత్తముఁ దెల్పన సాధ్యమేరికిన్.

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| మకర ముఖ | = | మొసలి యొక్క నోట |
| అంతరస్థమగు | = | లోపలి భాగాన ఉన్న |
| మానికమున్ | = | మాణిక్యమును |
| పెకలింప వచ్చు | = | తీయవచ్చు |
| పాయక | = | విడువక |
| చలత్ | = | కదలుతున్న |
| ఊర్మికా | = | అలలు (కెరటాలు) |
| నికరము అయిన | = | సమూహం కలిగిన |
| మహోదధిన్ | = | సముద్రాన్ని |
| దాటవచ్చు | = | దాటవచ్చు |
| మస్తకమునన్ | = | శిరస్సు నందు (మెడకు) |
| పువ్వు దండవలెన్ | = | పూలమాలవలె |
| సర్పమునైనన్ | = | పామును |
| భరింపవచ్చున్ | = | ధరింపవచ్చు |
| మచ్చిక | = | ప్రేమతో (వాత్సల్యమును) |
| ఘటియించి | = | చూపి, కలిగించి |
| మూర్ఖజన | = | మూర్ఖుల యొక్క |
| చిత్తమున్ | = | మనస్సును |

| | | |
|---|---|---|
| దెల్ప | = | తెలుసుకొనుట |
| ఏరికిన్ | = | ఎవరికైనా గాని |
| సాధ్యము | = | సాధ్యము కాదు |

**భావము :** మొసలినోటి నుండి రత్నమును జాగ్రత్తగా బయటకు తీయవచ్చు. ఎల్లపుడు అలలతో ఉన్న సముద్రాన్ని దాటవచ్చు. శిరస్సుపై పామును ధరించవచ్చు. కాని ప్రేమతో మూర్ఖుల మనస్సును గెలుచుకుట అసాధ్యమని భావము.

**తే.గీ: 2.** తివిరి యిసుమునఁ దైలంబుఁ దీయవచ్చుఁ
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చుఁ
దిరిగి కుందేటి కొమ్ము సాధింపవచ్చుఁ
జేరి మూర్ఖుల మనసు రంజంప రాదు.

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| తివిరి | = | ప్రయత్నము చేసి |
| ఇసుమునన్ | = | ఇసుక నుండి |
| తైలంబున్ | = | నూనెను |
| తీయవచ్చు | = | తియ్యగలము |
| తవిలి | = | ప్రయత్నించి |
| మృగతృష్ణలోన్ | = | ఎండమావిలోను |
| నీరు | = | నీటిని, నీళ్ళను |
| త్రావవచ్చు | = | త్రాగ గలము |
| తిరిగి | = | తిరిగి తిరిగి (ఎక్కడెక్కడో) |
| కుందేటి కొమ్మున్ | = | కుందేలు యొక్క కొమ్మును |
| | | (కుందేలుకు చెవులే గాని కొమ్ములుండవు కాని) |
| సాధింపవచ్చున్ | = | సంపాదించగలము |
| మూర్ఖుల చేరి | = | మూర్ఖులతో కలసి (ఉన్నప్పటికీ) |
| మనసున్ | = | మనసును (వారి యొక్క) |
| రంజింపరాదు | = | సంతోషపెట్టలేము |

**భావము :** ఇసుకలో నూనె ఉండదు. కాని తీయవచ్చు, ఎండమావిలో నీళ్ళు ఉండవు కాని త్రాగవచ్చు. కుందేలుకు (చెవులేగాని) కొమ్ము లుండవు కాని వాటిని కూడా సంపాదించగలము. అలా అసాధ్యమైన వాటిని ప్రయత్నించి సాధించగలుగుతాము గాని ఎంత ప్రయత్నించినా మూర్ఖుని మనస్సును సంతోషపెట్టలేము.

**3చ.** తెలివి యొకింత లేని యెడ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్
దెలసితి నంచు గర్వితమతిన్ విహరించితిఁ దాల్లి, యిప్పుడు
జ్జ్వలమతులైన పండితుల సన్నిధి నించుక బోధశాలినై
తెలియనివాఁడ నైమెలఁగితిన్, గతమయ్యె నితాంత గర్వమున్.

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| తొల్లి | = | పూర్వము (ఇంతకు ముందు) |
| తెలివి | = | జ్ఞానము |
| ఒకింత లేని యెడన్ | = | కొంచెము కూడా లేకుండా |
| దృప్తుడనై | = | గర్వము కలిగిన |
| కరిభంగిన్ | = | ఏనుగువలె |
| సర్వమున్ | = | సమస్తము |
| తెలిసితినంచున్ | = | నాకు తెలుసు అనే |
| గర్వతమతిన్ | = | గర్వముతో కూడిన బుద్ధితో (అహంకారముతో) |
| విహరించితిని | = | ఇష్టం వచ్చినట్లు తిరిగాను |
| ఇప్పుడు | = | ఇప్పుడు (ప్రస్తుతము) |
| ఉజ్జ్వలమతులు అయిన | = | వికసించిన బుద్ధికలవారితో (జ్ఞానులతో) |
| పండితుల సన్నిధిన్ | = | పండితుల సమీపములో |
| ఇంచుక | = | కొంచెము |
| బోధశాలినై | = | జ్ఞాన వంతుడనై |
| తెలియని వాడనై | = | నాకు తెలివితేటలు లేదని తెలుసుకొని |
| మెలగిత్ | = | కలిసి వున్నందున |
| నితాంత గర్వమున్ | = | నా అంతులేని గర్వము |
| గతమయ్యేన్ | = | గతించి పోయెను. (తొలగిపోయెను.) |

**భావము :** పూర్వము ఏ మాత్రము తెలివి లేకుండా మదించిన ఏనుగువలె ఇష్టం వచ్చినట్లు సర్వము నాకు తెలుసునన్నట్లు గర్వంతో తిరిగే వాడిని. ఇప్పుడు పండితుల వద్దకు చేరి వారికి ఉన్న జ్ఞానం తెలియగానే నేను ఏమి తెలియని మూర్ఖుడిని అని గ్రహించాను. ప్రస్తుతం నాకుండిన మితిమీరిన అహంకారము పూర్తిగా తొలగినది అని భావం.

**శా4.** ఆకాశంబున నుండి శంభునిశిరంబందుండి, శీతాద్రి సు
శ్లోకంబైన హిమాద్రి నుండి భువి, భూలోకంబు నందుండి య
స్తోకాంభోధిc బయోధి నుండి పవనాంధో లోకము, జేరె గం
గాకూలంకష, పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్.

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| గంగాకూలంకష | = | గంగానది |
| ఆకాశంబున నుండి | = | ఆకాశం నుండి |
| శంభుని శిరం | = | శివుని తలపైకి |
| అందుండి | = | అక్కడి నుండి |
| శీతాద్రి | = | శీతలమైన పర్వతం పైకి (హిమాలయం) |
| సుశ్లోకంబైన | = | మిక్కిలి కీర్తి గడించిన |
| హిమాద్రి నుండి | = | హిమాలయ పర్వతాల నుండి |
| భువిన్ | = | భూలోకమునకు చేరి |
| భూలోకమునందుండి | = | భూలోకం నుండి |
| అస్తోకాంబోధిన్ | = | మహా సముద్రాన్ని చేరి |
| పయోధి నుండి | = | ఆ సముద్రము నుండి |
| పవనాంధోలోకమున్ | = | గాలిని ఆహారంగా భుజించే పాముల లోకానికి (పాతాళానికి) |
| చేరెన్ | = | చేరుకున్నది |
| వివేక భ్రష్ట | = | తెలివి మాలిన వారి పనులు |
| పెక్కు భంగుల్ | = | అనేక విధాలుగా |
| సంపాతముల్ | = | పతనము చెందుతాయి |

**భావము :** గంగానది ముందు ఆకాశము నుండి శివుని శిరస్సుపైకి చేరుతుంది. అక్కడి నుండి హిమాలయాల మీదికి, ఆ పర్వతాల నుండి భూలోకానికి చేరి, అక్కడి నుండి సముద్రము దాకా, సముద్రములో నుండి పాతాళానికి చేరింది. అలాగే వివేకవంతులు అతి తెలివితో భ్రష్టుపట్టి పతనం చెందుతారని భావము.

**ఉ5.** భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతార హారముల్
భూషితకేశ పాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని భూషితుఁజేయుఁబవిత్రవాణి, వా
గ్భూషణమే సుభూషణము, భూషణముల్ నశియించు నన్నియున్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| మర్త్యులకు | = | మానవులకు |
| భూరియందు | = | బంగారముతో తయారు చేసిన |
| తారహారముల్ | = | మేలైన ముత్యాల హారాలు |
| భూషలు | = | అలంకారములు |
| కావు | = | కానే కావు |
| భూషిత | = | అలంకరింపబడిన |
| కేశపాశ | = | శిరోజాలంకరణ (హెయిర్‌స్టయిల్) |
| మృదుపుష్ప | = | మంచి పుష్పముల |
| సుగంధ | = | సువాసన గల |
| జల | = | నీరు (నీటితో) |
| అభిషేకముల్ | = | స్నానము |
| భూషలుగావు | = | అలంకారాలు కావు |
| పవిత్రవాణి | = | పవిత్రమైన శాస్త్ర సమ్మతమైన మాట |
| పురుషునిన్ | = | మానవుణ్ణి |
| భూషితుజేయను | = | అలంకరించినప్పుడు |
| వాగ్భూషణము | = | వాక్కు అనే అలంకారం ఒక్కటి వుంటే |

| | | |
|---|---|---|
| సుభూషణము | = | ఆ అంకారము ముందు |
| భూషణముల్ | = | మిగిలిన అలంకారాలు |
| అన్నియును | = | అన్నికూడ |
| నశయించున్ | = | నశిస్తాయి |

**భావము :** మానవులు ధరించే బంగారు భుజకీర్తులు, ముత్యాల హారాలు నిజమైన అలంకారాలు కావు. అలంకరించుకున్న కేశాలంకరణలు, మంచి సువాసన ఇచ్చే పువ్వుల పరిమళాలతో కూడిన జలస్నా అలంకారాన్ని ఇవ్వదు. మనిషి శాస్త్ర సంస్కారంతో మాట్లాడే పద్ధతి నలుగురిలో అతనికి గౌరవాన్ని పెంచి, అలంకారాన్ని కలిగిస్తుంది. వాక్కు (మాట) అనే భూషణము కంటే మించిన అలంకారాలు ఏమీ లేవు. లోకములోని అలంకారప్రాయమైన నగలు అన్నీ నశించి పోతాయి. కాని అతడు మాట్లాడిన మాట లోకంలో నిలిచి పోతుంది. అని భావం.

**ఉ6.** విద్య నిగూఢగుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి, విద్యగురుండు, విదేశబంధుఁడున్
విద్య విశిష్టదైవతము, విద్యకు సాటి ధనంబు లేదిలన్,
విద్య నృపాల పూజితము, విద్య నెఱుంగనివాఁడు మర్త్యుఁడే ?

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| పూరుషాళికిన్ | = | మానవులందరికీ |
| విద్య | = | చదువు |
| నిగూఢ | = | రహస్యంగా |
| గుప్తము + అగు | = | దాచిన |
| విత్తము | = | ధనము |
| రూపము | = | రూపము |
| విద్య | = | చదువు |
| యశస్సు | = | కీర్తిని (మంచిపేరును) |
| భోగకరి | = | భోగములను, సుఖములను కలిగిస్తుంది. |
| విద్య | = | చదువు |

| | | |
|---|---|---|
| గురుడు | = | గురువు వంటిది |
| విదేశబంధుడున్ | = | విదేశంలో చుట్టమువలె సహాయం చేస్తుంది |
| విశిష్టదైవతము | = | దైవం వంటిది |
| విద్యకున్ | = | చదువుకు |
| సాటి ధనంబు | = | సమానమైన ధనం |
| ఇలన్ | = | భూమి మీద |
| లేదు | = | లేదు |
| విద్య | = | చదువు |
| నృపాల పూజితము | = | రాజులచే గౌరవింపబడుతుంది |
| విద్యను | = | అలాంటి విద్య |
| తెలియనివాడు | = | రానివాడు (తెలియని వాడు) |
| మర్త్యుడే | = | మనిషేనా? (మానవుడే కాదు అని అర్థం) |

**భావము :** మానవులకి విద్య రహస్యముగా దాచిన ధనం (నిధి) కంటే గొప్పది. విద్య మనకి రూపాన్ని అందిస్తుంది. కీర్తిని (మంచిపేరు), భోగాన్ని కలుగజేస్తుంది. విద్య గరువు వలె అన్నింటిని బోధిస్తుంది. విదేశాలకు వెళ్లినపుడు నీవు నేర్చుకున్న విద్య చుట్టంలా సహాయపడుతుంది. విద్యతో సమానమైన ధనము ఈ లోకంలో ఏదీలేదు. విద్యయే పరమాత్మ, విద్యయే రాజపూజితము అంటే రాజులు గౌరవిస్తారు. విద్యలేనివాడు అసలు మనిషేకాదు అని భావము.

**ఉ7.** గ్రాసము లేక స్రుక్కిన జరాకృశమైనవిశీర్ణమైన నా
యాసము నైన నష్టరుచియైనను బ్రాణ భయార్తమానవి
స్త్రానమదేభకుంభపిశిత్రాగ హలాలనశీలసాగ్రహా
గ్రేసర భాసమాన మగు కేసరి జీర్ణ తృణంబు మేయునే

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| గ్రాసము లేక | = | ఆహారము లేక పోయినా |
| స్రుక్కినన్ | = | సొమ్మసిల్లినా (స్పృహ కోల్పోతున్నా) |
| జరాకృశమైనన్ | = | ముసలి తనంతో బక్కచిక్కి పోయినా |

| | | |
|---|---|---|
| విశీర్ణమైన | = | శిథిలమైనా |
| ఆయాసముసైనన్ | = | ఆయాసము కలుగుతున్నా |
| నష్టరుచియైనను | = | రుచికరము కాకపోయినను |
| ప్రాణభయార్తమైనన్ | = | ప్రాణం పోతుందనే భయంతో దుఃఖం కలిగినా |
| కేసరి | = | సింహము |
| నిస్త్రాస | = | ఏ మాత్రం భయం లేకుండా |
| మదేభ | = | మదించిన ఏనుగు యొక్క |
| కుంభ | = | కుంభస్థలము నందు |
| పిశిత | = | మాంసమును |
| గ్రహ | = | తినటానికి |
| లాలస | = | మిక్కిలి ఇష్టం కలిగిన |
| శీల | = | స్వభావంతో |
| స + ఆ గ్రహ | = | కోపంతో కూడి |
| అగ్రేసర | = | శ్రేష్టమైన |
| భాసమానము | = | ప్రకాశించేలా |
| అగు | = | ఔతుందే గాని |
| జీర్ణ తృణంబు | = | ఎండు గడ్డిని |
| మేయునే | = | తింటుందా? (తినదు అని భావం) |

**భావము :** తిండి లేక ముసలి తనంతో బలహీనంతో కృశించి పోయినా, శరీరం శిథిలమౌతున్నా, బలం లేక ఆయాసపడుతున్నా, ముఖంలో కాంతి కోల్పోయినా ఓ సింహం నిర్భయంగా, మదించిన ఏనుగు కుంభస్థలాన్ని చీల్చి, ఆ మాంసాన్ని తినటం యందు ఆసక్తి చూపుతుందే కాని, ప్రాణభయంతో, దుఃఖంతో ఆకలేస్తోంది కదా! అని ఎండుగడ్డిని తినదు అని భావము.

**ఉ. 8.** ఆపదలందు ధైర్యగుణ, మంచిత సంపదలందుఁ దాల్మియున్
భూప సభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ, మాజి బా
హాపటు శక్తియున్, యశమునందును రక్తియు, విద్య యందు వాం
ఛాపరి వృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| సజ్జనాళికిన్ | = | సత్పురుషులు (సజ్జనులు) |
| ఆపదలందున్ | = | ఆపదలలో ఉన్నపుడు |
| ధైర్యగుణము | = | ధైర్యగుణము కలిగి |
| అంచిత సంపదలందున్ | = | లెక్కకు మించి సంపదలు కలిగినా కూడా |
| తాల్మియున్ | = | ఓర్పు వహిస్తాడు. |
| భూపసభాంతరాళమున | = | రాజుగారి సభలో ఉన్నపుడు |
| పుష్కల | = | నిండైన (మంచి మాట తీరు) |
| వక్చాతుర్యము | = | మాట నేర్పు కలిగి వుంటారు. |
| అజిన్ | = | యుద్ధంలో |
| బహుపటు శక్తియున్ | = | భుజ బలాన్ని ప్రదర్శిస్తారు |
| యశము నందు | = | కీర్తి యందు |
| అనురక్తియున్ | = | ఆసక్తి |
| విద్యయందు | = | విద్య నేర్చుకోవడంలో |
| వాంఛాపరివృద్ధియున్ | = | కోరికను, అతిశయాన్ని |
| ప్రకృతి సిద్ధ గుణంబులు | = | సహజ సిద్ధమైన గుణాలుగా ఉంటాయి. |

**భావము :** సత్పురుషులనే వారు ఆపదలు కలిగినపుడు ధైర్యం కోల్పోకుండా ఉండటము, లెక్కకు మించిన సంపదలు వచ్చినా ఓర్పుతో ఉండటం, రాజ్య సభలలో ఉన్నపుడు వాక్చాతుర్యాన్ని ప్రదర్శించటము, యుద్ధరంగంలో భుజబలాన్ని చూపించటము కీర్తి యందు కోరిక కలిగి ఉండటము. విద్య నేర్చుకోవాలనే ఆసక్తిని కలిగి వుండటము మొదలైనవి సహజ లక్షణాలుగా వుంటాయని భావము.

**మ9.** తమ కార్యంబుఁ బంత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్

దమ కార్యంబు ఘటియంచుచున్ బరహితార్థ వ్యాపృతుల్ మధ్యముల్

దమకై యన్యహితార్థ ఘాతుకజనుల్దైత్యుల్, వృథాన్యార్థభా

గము గావించెదు వార లెవ్వరొ యెఱుంగన్ శక్యమే యేరికిన్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| తమకార్యంబున్ | = | తమ పనిని |
| పరిత్యజించియున్ | = | వదలిపెట్టి |
| పరార్థ ప్రాపకుల్ | = | ఇతరుల కార్యములు చేసే వారు |
| సజ్జనుల్ | = | సత్పురుషులు (ఉత్తములు, మంచివారు) |
| తమ కార్యంబున్ | = | తమ పనులు |
| ఘటించుచున్ | = | చేస్తూనే |
| పరహిత | = | ఇతరులకు మేలు చేసే |
| అర్థ | = | వ్యవహారములు (పనులు) |
| వ్యాపృతుల్ | = | పనిలో ప్రవేశించేవారు (చేసేవారు) |
| మధ్యముల్ | = | మధ్యములు |
| తమకై | = | తమకోసం |
| అన్యహిత | = | ఇతరులకు మేలు చేసే |
| అర్థ | = | వ్యవహారములు (పనులు) |
| ఘాతక జనులు | = | పాడు చేసేవారు |
| దైత్యుల్ | = | రాక్షసులు |
| వృధా | = | వ్యర్థముగా |
| అన్య | = | ఇతరుల |
| అర్థ | = | కార్యములు (పనులు) |
| భంగము | = | పూర్తి చేయకుండా అడ్డుకోవడం |
| కావించెడు వారలు | = | చేసే వారలు |
| ఎవ్వరో | = | ఎవరో |
| ఏటికిన్ | = | ఎవరికైనా |
| ఎఱుంగన్ శక్యమే | = | తెలుసుకోవటం సాధ్యం అవుతుందా? |

**భావము :** సజ్జనులు తాము చేస్తున్న పనులను విడిచి పెట్టి ఇతరులకు సహాయం చేస్తారు. తమ పనులను చేసుకుంటూనే ఇతరుల పనులను పూర్తి చేసేవారు మధ్యములు. తమ అవసరాలకోసం ఇతరుల పనులను పాడు చేసేవారు.దైత్యులు అంటే రాక్షసులు. ఏ అవసరం లేకుండా ఇతరులు చేసే పనులకు ఆటంకాలు కల్పిస్తారు. కొందరు. అలాంటి వారిని ఏ పేరుతో పిలవాలో ఎవరికి తెలియదని భావం.

**10. శా.** ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై
యారంభించి పరిత్యజింతు రురువిఘ్నాయత్తులై మధ్యముల్,
ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| విఘ్నాయాస | = | ఆటంకాలు, శ్రమ కలుగుతాయని |
| సంత్రస్తులై | = | మిక్కిలి భయపడి |
| ఆరంభింపరు | = | ప్రారంభించరు |
| మధ్యముల్ | = | మధ్యతరగతికి చెందినవారు |
| ఆరంభించి | = | ప్రారంభం చేసి |
| ఉరు | = | పెద్ద పెద్ద |
| విఘ్న | = | ఆటంకాలు |
| ఆయత్తులై | = | అధీనులై |
| పరిత్యజింతురు | = | ప్రారంభించిన పనిని మధ్య లోనే వదలివేస్తారు. |
| ధీరుల్ | = | ధైర్యవంతులు |
| విఘ్న | = | విఘ్నాలకు |
| నిహన్యమానులు | = | ఇబ్బంది పెడుతున్నవి |
| అగుచున్ | = | అవుతున్నప్పటికీ |
| ధృతి | = | ధైర్యం కలిగి |
| ఉన్నత | = | అధికమైన |
| ఉత్సాహులై | = | ఉత్సాహం కలిగినవారై |
| ప్రారబ్ధార్థములు | = | ప్రారంభించిన పనిని |
| ఉజ్జగింపరు సుమీ | = | మధ్యలో విడిచి పెట్టరు సుమా! |

**భావము :** నీచులు విఘ్నములు కలుగుతాయని భయపడి పనులను ప్రారంభించరు. మధ్యములు కార్యములను ప్రారంభం చేసి కలుగుతున్న విఘ్నాలను చూసి భయపడి ఆ పనులను సగంలోనే విడిచి పెడతారు. ధీరులైన ప్రజ్ఞావంతులు పనిని ప్రారంభించి ఆపదలు కలిగినా ధైర్యంతో ఉత్సాహాన్ని నింపుకొని భయపడకుండా ప్రారంభించిన పనిని పూర్తి చేస్తారు అని భావము.

**మ 11.** ఒక చో నేలను బవ్వళించు, నొక చో నొప్పారుఁ భూసెజ్జపై,
నాకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్ట శాల్యోదనం,
నొకచోఁ బొంత ధరించు, నొక్కొక్క తరిన్ యోగ్యాంబరశ్రేణి, లె
క్కకురానీయఁడు కార్యసాధకుడు దుఃఖింబున్ సుఖంబున్ మదిన్

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| కార్యసాధకుడు | = | కార్యములు సాధించాలని పట్టుదల గలవాడు |
| ఒకచోన్ | = | ఒకొక్కప్పుడు |
| నేలను | = | నేలపైన |
| పవళించున్ | = | నిద్రిస్తాడు. (పడుకుంటాడు) |
| ఒకచోన్ | = | మరోసారి |
| పూసెజ్జపై | = | పూలపాన్పు (మెత్తటి పరుపు) |
| ఒప్పారున్ | = | నిద్రిస్తాడు |
| శాకములు | = | కాయగూరలు |
| ఆరగించున్ | = | తింటాడు |
| ఒకచోన్ | = | మరొకప్పుడు |
| ఉత్కృష్ట | = | మిక్కిలి శ్రేష్ఠమైన |
| శాలి ఓదనం | = | వరి అన్నము |
| ఆరగించున్ | = | తింటాడు |
| ఒకచోన్ | = | ఒక్కొక్కసారి |
| బొంతన్ | = | బొంతను |
| ధరించున్ | = | ధరిస్తాడు |
| ఒక్కొక్క తఱిన్ | = | ఒక్కొక్కప్పుడు |
| యోగ్య | = | తగిన విధంగా |
| అంబర శ్రేణిన్ | = | విలువైన వస్త్రాలను |

| | | |
|---|---|---|
| ధరించున్ | = | ధరిస్తాడు |
| దుఃఖంబున్, సుఖంబున్ | = | దుఃఖాన్ని కాని, సుఖాన్ని గాని |
| లెక్కకు రానీయడు | = | లెక్క చేయుడు |

**భావము :** పనిని ఎలాగైనా చేసి సాధించాలనే వాడిని కార్యసాధకుడంటారు. కార్యసాధకుడు ఒక్కొక్కసారి నేలపై పడుకుంటాడు. మరోసారి పూల పాన్పుపై నిద్రిస్తాడు. ఒకసారి కూరగాయలను తింటాడు, ఒక్కొక్కసారి వరి అన్నమును తింటాడు. ఒకసారి బొంత ధరిస్తాడు. మరోసారి యోగ్యమైన మంచి వస్త్రాలు ధరిస్తాడు. అంటే కార్యసాధకులు తమ పనిలో వస్తున్న సుఖదుఃఖాలను లెక్క చేయరని, అనుకున్నది సాధిస్తారని భావము.

**క.** కందుకమువోలె సుజనుఁడు
గ్రిందంబడి మగుడ మీఁదికి న్నెగయుఁజుమీ,
మందుఁడు మృత్పిండమువలెఁ
గ్రిందం బడి యడఁగి యుండుఁ గృపణత్వమునన్.

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| సుజనుడు | = | మంచివాడు |
| కందుకము వోలెను | = | బంతిలాగా |
| క్రిందన్ + పడి | = | క్రిందపడినా |
| మగుడ | = | మరల |
| మీదికిన్ | = | పైకి |
| ఎగమున్ + చుమీ | = | ఎగురుతాడు సుమా! |
| మందుడు | = | అసమర్థుడు |
| మృత్పిండమువోలెన్ | = | మట్టిముద్దవలె |
| క్రిందబడి | = | క్రిందపడినా |
| కృపణత్వమునన్ | = | (అధైర్యముతో) దైన్యము కారణంగా |
| అణగియుండును | = | క్రిందపడిపోతాడు. |

**భావము :** సజ్జనుడు క్రింద పడినా బంతివలె పైకి లేస్తాడు. అదే అల్పుడు కింద పడితే మట్టి ముద్దలా అధైర్య పడి దైన్యభావంతో కిందపడి పోతాడే గాని పైకి లేవలేడు. అంటే పైకి ఎదగలేడని అర్థం.

## సంక్షిప్త సమాధానాలు గల ప్రశ్నలు

**Q1. ఏనుగు లక్ష్మణకవి గారి జీవిత విశేషాలు, రచనా విధానమును తెల్పండి?**

**జవాబు:**

ఏనుగు లక్ష్మణకవి 18వ శతాబ్దానికి చెందినవాడు. లక్ష్మణకవి గారి పూర్వీకుల్లో ఒకరికి పెద్దాపురం సంస్థానాధీశులు 'గజారోహణ' సత్కారం చేసిన నాటి నుండి వీరి ఇంటి పేరు 'ఏనుగు' అని వంశనామంగా స్థిరపడింది. సంస్కృతంలో భర్తృహరి రచించిన సుభాషిత త్రిశతిని, ఈయన సుభాషిత రత్నావళి అను పేర రచించారు. వీరి పద్యాలు ధారశుద్ధితో రసవంతంగా సాగిపోతాయి. ఈయన తన అనువాదంలో తెలుగు భాషా ఔన్నత్యానికి, భాషా మర్యాదలకు భంగం వాటిల్లకుండా మంచి పాండిత్య సామర్థ్యంతో రచించాడు. ఏనుగు లక్ష్మణకవి గారు రామేశ్వర మహాత్యము, విశ్వామిత్ర చరిత్రము, గంగా మహాత్యము రామ విలాసము అను రచనలే గాక, సంస్కృతంలో సూర్య శతకాన్ని రచించారు.

**Q2. మూర్ఖుని మనసు మార్చ లేమని కవి ఏవిధంగా చెప్పాడు?**

**జవాబు:**

మొసలి నోటి నుండి రత్నమును జాగ్రత్తగా బయటకు తీయవచ్చు, ఎప్పుడు అలలతో గంభీరంగా కదలుతున్నటు వంటి సముద్రాన్ని దాటవచ్చు. మెడలో భయంకరమైన పామును పూలమాల వలె ధరింపవచ్చు గాని, ప్రేమతో మూర్ఖమనస్సును మాత్రం రంజింప (మార్చ) చేయలేము అని కవి వివరించాడు. అంతే గాకుండా ఇసుక నుండి నూనెను ప్రయత్నించి తీయవచ్చు, ఎండమావి నుండి నీటిని త్రాగవచ్చు. తిరిగి తిరిగి కుందేలు కొమ్ములను సాధింపవచ్చు గాని, ఎన్ని ప్రయత్నాలు చేసినా మూర్ఖుని మాత్రం సంతోషపెట్టలేము.

**Q3. వివేక భ్రష్టుల గురించి కవి ఏ విధంగా వివరించాడు?**

**జవాబు:**

ఏనుగు లక్ష్మణకవి సుభాషిత రత్నావళి అను పాఠ్యాంశములో మనుషుల వ్యక్తిత్వాల గురించి వివరించారు. గంగానది ఎంతో పవిత్రమైంది. అలాంటి గంగానది గురించి వివరించారు. గంగానది ఎంతో పవిత్రమైంది. అలాంటి గంగానది ముందు ఆకాశము నుండి శివుని శిరస్సుపైకి చేరింది. అక్కడ నుండి హిమాలయ పర్వతాల మీదికి, అక్కడ నుండి భూలోకానికి, అక్కడి నుండి సముద్రానికి వచ్చి చేరింది, సముద్రం నుండి పాతాళలోకానికి చేరింది. ఇదే విధంగా కొందరు వివేక వంతుల ఆలోచనలు వారిని భ్రష్టు పట్టించి పతనం గావిస్తాయి అని కవి వివరించాడు.

**Q4. మనిషి వేటిని అలంకారంగా భావించాలని కవి చెప్పారు? (లేదా) మనిషికి ఏవి నిజమైన అలంకారాలుగా భావించాలి?**

**జవాబు:**

భర్త ృహరి రచించిన సుభాషిత త్రిశతి లోని విద్వత్పద్ధతి నుండి ఏనుగు లక్ష్మణకవి ఈ పద్యాన్ని వివరించాడు. మానవులు తాము ధరించే భుజకీర్తులు, ముత్యాలహారాలు ఈ పద్యాన్ని వివరించాడు. మానవులు తాము ధరించే భుజకీర్తులు, ముత్యాలహారాలు నిజమైన అలంకారాలు కావు. కేశాలంకరణలు, సువాసన నిచ్చే పూలపరిమళాలతో చేసే స్నానాదులు నిజమైన అలంకారాలు కావని, శాస్త్ర సంస్కారముతో మాట్లాడే పద్ధతి నలుగురిలో అతని గౌరవాన్ని పెంచి, అలంకారాన్ని కలిగిస్తుంది. వాక్కు అనే భూషణం కంటే మించిన అలంకారాలు ఏవీ లేవని, నగల రూపంలో వుండే అలంకారాలు నశించి పోతాయని, అదే వాక్కు అంటే మాట లోకంలో నిలిచి పోతుంది అని కవి వివరించారు.

**Q5. విద్య లేని వాడి గూర్చి కవి ఏమని చెప్పాడు?**

**జవాబు:**

మానవులకి విద్య రహస్యంగా దాచుకున్న ధనం (నిధి) లాంటిది. విద్య మనకు ఒక రూపాన్ని ఇస్తుంది. చదువు కోవటం వలన మంచిపేరు, సుఖాన్ని పొందుతాడు. విద్య గురువులా మనకు అన్నీ బోధిస్తుంది. విదేశాలలో విద్య మనకు చుట్టంలా సహాయపడుతుంది. విద్యయే పరమాత్మ వంటిది. విద్యకు సమానమైన ధనము ఈ లోకంలో మరొకటి లేదు. విద్యావంతులను రాజులు గౌరవిస్తారు. విద్యలేనివాడు అసలు మనిషే కాదని కవి వివరించాడు.

**Q6. శౌర్య వంతుల గురించి కవి ఏ విధంగా వివరించాడు?**

**జవాబు:**

సింహము తిండిలేక ముసలితనంతో బలహీనంగా కృశించిపోయినా, శరీరం శిథిలమౌతున్నా, బలం లేక ఆయాస పడుతున్నా, దుఃఖంలో కాంతి కోల్పోయినా, ప్రాణ భయంతో దుఃఖంతో బాధపడుతున్నా, మదించిన ఏనుగు కుంభస్థలాన్ని చీల్చి ఆ మాంసాన్ని తినటానికి ఆసక్తి చూపుతుందేగాని, ఆకలేస్తోంది కదా అని ఎండు గడ్డిని తినదు కదా! అని కవి వివరించాడు.

**Q7. సజ్జనుల గుణగుణాలను కవి ఏవిధంగా వర్ణించాడు?**

**జవాబు:**

ఆపదలు కలిగినపుడు ధైర్యం కోల్పోకుండా వుండటం, లెక్కకు మించి సంపదలు కలిగినా గర్వించక ఓర్పుతో వుండటం, రాజ్యసభల్లో ఉన్నపుడు వాక్చాతుర్యాన్ని ప్రదర్శించటం, యుద్ధంలో భుజబలాన్ని చూపటం, కీర్తి యందు కోరిక కలిగి వుండటం, విద్య నేర్చుకోవాలనే ఆసక్తిని కలిగి వుండటం, వంటివి సజ్జనులకు సహజంగా వుండే గుణగుణాలు అని కవి వివరించాడు.

**Q8.** **కార్యసాధకుడి లక్షణాలను కవి ఏమని వివరించాడు?**

**జవాబు:**

కార్య సాధకుడు తాను అనుకున్నది సాధించాలంటే ఎలాంటి కష్టాలనైనా ఎదుర్కొంటాడు. తాను అనుకున్న పనిని పూర్తి చేయాలంటే ఒక్కొక్కసారి నేలపై పడుకుంటాడు. మరోసారి పూల పాన్పుపై నిద్రిస్తాడు. ఒక్కొక్కసారి కాయగూరలను తింటాడు. మరోసారి వరి అన్నాన్ని తింటాడు. ఒకసారి బొంత ధరిస్తాడు, మరొక సారి పట్టు వస్త్రాలు ధరిస్తాడు. ఈ విధంగా కార్యసాధకులు తమ పనిలో వస్తున్న సుఖదుఃఖాలను లెక్క చేయడు.

**Q9.** **ధైర్య వంతుని లక్షణాలను కవి ఏ విధంగా వర్ణించాడు?**

**జవాబు:**

మానవులలో మూడు వర్గాలకు చెందినవారు ఉంటారు. వారిలో నీచులు, మధ్యములు, ఉత్తములు అని మూడు వర్గాలకు చెందినవారు. నీచులు విఘ్నములు కలుగుతాయని భయపడి పనులు ప్రారంభించరు. మధ్యములు కార్యములను ప్రారంభం చేసి విఘ్నాలు కలగటంతో భయపడి మధ్యలోనే విడిచి పెట్టేస్తారు. అదే ధీరులైన ప్రజ్ఞావంతులు పనిని ప్రారంభించి ఆపదలు కలిగినా ధైర్యంతో ఉత్సాహాన్ని నింపుకొని భయపడకుండా ప్రారంభించిన పనిని పూర్తి చేస్తారు.

## సందర్భ సహిత వ్యాఖ్యలు

**1.** మూర్ఖజన చిత్తముఁ దెల్ప నసాధ్యమేరికిన్

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** మూర్ఖుని మనస్తత్వాన్ని అతని స్వభావమును గూర్చి వివరిస్తున్న సందర్భంలోనిది

**భావం :** మూర్ఖుల మనస్సును సమాధాన పరచటం ఎవరి వల్ల సాధ్యం కాదు అని భావము

**వ్యాఖ్యానము :** మొసలి నోటిలో నుండి రత్నమును జాగ్రత్తగా బయటకు తీయవచ్చు. కెరటాలతో కదులున్న సముద్రాన్ని దాటవచ్చు. శిరస్సుపై పామును పూ దండవలె ధరింపవచ్చు. కాని ప్రేమతో మూర్ఖుల దగ్గర చేరి వారిని సమాధాన పరచటం ఎవరికీ సాధ్యం కాదని భావము.

**2.** మూర్ఖుల మనసు రంజింప రాదు.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** మూర్ఖుని మనస్తత్వాన్ని, అతని స్వభావమును కవి వివరిస్తున్న సందర్భం లోనిది.

**భావం :** తనకు ఏమీ తెలియదు. ఎవరైనా చెబితె వినదు. అలాంటి లక్షణాలున్న వాడిని మూర్ఖుడంటారు. అలాంటి మూర్ఖులను సంతోషపెట్టలేము అని భావము.

**వ్యాఖ్యానము :** ఇసుక నుండి నూనెను తీయవచ్చు, ఎండ మావిలో నీరు (తాగవచ్చు), తిరిగి కుందేలు కొమ్మును సాధించవచ్చు. ఈ పనులన్నీ అసాధ్యమైనవి. అయినా వాటిని ఏదో విధంగా సాధించవచ్చు. కాని ఎన్ని ప్రయత్నాలు చేసినా మూర్ఖుని మనస్సును మాత్రం సంతోష పెట్టలేము.

**3.** తెలివి యొకింత లేని యెడ దృప్తుఁడనైనకరి భంగి సర్వమున్.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** మూర్ఖుని మనస్తత్వాన్ని అతని స్వభావము గురించి కవి వివరిస్తున్న సందర్భంలోనిది

**భావం :** నాకు అన్నీ తెలుసు అనే అహంకారముతో మదము ఎక్కిన ఏనుగువలె ప్రవర్తించాను.

**వ్యాఖ్యానము :** ఏ మాత్రము తెలివి లేకుండా మదించిన ఏనుగులా ఇష్టం వచ్చినట్లు సర్వము నాకు తెలుసునన్నట్లుగా ప్రవర్తించాను. ఇప్పుడు పండితుల వద్దకు చేరి వారి కున్న జ్ఞానం తెలియగానే నేనెంతటి మూర్ఖుడినో తెలుసుకున్నాను. ప్రస్తుతము నాకున్న మితిమీరిన గర్వం నశించినది అని భావము.

**4.** పెక్కు భంగులు వివేక భ్రష్ట సంపాతముల్

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** గంగానది ఆకాశం నుండి శివుని శిరస్సుపైకి, అక్కడ నుండి హిమాలయ పర్వతాల మీదికి, ఆ పర్వతాల నుండి భూలోకానికి, అక్కడ నుండి సముద్రములోకి, అక్కడ నుండి పాతాళానికి చేరుకుంది. అలాగే మనిషి తన వివేకాన్ని మరిచిపోతే ఎలా పతనమౌతారో చెప్పే సందర్భంలోనిది.

**భావం :** వివేకము కోల్పోయినపుడు ఎన్నో కష్టాలు పడుతూ దిగజారిపోతారని భావము.

**వ్యాఖ్యానము :** ప్రతి వ్యక్తి వివేకంతో ఆలోచిస్తే ఏది మంచో, ఏది చెడో తెలుసుకోగలుతాడు. కాని ఒక్కసారి వివేకాన్ని కోల్పోతే, ఆకాశంలో పుట్టిన గంగానది ఏ విధంగా కిందికి జారి పాతాళానికి చేరినట్లు పతనమౌతాడని కవి చెబుతున్నాడు.

**5.** వాగ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** మనుష్యులు మాట్లాడే మాటలే, ఆభరణాల వలె ప్రకాసిస్తాయి. మనుష్యులు ధరించే ఆభరణాలు (నగలు) ఏదో ఒకరోజు నశిస్తాయి. కాని మనిషి మాటలు ఎన్ని కాలాలైనా నిలిచి ఉంటాయి. అని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** మనిషి వాక్కే అతనికి అందమైన ఆభరణము. మిగిలిన ఆభరణాలు అన్నీ నశించేవి అని భావము.

**వ్యాఖ్యానము :** మానవులు ధరించే నగలు నిజమైన అలంకారాలు కావు. మనిషి అలంకరించుకున్న కేశాలంకరణ, సువాసన పుష్పాలతో చేసే స్నానము మొదలైనవి అలంకారాన్ని యివ్వదు. మనిషి శాస్త్ర చర్యలలో మాట్లాడే పద్ధతి, అతనికి గౌరవాన్ని కల్గిస్తుంది. అతని మాట అతనికి మంచి అలంకారమని, ఆ మాటలే లోకంలో నిలిచిపోతుందని భావము.

**6.** విద్య నెఱుంగని వాఁడు దుర్మ్యుఁడే?

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** మానవులకు విద్య దాచిన ధనం వంటిది. విద్య మనకు రూపాన్ని యిచ్చి, కీర్తిని, సుఖాన్ని కలిగిస్తుంది. విద్య గురువు వలె అన్నీ బోధిస్తుంది. విదేశాలలో చుట్టంవలె సహాయపడుతుంది. విద్యావంతులను రాజులు గౌరవిస్తారు. అలాంటి విద్య లేనివాడు మనిషే కాదు. అని కవి చెప్పు సందర్భం లోనిది.

**భావం :** విద్యరాని వాడు మనిషి కాడు. (వింత పశువు) అని భావం.

**7.** కేసరి జీర్ణ తృణంబుమేయునే ?

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** అభిమానమున్న వాడు తన జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా, ధైర్యంగా నిలబడతాడేగాని, ధైర్యాన్ని కోల్పోయి నీచస్థితికి దిగజారడు. సింహం ఆహారం లేకపోయినా, ముసలితనం వచ్చినా, ఏనుగు కుంభస్థలాన్ని చీల్చి, ఆ మాంసాన్ని తినాలని చూస్తుందేగాని, ఎండు గడ్డితో సరిపెట్టుకోదని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** ఎలాంటి స్థితిలో ఉన్నా సింహం గడ్డి మేయదని భావము.

**8.** ప్రకృతి సిద్ధగుణంబుల సజ్జనాళికిన్.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** ఆపదలు కల్గినపుడు ధైర్యాన్ని కోల్పోకుండా ఉండటం, లెక్కకు మించి సంపద కలిగినపుడు గర్వించక ఓర్పుతో వుండటం, సభలలో వాక్చాతుర్యాన్ని ప్రదర్శించటం, యుద్ధంలో భుజ బలాన్ని చూపటం, కీర్తి యందు అనురక్తి కలిగి వుండటం, విద్య నేర్చు కోవాలనే ఆసక్తి కలిగి వుండటం వంటివి సత్పురుషుల సహజ గుణగణాలని కవి చెప్పిన సందర్భం లోనిది.

**భావం :** ప్రకృతిపరమైన సహజ గుణాలను సజ్జనులు కలిగి వుంటారని భావం.

**9.** తమ కార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** లోకంలో మూడు తరహా వ్యక్తులు వుంటారు. వారిలో ముందుగా ఉత్తములు వీరు తమ పనిని విడిచిపెట్టి ఇతరులకు సాయం చేస్తారు. వీరినే సజ్జనులు అంటారు. మధ్యములు తమ పని తాము చేసుకుంటూ ఇతరుల పనులు చేసిపెడతారు. తమ అవసరాలకోసం ఇతరుల పనులను పాడు చేసే వారు రాక్షసుల లాంటి వారని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** తమపనినైనా విడచిపెట్టి యితరుల పనులు చేసి పెట్టే వారు సజ్జనులని భావము.

---

**10.** ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై (లేదా) పారబ్దార్థము లుజ్జగింపరు. సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** కార్యసాధకులు జీవితంలో వచ్చే కష్ట సుఖాలను ఎలా ధైర్యంగా ఎదుర్కొంటారో కవి తెల్పిన సందర్భంలోనిది.

**భావం :** నీచమానవులు ఏ పనిని ప్రారంభించరు. విఘ్నాలు కలుగుతాయేమో అని ముందుగానే భయపడతారు అని భావము.

ఉత్సాహవంతుడైన వాడు పనిని ప్రారంభించి, విఘ్నాలు కలిగినా మధ్యలో విడిచిపెట్టి వెళ్ళడు అని భావం.

---

**11.** లెక్కకు రానీయఁడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్.

**కవి పరిచయం :** ఈ వాక్యము ఏనుగు లక్ష్మణకవి చే రచింపబడిన 'సుభాషిత రత్నావళి' అను పాఠ్యభాగము లోనిది.

**సందర్భము :** కార్యసాధకుడు సాధించాలనే పట్టుదలతో ఎలాంటి కష్టాన్నైనా ఎదుర్కొంటాడు. తనకు కలుగుతున్న సుఖదుఃఖాలను లెక్క చెయ్యకుండా తాను అనుకున్నది సాధిస్తాడు. అని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** కార్యసాధకుడు తాను చేయాలనుకున్నది ఎలాగైనా పూర్తి చేస్తాడు. ఆ పనివలన వచ్చేసుఖదుఃఖాల గురించి పట్టించుకోడని భావము.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. సుభాషిత త్రిశతిని రచించినది [ c ]

   (a) ఎఱ్ఱన (b) బమ్మెరపోతన

   (c) భర్తృహరి (d) ఏనుగు లక్ష్మణకవి

2. ఉన్నత స్థాయి నుండి క్రింది స్థాయికి చేరిన వారిని ఏమంటారు. [ b ]

   (a) విశిష్టులు (b) భ్రష్టులు

   (c) మర్త్యులు (d) కార్యసాధకులు

3. మానవులకు నిజమైన అలంకారాలు ఏవి. [ a ]

   (a) మాట (b) బంగారు నగలు

   (c) కేశాలంకరణము (d) పూలసుగంధజలస్నానం

4. ఆపదలు కలిగినా ధైర్యంతో, ఉత్సాహంతో పూర్తి చేసే వారు [ d ]

   (a) నీచులు (b) మధ్యములు

   (c) దైత్యులు (d) ప్రజ్ఞావంతులు

5. విదేశాలలో చుట్టంలా సాయపడేది [ b ]

   (a) ధనము (b) విద్య

   (c) బంగారము (d) భూములు

# ఖాళీలను పూరింపుము

1. తెలుగులో ఏనుగు లక్ష్మణకవి సుభాషిత త్రిశతి _________ అనేపేర రచించారు.
2. ఎల్లప్పుడు కెరటాలతో ఉన్న సముద్రాన్ని దాటగలం గాని _________ మనసును మార్చలేము.
3. వివేకులు తమ స్థాయిని మరచి వివేకాన్ని కోల్పోతే _________ అయిపోతారు.
4. _________ కు సమానమైన ధనము ఈ లోకంలో మరొకటి లేదు.
5. _________ తమ పనిలో వస్తున్న సుఖదుఃఖాలను లెక్కచేయరు.

**జవాబులు**

1. సుభాషిత రత్నావళి
2. మూర్ఖుని
3. పతనం
4. విద్యకు
5. కార్యసాధకులు

| UNIT II | ఆధునిక కవిత్వం |
|---|---|
| | 1. స్నేహలతలేఖ - రాయప్రోలు సుబ్బారావు |
| | 2. అంతర్నాదం - దాశరథి |
| | 3. ప్రపంచపదులు - సి. నారాయణరెడ్డి |
| | 4. అల్విదా - కౌముది |

# 1. ఆధునిక కవిత్వం

**- రాయప్రోలు సుబ్బారావు**

**కవిపరిచయం :**

రాయప్రోలు సుబ్బారావుగారు గుంటూరు జిల్లా బాపట్ల తాలుకాలోని "గార్లపాడు" అనే గ్రామంలో జన్మించారు. మేనమామ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారి శిష్యరికంలో సాహిత్య అభిరుచిని పెంచుకొని అవధానాలు చేసే స్థాయికి తన పాండిత్యాన్ని పెంచుకున్నాడు. 1919 సం॥లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి 1942 సం॥ వరకు తమ విలువైన సేవలు అందించారు.

1908 సం॥లో 'లలిత' అనే కావ్యం ద్వారా నవ్యకవితకు నాంది పలికారు. ఆంధ్రావళి, జడకుచ్చులు, తృణకంకణం, స్నేహలత, తెలుగుతోట కన్నెపాటలు మొ॥వి వీరు రచించిన కావ్యాలు.

**బిరుదులు :** 1962 సం॥లో 'మిశ్రమంజరి' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది.
1968 సం॥లో ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సంత్కరించింది.
1977లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు 'కళాప్రపూర్ణ' బిరుదుతో సత్కరించారు.
'నవ్యాంధ్ర సాహిత్యదండి' గా ప్రశంసలను పొందాడు.

**పాఠ్యభాగ ఉద్దేశ్యం :**

బెంగాల్ రాష్ట్రంలో జరిగిన యదార్థ సంఘటనను ఆధారంగా చేసుకొని 1914 సం॥లో రాయప్రోలు సుబ్బారావు గారు "స్నేహలత" అనే కావ్యాన్ని రాశారు. "శాంతినికేతన్"లో చదువుకున్న విద్యార్థిగా ఆ ప్రాంత గాథను సన్నిహితంగా వినడం వల్ల స్నేహలత వ్యధని, బాధని కావ్య రూపంగా ఆవిష్కరించారు. ఆకావ్యం వరకట్న దురాచారాన్ని నిరసిస్తూ రచించారు.

స్నేహలత కలకత్తా నగరంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించింది. ఇంట్లో చాలా గారాబంగా పెరిగింది. చదువు, ఆటపాటల్లో చురుకుగా ఉండేది. స్నేహలత పెరిగి పెళ్ళివయసుకు వచ్చింది. ఇంట్లో పెండ్లి

సంబంధాలు చూడటం ప్రారంభించారు. ఆ రోజుల్లో వరకట్న, సమస్య తీవ్రరూపంలో వుండేది. ఆ సమస్యయే స్నేహలత పెండ్లికి ప్రధాన అడ్డంకిగా మారింది.

చదువు, తెలివితేటలు, అందం అన్నీ ఉన్నా పెళ్ళి సంబంధాలు రాలేదు. అప్పుడు తల్లిదండ్రులు తాము నివసిస్తున్న ఇల్లు అమ్మి వచ్చిన డబ్బుతో అమ్మాయి పెళ్ళి చెయ్యాలనుకున్నారు. ఈ విషయం తెలిసిన స్నేహలత బాధతో దుఃఖించింది. నాన్న సంపాదించే దానిలో రోజూ తిండి గడవటమే కష్టం. అలాంటప్పుడు ఇల్లు కూడా అమ్మితే అమ్మానాన్నలు, అన్నదమ్ముల పరిస్థితి దుర్భరంగా మారుతుంది. నా పెళ్ళి కారణంగా వాళ్ళు ఇన్ని కష్టాలు పడవలసిన అవసరం లేదు. అని ఒ

క ఉత్తరం రాసింది. అందులో వరకట్నం అనే ఈ దురాచారాన్ని నిరసిస్తూ తమ కుటుంబాన్ని రక్షించాలనే ఆవేదనతో విషాదంతో తల్లిదండ్రులను, తోబుట్టువులను స్నేహితులను వదలి వెళుతున్నందుకు తన ఆవేదనను కన్నీటి సిరాగా మార్చి రాసిన లేఖయే స్నేహలత గీతం.

ఈ గీతంలో రాయప్రోలు సుబ్బారావు గారి సంస్కరణాత్మకమైన దృష్టి సౌందర్యాత్మక అంశాలను 'స్నేహలత' కరుణార్ధ్రతను వ్యక్తం చేశారు.

**పాఠ్యభాగ సారాంశము**

స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో సాంఘిక దురాచారాలపట్ల తన నిరసనను తెలియజేస్తూ రాసింది. తండ్రికి లేఖ రాసిన తరువాత తను ఆత్మహత్య చేసుకుంది.

"నాన్నా" నా పెండ్లి కోసం పిత్రార్జితమైన ఇల్లును అమ్మడం నా కిష్టం లేదు. మీరు నన్ను మీ గుండెలపై పెట్టుకొని ఎంతో అల్లారుముద్దుగా పెంచారు. నా సుఖాన్ని కోరుతూ మీ ప్రేమను నాకు పంచి పెట్టారు. ఈ పదిహేను సంవత్సరాలలో మీరు నాకు పంచిన ప్రేమానురాగాలను ఏ రాజుల కుమార్తెలు కూడా పొంది వుండరు. మీరు కాళ్ళు అరిగేలా ఇంటింటికీ తిరిగి విసిగి వేసారి యింటికి వచ్చారు. ఆ రోజు మీ ముఖం నాకు ఇప్పటికీ గుర్తుకు వస్తుంది. మీ కూతురిలా నేను దుర్ముహూర్తంలో జన్మించి వుంటాను.

ఇల్లు అమ్మివేస్తే మీ కష్టాలు ఇంకా పెరుగుతాయి. మీ అప్పుల గురించి కూడా తెలుసు. మీకు కీడును కలిగించిన కుమార్తెను నేను నన్ను కని, చదువు, సంస్కారం నేర్పించినందుకు ప్రాయశ్చిత్తంగా ఆస్తిని మీరు కోల్పోవడం నాకు యిష్టం లేదు. తల్లిదండ్రులను బాధపెట్టే వివాహం స్త్రీలకు అవసరమా చెప్పు. కుల ధర్మాలు గాని, సాంఘీక సాంప్రదాయాలుగాని ఈ విషయాన్ని గ్రహించవా? నాకు పెళ్ళి అవ్వడం లేదు అనే కారణంగా నిన్ను అందరూ నిందించారు. వరుడికోసం నీవుచేసిన ప్రయత్నాలు వ్యర్థమయ్యాయి.

వరదలు వచ్చినపుడు విడిపోయిన తల్లీబిడ్డలను రక్షించి వారి దుఃఖాన్ని పోగొట్టినవారు. విదేశీవస్తువులను బహిష్కరించాలని ప్రమాణం చేసేవారు, ఈ వరకట్నమనే దురాచారాన్ని ఎందుకు వ్యతిరేకించడం లేదు? రాత్రి

నాకు కలలో ఓ గీతం వినిపించింది. ఆ గీతం ఓ మైత్రేయి స్వరంలా, నారదమహర్షి మహతీ నాదంలా, సరస్వతీ వీణావాయిద్యంలా మృదు మధురంగా వుంది. కృష్ణుడి మురళీ గానంలా, తమ్మెద ఝుంకారంలా జయదేవుని అష్టపదుల్లా నా చెవులకు ఆనందాన్ని అందించింది. అప్పుడు ఈ భూమి సముద్రాలలో ఎప్పుడూ కనిపంచని ఓ నూతన కాంతి కనిపించింది. ఆ కాంతిలో కనకదుర్గను దర్శించాను. అమె నన్ను చిరునవ్వుతో ఆహ్వానించింది. దీనంగా ఉన్న అమ్మానాన్నలు గుర్తుకు వచ్చారు. ఇంటికి సందడినిచ్చే చెల్లి తమ్ముడు జ్ఞాపకం వచ్చారు. మీ కష్టాలు పోగొట్టడానికి భవాని దేవితో వస్తాను. రేపు ఉదయానికి దేవుడి సన్నిధి చేరుకుంటాను. నేను చనిపోయిన తరువాత నా బూడిదపై కన్నీరు ఒలుకుతుంది. కాని పిత్రార్జితమైన మీ ఆస్తి, నా కన్యత్వం నిలుస్తాయి. నేను నిప్పులో దూకి, నీటిలో మునిగి, విషాన్ని మ్రింగి మరణిద్దామని అనుకున్నాను. ఇంక నేను వెళుతున్నాను. మీ కన్నబిడ్డ కడసారి వందనాన్ని స్వీకరించండి. తల్లి ఒడి లాంటి ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా నిద్రిస్తాను. మీరు నా కోసం వస్తున్నప్పుడు నా సోదరీ సోదరులు ప్రేమతో పంచే కన్నీటి మాలలను తీసుకురండి. నేను ఎదురు చేస్తూంటాను.

వరకట్న మచ్చుపడకుండా ఈ దక్షిణాన్ని ఈ లోకము లోని వరకట్న దురాచారాన్ని కూడా కాల్చివేస్తే బాగుంటుంది అని ఆశిస్తున్నాను. అని కన్నీటి హృదయ వేదనతో లేఖను ముగించింది.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**Q1. స్నేహలత తన తండ్రికి రాసిన లేఖ సారాంశాన్ని వివరించండి?లేదా వరకట్న దురాచారంపై 'స్నేహలత' ఆవేదనను తెల్పండి.**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశాము

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. రాయప్రోలు వారి రచనా వైదుష్యాలను వివరించండి?**

**జవాబు:**

రాయప్రోలు సుబ్బారావుగారు 1908 సం॥లో లలిత అనే కావ్యం ద్వారా నవ్యకవితకు నాంది పల్కినాడు. ఈయన సాహిత్యపరంగా ఆంధ్రావళి జడకుచ్చులు, తృణకంకణం, కష్టకముల, స్నేహలత, తెలుగుతోట, వనమాల, మిశ్రమంజరి, కన్నెపాటలు రూపనవనీతం అనేవి వీరి కావ్యాలు, రమ్యాలోకం, మాధురీ దర్శనం అనే లక్షణ గ్రంధాలు కూడా వీరు రచించారు. ఇది సరికాదు. తెలుగు నవ్యకవిత్వ ఆరంభకుడిగా రాయప్రోలు సుబ్బారావు

గారిది ప్రత్యేక స్థానం. కావ్య ప్రారంభంలో ఇష్టదేవతను స్తుతించే సంప్రదాయాన్ని వదలి,ఆదికవి అయిన వాల్మీకిని (తలచుకుంటూ) స్మరించుకుంటూ నవ్య సంప్రదాయానికి నాంది పలికారు. అమలిన శృంగార తత్త్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి నూతనమైన ఆలోచనలను రేకెత్తించాడు. అమలిన శృంగారాన్ని తెలుగులో మొదట ప్రవేశపెట్టిన రాయప్రోలు సుబ్బారావు గారిని ఆధునిక కవితా యుగకర్తగా భావిస్తారు. "ఏదేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అంటూ రచించిన గీతం దేశభక్తి ప్రేరకంగా పని చేసేది.

**2. స్నేహలత కావ్య ఆవిర్భావానికి కారణా లేవి?**

**జవాబు:**

బెంగాల్ రాష్ట్రంలో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ కావ్యాన్ని రాశారు. 'శాంతినికేతన్'లో ఆయన చదువుకునే సమయంలో ఆప్రాంత గాథను సన్నితంగా వినడం వల్ల ఓ కన్నెపిల్ల వ్యధని, బాధని కావ్యరూపంగా ఆవిష్కరించారు. ఆ కావ్యం వరకట్న దురాచారాన్ని నిరసిస్తూ రచింపబడింది. ఆ కావ్యమే 'స్నేహలత' ఈ గీతంలో రాయప్రోలు వారి సంస్కరణాత్మకమైన దృష్టి, సౌందర్యాత్మకమైన అంశాలు 'స్నేహలత'లో వ్యక్తం చేశారు.

**3. స్నేహలత లేఖలో తన అభిప్రాయాలను తండ్రికి ఏ విధంగా తెలిపింది?**

**జవాబు:**

స్నేహలత ఆత్మహత్యకు ముందు తన తండ్రికి ఓ లేఖ రాసింది. స్నేహలత తన పెండ్లికి తన తండ్రి తాతలనాటి యింటిని అమ్మడం తనకు ఇష్టం లేదని రాసింది. పదిహేనేళ్ళుగా తనను ఎంతో ప్రేమతో, అల్లారు ముద్దుగా చూసుకున్న మీరు, పెళ్ళిసంబంధాలకై కాళ్ళు అరిగేలా ఇంటింటికి తిరిగి, విసిగి వేసారి ఇంటికి చేరారు. తన పెళ్ళికోసం ఇంటిని అమ్మేస్తే వారి కష్టాలు ఇంకా పెరుగుతాయి. తనకు పెళ్ళి చేయలేక పోతున్నాడని తండ్రిని అందరూ నిందించారు. వరదలు వచ్చినపుడు విడిపోయిన తల్లిబిడ్డలను ఒక చోటికి చేర్చిన సంక్షేమ సంఘాలు, వరకట్నమనే దురాచారానికి బలైపోతున్న తన వంటి పెండ్లి కావలసిన కన్నె పిల్లలను గూర్చి ఆలోచించి చర్యలు తసుకోదు ఎందుకని....? అని తన బాధను లేఖారూపంగా తెలియజేసింది.

## సందర్భసహిత వాక్యాలు

**1.** నాదు పెండ్లి కొఱకీ (లేదా)

చేయగా రాదు నీవిట్లు

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** వరకట్నం యిచ్చి పెండ్లి చేసుకోవడం యిష్టం లేని స్నేహలత, తను ఆత్మహత్య చేసుకునే ముందు తన తండ్రికి లేఖ రాసిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి లేఖరాస్తూ " నా పెండ్లి కోసం ఎప్పటి నుండో మీ పిత్రార్జితంగా వున్న ఇల్లు అమ్మడానికి వీలులేదు. మీరు చేస్తున్న ఈ పని నాకు చాలా కష్టంగా వుంది. ఇల్లు అమ్మవద్దని చెప్పింది.

**2.** దుర్ముహూర్తాన బుట్టిన దుహిత యాత్మ (లేదా)

కలల గూడ నా సౌఖ్యమే కలవరించి

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** స్నేహలత తన తండ్రికి లేఖను రాస్తూ, ఆయన తనను ఎంత గారాబంగా పెంచాడో తెలుపుతున్న సందర్భం లోనిది.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో నాన్న! నేను దుర్మూహూర్తంలో జన్మించిన కూతురిని మీరు నా పట్ల చూపించిన ప్రేమ చాలా గొప్పది. నన్ను మీ గుండెలపై అల్లారుముద్దుగా పెంచారు. కలలో కూడా నా సుఖం కోసం పరితపించి మీ ప్రేమను అంతా నాకు ధారపోశారు. అని తండ్రికి తన కూతురిపై గల ప్రేమ, అభిమానాన్ని తెలిపింది.

**3.** నగదు పెరిగితి నీ పదునయిదు నేండ్లు (లేదా)

అనుభవింపరు నేను పొందిన సుఖమ్ము

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** స్నేహలత తన తండ్రికి లేఖను రాస్తూ, తండ్రి తనను ఎంత గారాబంగా పెంచాడో తెల్పుతున్న సందర్భంలోనిది ఈ వాక్యము.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో, నాన్న! నేను పదిహేను సంవత్సరాలు సంతోషంగా పెరిగాను. మీ పెంపకంలో నేను పొందిన సుఖాలు రాజకుమార్తెలు కూడా పొంది ఉండరు అని తన తల్లి దండ్రులు తనకు ఎంతటి ప్రేమను పంచారో గుర్తు చేసుకుంది.

**4.** నన్ను గన్న దోషమునకు (లేదా)

జ్ఞానవతిని చేసిన పాపకర్మమునకు

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో తన పెండ్లికోసం తండ్రి పడుతున్న బాధను గుర్తు చేసుకునే సందర్భంలోనిది ఈ వాక్యం.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో నాన్నా! నన్ను కన్న పాపానికి మీరు నన్ను చదివించి విద్యావంతురాలిని చేసినందుకు ప్రాయశ్చితంగా మీ ఇంటిని దూరం చేసుకొని మరింత కష్టాలు పడవద్దు అని బాధపడింది.

---

**5.** ఎంత సాంఘిక నింద వహించి తీవు.

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** స్నేహలత తన తండ్రికి లేఖరాస్తూ నాన్నా! మీరు వరుని కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలన్నీ వ్యర్థములైనాయి. అని బాధపడే సందర్భంలోనిది.

**భావము :** కన్నకూతురి పెండ్లి చెయ్యలేక పోతున్నాడు అని సమాజం నిన్ను అన్న మాటలను భరించావు కదా నాన్నా! అనిభావం.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో నా పెండ్లి ఆలస్యమౌతున్నందుకు సమాజం మిమ్మల్ని అసమర్థ తండ్రిగా నిందించింది. నా పెండ్లి కోసం చేసిన ఎన్నో ప్రయత్నాలు చేశారు. అవి వ్యర్థమైనాయి.

---

**6.** ఆలకించితి తండ్రి! నేనా సుగీతి (లేదా)

మురళిపాటవలె నొకింత ముద్దుగొలిపె

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో తనకు ఓకలవచ్చిందని, ఆ కలలో జరిగిన విషయాన్ని తండ్రికి వివరించిన సందర్భంలోనిది.

**భావము :** నేను ఆ పాటను విన్నాను నాన్నా అని భావం. నాన్న! ఆ పాట మురళీగానం వలె విన్పించింది అని భావము.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో నాన్నా! నాకు నిన్న రాత్రి కల వచ్చింది. నారద మహర్షి మహతి గానమునూ, సరస్వతీ వీణానాదంలా, మురళీ గానము వలె నాకు ఆ పాట వినిపించింది.

---

**7.** శ్రీ భవానీ సదనమునకు "రమ్ము రమ్ము సత్వర" మనుచున్.

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో నాకు ఒక కల వచ్చింది. ఆ కలలో జరిగిన విషయాన్ని తండ్రికి వివరించిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావము :** భవాని దేవి నన్ను తనవద్దకు త్వరగా రమ్మని పిలిచిందని భావము.

**వివరణ :** స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో తనకు కల వచ్చిందని, తనకు ఆ కలలో కాంతి మధ్య కనకదుర్గాదేవి కనిపించింది. వాత్సల్యమైన ప్రేమతో తనను ఇంటికి రమ్మనమని ఆహ్వానించిందని తండ్రికి తెలిపింది.

---

**8.** కన్నబిడ్డయిచ్చుకడసారి యీ వంద
నంబు నీశ్వరార్పణంబటించు

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** ఈ వాక్యము స్నేహలత తన తండ్రికి రాసిన లేఖలో తాను అగ్నిలో ప్రవేశించి ఆత్మహత్య చేసుకుంటాననియు, ఒక కూతురుగా తాను వారికి చేసే కడసారి వందాలని తెలిపిన సందర్భం లోనిది.

**భావము :** మీ కన్న కూతురు మీకు కడసారి చేస్తున్న వందనాలు ఇవి అని భావం.

**వివరణ :** తాను అగ్నిలో పడి మరణిస్తున్నానని, తల్లిదండ్రులకు తాను చేస్తున్న కడసారి వందనాలు అని, తల్లి గర్భంలో ప్రశాంతంగా ఉన్నట్లు, భవానీ మాత ప్రకృతి ఒడిలో లీనము అవుతానని తన తండ్రికి తన బాధను తెలిపింది.

**9.** ఈ దక్షిణాగ్ని కలుషితా చారములు కాల్చి వెలుగుగాక

**కవి పరిచయం :** ఈ వాక్యము రాయప్రోలు సుబ్బారావు గారిచే రచింపబడిన 'స్నేహలతలేఖ' అను (కావ్యము) గీతము నుండి గ్రహింపబడినది.

**సందర్భము :** ఈ వాక్యం స్నేహలత తన తండ్రికి రాసిన లేఖ ముగింపులో ఈ సమాజానికి వరకట్న దురాచారము నశించాలి అని సందేశమిచ్చిన సందర్భంలోనిది.

**భావము :** ఈ దక్షిణాగ్ని కలుషితమైన దురాచారమును కాల్చి నాశనం చేసి వెలగాలని భావం

**వివరణ :** తాను అగ్నిలో పడి మరణిస్తున్నానని ఈ నీచమైన వరకట్న కలంకము తనకు అంటకుండా తన కన్యాత్వాన్ని కాపాడిన దక్షిణాన్ని ఈ దేశంలో కలుషితమైన ఈ వరకట్న దురాచారాన్ని అగ్నిదేవుడు కాల్చి వేయాలని కోరుకుంటున్నాను. అలా ఒక మహాశయం కోసం తాను ప్రాణాలను అర్పించినట్లు స్నేహలత తండ్రికి లేఖలో తెలిపింది.

# 2. అంతర్నాదము

**- దాశరథి కృష్ణమాచార్యులు**

**కవిపరిచయం :**

దాశరథి కృష్ణమాచార్యులు 1925 సం॥ వరంగల్లు జిల్లాలోని చిన్న గూడూరులో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు వెంకటమ్మ, వెంకటాచార్యులు పండిత వంశంలో జన్మించిన దాశరథి గారు కౌమార దశ అంటే 15 సం॥రాల ప్రాయం నుండే కవిత్వం రాయడం ప్రారంభించి, పాండిత్యాన్ని సంపాదించారు.'నిజాం' నవాబు ప్రజలపై జరిపే దౌర్జన్యాలకు, సమకాలీన నియంతృత్వ పాలకులపై ప్రజా పోరాటాలకు సారధ్యం వహించిన ఉద్యమ సాహిత్య యోధుడు దాశరథి. " నా తెలంగాణ కోటి రతనాల వీణ" అంటూ తెలంగాణకు ఉద్యమ స్ఫూర్తిని కలిగించే నినాదాన్ని అందించాడు.

ఈయన అగ్నిధార, రుద్రవీణ,మహాంద్రోదయం, పునర్నవం కవితా పుష్పకం, తిమిరంతో సమరం, అమృతాభిషేకం, ఆలోచనాలోచనలు మొదలైన కవితా సంపుటాలను రచించారు. 'కవితాపుష్పకం' అనే రచనకు సాహిత్య అకాడమీ అవార్డు "తిమిరంతో సమరం" అనే రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 'గాలిబ్' గీతాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తమ అనువాద గ్రంధపురస్కారం లభించాయి. కవి సింహ, అభ్యుదయ కవి చక్రవర్తి అనేవి ఈయన బిరుదాలు ఈయన సంస్కృతము, తెలుగు, ఆంగ్ల భాషలలో పండితుడు 1977వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆస్థానకవిగా పనిచేశారు.

## పాఠ్యభాగ సందర్భం (లేదా) ఉద్దేశ్యం :

ఆయుధానికి లేని శక్తి కవి కలానికి వుంది. కవి రాసిన కవిత్వం ప్రజలలో చైతన్యం రగిలిస్తుంది. వారి ఆలోచనలను మేల్కొపుతుంది. కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావచ్చు అని సంపూర్ణంగా భావించి, అక్షరానికి ఆయుధశక్తిని అందించి పీడిత ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించాలి అని ఈ పాఠ్యభాగాన్ని రచించారు.

**పాఠ్యభాగ సారాంశము**

ఈ భూమి మీద నా పాటలు ఎంత దూరం ప్రయాణిస్తాయో, అంతదూరం భూమిపైన నిప్పు రగుల్కుంటుంది. నిప్పు అంటే ఆలోచనాగ్ని అనే చైతన్యం. నిప్పులు పోసి నేను హేమంతమనే భామను గాంధర్వ వివాహం

చేసుకుంటాను. ఎర్రని రక్తాన్ని నేరుగా చిలకరించి సూర్య గోళంలోని వేడిని చల్లబరుస్తాను. వీణ తీగల అంచుల మీద కత్తితో గానం చేస్తాను. రస గంగను భూమి నుండి స్వర్గానికి పంపించి పీడిత ప్రజల ఆవేదనను వారి వ్యతిరేకుల (భూస్వాముల, దౌర్జన్యపరుల)కు వినిపిస్తాను.

తీతువు పిట్టలామారి శత్రువుల ఇంటి ముందు అమంగళకరమైన ధ్వనులు చేస్తాను. కోకిల గొంతుతో వసంతాన్ని ఆహ్వానించి, వర్షాకాలం ఉరుములతో శబ్దం చేస్తాను. ఆకాశంలోని చుక్కలను ఆదరించి అభాగ్యుల ఆకలి తీర్చి వారి జీవితాలలో వెలుగు నింపుతాను.

భూమి అనే బొంగరముతో సూర్యుని మీద తిరుగుబాటు చేస్తాను. రాత్రి నల్లదనాన్ని శిరమును అంటే ఆకు రాలుకాలంను, ఆకలి బాధలను, వేదనాభరిత జీవి ఈ బికారి బ్రతుకులను ఇంకా ఎంత కాలం భరించాలి? అంటూ కవి తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

ఈ ప్రపంచంలో మనుష్యులు అంతా గదులు గదులుగా విడిపోయారు. అందరి జీవితాలు చితికిపోయి ఉన్నాయి. జీవితపు విలువలు పూర్తిగా నశించాయి. స్వార్థపూరిత ఈ ప్రపంచంలో విప్లవాగ్ని అనే తుఫాను సృష్టించి అంతా నాశనం చేస్తాను. విషాన్ని వడబోసి అమృతాన్ని త్రాగుతాను. యువతీయువకుల చెక్కిళ్ళపై లేత కిరణాలతో రంగరిస్తాను. మానవుల నెత్తురు త్రాగే రాక్షసులుంటారు. వారిని అంతమొందించటానికి రాముడుగా లేదా కృష్ణుడిగా అవతరించి వెలుగు చీకట్ల మధ్య తప్పించుకుంటూ యుద్ధం చేస్తాను. కోట్ల మంది ప్రజలను చంపే మృత్యుదేవతకు భర్తగా మారి పిల్లలను రక్షిస్తాను. నేను గాలి వానకు, వరద ముప్పుకు, ఆకలికి, కన్నీళ్ళకు భయపడే వాడిని కాదు అంటూ పీడిత ప్రజలను రక్షించటానికి నేనెప్పుడూ ముందుంటానని దాశరథి తన ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## వ్యాసరూప ప్రశ్న – సమాధానాలు

**Q1. 'అంతర్నాదము' కవితలో దాశరథి కృష్ణమాచార్యులు తెలిపిన పరమార్థాన్ని వివరించండి?**

**(లేదా)**

**దాశరథి "అంతర్నాదము" లో ప్రకటించిన ఆత్మ విశ్వాసాన్ని తెలియజేయండి?**

**జవాబు:**

దాశరథి గారు రచించిన 'అగ్నిధార' అనే కవిత సంకలనంలోని అంతర్నాదం అనే పాఠ్యాంశంలో కవి పీడిత ప్రజల కోసం వారి పక్షాన నిలబడి వారి కోసం తాను చేసే పోరాటం ఎలా ఉంటుందో ఈ కవితలో వ్యక్తపరిచారు.

**నా పాటలకు ఉన్న శక్తి :** సారాంశం 1వ పేరా మొత్తం

**అమంగళమైన ధ్వనులు :** సారాంశంలోని 2వ పేరా మరియు

ఈ వాక్యములో శత్రువులకు అశుభం కల్గించేలా ప్రవర్తిస్తానని , నా గొంతులో కోకిలగాని మాధుర్యాన్ని నింపి వసంత సౌందర్యం వెల్లివిరిసేలా చేస్తాను. ఉరుము వంటి ధ్వనులు చేస్తూ శత్రువులకి భయం

కలిగించేలా చేస్తాను. ఆకలితో బాధపడేవారి జీవితాలకి ఆనందమనే వెలుగును నింపుతాను అని భరోసా ఇచ్చాడు.

**తిరుగుబాటు :** సారాంశం 2వ పేరా,

**స్వార్థప్రపంచం :** ప్రస్తుతం ప్రపంచంలోనే మనుష్యులు గదులు గదులుగా విడిపోయి, బ్రతుకుతున్నారు. వారి జీవితాలు నలిగి చితికి పోయి ఉన్నవి. సమాజంలో మానవత్వపు విలువ పూర్తిగా నశించాయి. ప్రపంచం అంతా స్వార్థంతో నిండి పోయిందని దాశరథి గారు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ప్రపంచం తిరిగి మామూలు స్థితికి రావడం కోసం అగ్ని అనే తుఫాను లేపి, ఇప్పుడున్న ప్రపంచాన్ని నాశనం చేసి, సరికొత్త లోకాన్ని సృష్టిస్తాను. అని కవి తన ఆశాభావాన్ని తెలియజేశాడు.

**విషాన్ని తొలగిస్తాను :** ఈ లోకంలో ఉన్న విషాన్ని కుళ్ళుకుతంత్రాలను తొలగిస్తాను. హాలాహలాన్ని అంటే విషాన్ని వడబోసి అమృతాన్ని తాగి, యువతీ యువకుల చెక్కిళ్ళపై ఉదయ కిరణాలతో వారికి నూతన భవిష్యత్తును అందిస్తూ అందరికీ అమృతాన్ని పంచుతాను.

సారాంశంలో చివరి పేరా.

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. అంతర్నాదంలో కవి పీడిత ప్రజలకు ఏ విధంగా ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని భావించాడు?**

**జవాబు:**

ఆయుధానికి లేని శక్తి కవికలానికి వుంది. కవి రాసిన కవిత్వం ప్రజలలో చైతన్యం రగిలిస్తుంది. వారి ఆలోచనలను మేల్కొలుపుతుంది. కవిత్వం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకు రావచ్చని సంపూర్ణంగా అర్థం చేసుకొని, పీడిత ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించే ప్రయత్నం చేస్తాను అన్నాడు కవి. వీణ తీగల అంచుల మీద కత్తితో గానం చేస్తానన్నాడు కవి. ఈ భూమి మీద కవి పాటలు ఎంత దూరం ప్రయాణిస్తాయో చూసి, ఆ రసగంగను భూమి (కిందివారి) నుండి స్వర్గానికి (పెత్తందార్లకు) పంపించి పీడిత ప్రజల ఆవేదనను వారి వ్యతిరేకులకు అంటే భూస్వాములకు, దౌర్జన్యపరులకు వినిపిస్తానన్నాడు కవి. తీతువు పిట్టలా మారి శత్రువుల ఇంటి ముందు అమంగళకరమైన ధ్వనులు చేస్తూ ఆకాశంలోని చుక్కలను ఆదరించి, అభాగ్యుల జీవితాలలో వెలుగు నింపుతాను అన్నాడు కవి.

## సందర్భసహిత వాక్యాలు

**1.** భూగోళమ్మున అగ్గి పెట్టెదను.

**కవి పరిచయం :** ఈ వాక్యము దాశరథి కృష్ణమాచార్యుల గారిచే రచింపబడిన 'అగ్నిధార' అను కవితా సంపుటిలోని "అంతర్నాదము" అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** ఈ వాక్యమును దాశరథి గారు రచించిన అంతర్నాదమును కావ్య ఖండికను గూర్చి ప్రస్తావిస్తూ తన గీతాల యొక్క ప్రభావాన్ని గురించి చెబుతున్న సందర్భంలోనిది.

**భావము :** ఈ భూగోళము మీద నిప్పులు వెలిగిస్తాను అని భావము.

**వివరణ :** నా పాటలు ఈ భూమి మీద ఎంత దూరం ప్రయాణం చేస్తాయో, అంతదూరం వరకు నేను ఈ భూగోళం మీద నిప్పు (ఆలోచనాగ్ని)ను రగిలిస్తానని కవి మాటలలోని అర్థం. ఈ పాటలు ఎంతదూరం వరకు వ్యాపిస్తాయో, ఆ పరిధిలోని ప్రజలు జాగృతులై చైతన్యముతో అన్యాయాలపైన తిరగబడతారని భావం.

---

**2.** నా కరవాల ధారతో గానము నాలపించెద.

**కవి పరిచయం :** ఈ వాక్యము దాశరథి కృష్ణమాచార్యుల గారిచే రచింపబడిన 'అగ్నిధార' అను కవితా సంపుటిలోని "అంతర్నాదము" అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము భూమి మీద చైతన్యమనే నిప్పును రగిలిస్తాను. సూర్యగోళాన్ని ఎర్రని నెత్తురును నీటిలా చల్లి చల్లబరుస్తాను అని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావము :** కత్తి పదునుతో వీణతీగలను మీటి పాటలు పాడుతాను అని భావము.

**వివరణ :** వీణ తీగలు సున్నితమైనవి. అలాంటి సున్నితమైన తీగలపైన కత్తి అంచును మీటుతూ పాటలు పాడుతాను. అని ఒక అర్థం. మరో అర్థంలో ప్రజలను పీడించే దుర్మార్గుల సున్నితమైన మెడ నరాలను మీటుతూ వారి కంఠాలను తెగకోసి వారు అంతమైన తరువాత విప్లవగీతాలు ఆలపిస్తాను అనే నిగూఢమైన అర్థం మరొకటి.

---

**3.** అమంగళ ధ్వనుల్ చేతును.

**కవి పరిచయం :** ఈ వాక్యము దాశరథి కృష్ణమాచార్యుల గారిచే రచింపబడిన 'అగ్నిధార' అను కవితా సంపుటిలోని "అంతర్నాదము" అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము వీణ యొక్క తీగలపై కత్తి అంచును మీటుతూ గానం చేస్తాను. నా గానంలో నుంచి పుట్టిన రసగంగను స్వర్గానికి పంపుతాను. ప్రజలను పీడించేవారి ఇంటికి వెళ్ళి అమంగళ ధ్వనులు చేస్తాను అని చెప్పిన సందర్భంలోనిది.

**భావము :** అమంగళకరమైన శబ్దాలు చేస్తాను అని భావము.

**వివరణ :** పీడిత ప్రజల ఆవేదనను దౌర్జన్య పరులకు వినిపిస్తాను. తీతువు పిట్టగా మారి దోపిడీదారుల యింటికి వెళ్ళి అమంగళకరమైన ధ్వనులు చేస్తాను. దౌర్జన్యపరులైన వ్యక్తులకు అశుభం కలిగి వారంతే నశించాలని, పేదవారికి శాశ్వతమైన శాంతి లభించాలని భావం.

---

**4.** ఈ బికారిబ్రతుకు లెన్ని నాళ్ళు.

**కవి పరిచయం :** ఈ వాక్యము దాశరథి కృష్ణమాచార్యుల గారిచే రచింపబడిన 'అగ్నిధార' అను కవితా సంపుటిలోని "అంతర్నాదము" అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ప్రజల బాగుకోసం నేను ఎవరి మీద అయినా తిరుగుబాటు చేస్తాను. ఇంకా ఎన్నాళ్ళీ బాధలు భరిస్తారు. ఈ బికారి బ్రతుకు ఎందుకు బ్రతకాలి అని ప్రశ్నించిన సందర్భం లోనిది.

**భావము :** ఇలా బికారిలా ఎన్ని రోజులు బ్రతకాలి అని భావము.

**వివరణ :** స్మశానపరమైన రాత్రులను, వెలుగులేని చీకటి బ్రతుకులను శిశిరములో మోడు వారిన చెట్టులా పేదవారు ఎన్నాళ్ళు ఈ ఆకలి బాధతో వేదనా భరితమైన బ్రతుకును గడపాలి? ప్రజల జీవితాలు మారాలని అందుకు అందరూ తమ వంతు ప్రయత్నం చేయాలనే సందేశాన్ని కవి మనకు అందించాడు.

---

**5.** హాలాహలమును వడబోసి అమృతాధార తేర్చి త్రాగి త్రేన్చెద.

**కవి పరిచయం :** ఈ వాక్యము దాశరథి కృష్ణమాచార్యుల గారిచే రచింపబడిన 'అగ్నిధార' అను కవితా సంపుటిలోని "అంతర్నాదము" అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** ఈ వాక్యం ఈ లోకంలో ప్రజలు చాలా బాధలు అనుభవించారు. ఇంక వారి బాధలు ఈ లోకంలో ఉండకూడదని లోకం తీరుకు కవి బాధపడిన సందర్భంలోనిది.

**భావము :** విషాన్ని వడబోసి అమృతాన్ని త్రాగుతాను అని భారము.

**వివరణ :** ఈ రోజు ప్రపంచమంతా స్వార్థం ఆవహించింది. ఆకారణం చేత సాధారణం ప్రజల లోకంలో జీవించడం కష్టంగా మారింది. సమాజంలో నెల కొన్న ఈ పరిస్థితిని రూపుమాపటానికి విషాగ్ని అనే 'తుఫాను'ను సృష్టించి లోకంలోని చెడును అంతా నాశనం చేస్తాను. విషాన్ని వడబోసి, అమృతాన్ని త్రాగి యువతీ యువకుల తలరాతను మారుస్తాను అని కవి తన ఆశను వ్యక్తం చేశాడు.

---

**6.** రామ కృష్ణావతార ధారణము సేతు.

**కవి పరిచయం :** ఈ వాక్యము దాశరథి కృష్ణమాచార్యుల గారిచే రచింపబడిన 'అగ్నిధార' అను కవితా సంపుటిలోని "అంతర్నాదము" అను పాఠ్యాంశము లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము కవి లోకానికి అమృతాన్ని అందిస్తాను. మానవుల నెత్తురు త్రాగే రాక్షసులను అంతం చేయడానికి రాముడిగా లేదా కృష్ణుడిగా అవతరిస్తాను అని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావము :** ప్రజలను పీడించే రాక్షసగుణం గలవారిని నేను రాముని అవతారంగానో, కృష్ణుడి అవతారంగానో సంహరిస్తాను.

**వివరణ :** లోకంలో కొందరు మానవుల నెత్తురు త్రాగే మానవులు ఉన్నారు. ఇతరుల్ని పీడించాలనే రాక్షస గుణం గలవారిని అంతం చేయడానికి రామ, కృష్ణావతారాలుగా జన్మించి విష్ణువు ఏ విధంగా దుష్టులను శిక్షించాడో నేను అలా ప్రజలను హింసించే దుర్మార్గులను అంతము చేస్తాను. అని కవి తెలియజేశాడు.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. దాశరథి రచించిన నాటిక పేరును తెల్పుము [ d ]

   (a) పునర్నవం (b) కవితాపుష్పకం

   (c) గాలిబ్ (d) నవమి

2. సినిమాలకు ఆణిముత్యాల లాంటి పాటలు అందించినవారు. [ c ]

   (a) రాయప్రోలు (b) మొల్ల

   (c) దాశరథి (d) పోతన

3. దాశరథిగారు ఏ వయసులో కవిత్వం రాయడం ప్రారంభించారు. [ a ]

   (a) 15 సం॥లు (b) 10 సం॥లు

   (c) 18 సం॥లు (d) 11 సం॥లు

4. మానవుల నెత్తురు త్రాగే రాక్షసులను అంతం చేయటానికి కవి ఏరూపాన అవతరిస్తా నన్నాడు [ b ]

   (a) భీమార్జునులులా (b) రామకృష్ణులలా

   (c) హరిహరులులా (d) కాళిక దుర్గలుగా

5. తీతువు పిట్టలా మారి కవి శత్రువుల యింటి ముందు ఏమి చేస్తానన్నాడు [ c ]

   (a) గెంతుతానన్నాడు (b) శివతాండవం

   (c) అమంగళకరధ్వనులు (d) భరతనాట్యం

# ఖాళీలను పూరింపుము

1. అంతర్నాదమను పాఠ్యాంశమును _________ అను కావ్యఖండిక నుండి గ్రహింపబడినది.
2. దాశరథికి _________ అనే రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులభించింది.
3. ‘ నా తెలంగాణ కోటి రతనాల వీణ’ అనే నినాదాన్ని అందించినవారు _________
4. _________ లేని శక్తి కవి కలానికి వుంది.
5. హాలాహలాన్ని వడబోసి _________ ని త్రాగు తానన్నాడు కవి.

## జవాబులు

1. అగ్నిధార
2. తిమిరంతో సమరం
3. దాశరథి
4. ఆయుధానికి
5. అమృతాన్ని

# లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. నిజాం నవాబు, వాని సమకాలీన నియంతృత్వ పాలకులపై పోరాటానికి సారథ్యం వహించవాడు?**

**జవాబు:**

దాశరథి కృష్ణమాచార్యులు

---

**2. దాశరథిగారు ఏ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆస్థానకవిగా పనిచేశాడు.**

**జవాబు:**

1977వ సం॥రంలో

---

**3. దాశరథి కృష్ణమాచార్య బిరుదములు ఏవి?**

**జవాబు:**

కవి సింహ, అభ్యుదయ కవి చక్రవర్తి

---

**4. కవి ఎవరిని వివాహమాడాడు?**

**జవాబు:**

హేమంతమనే భామను

---

**5. కవి నిజామును ఏమని నిలదీశాడు?**

**జవాబు:**

"ముసలి నక్కకు రాజరికం దక్కునే" అని

# 3. ప్రపంచపదులు

- డా॥ సి. నారాయణ రెడ్డి

## కవిపరిచయం :

డా॥ సింగిరెడ్డి నారాయణరెడ్డి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకాలోని హనుమాజీపేట అనే గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు బుచ్చమ్మ, మలారెడ్డి . ఈయన చిన్నప్పుడు విన్న హరికథలు, జానపదాలు, జంగం కథల స్ఫూర్తితో సాహితీ వేత్తగా ఎదిగారు. పద్యకవితలు, గేయకావ్యాలు, సంగీత నృత్య రూపకాలే కాక గజళ్ళు మొ॥ వాటిని తనదైన శైలిలో బహుముఖ ప్రజ్ఞను చాటి చెప్పేలా రచనలు చేశారు.

నాగార్జున సాగరం, కర్పూరవసంతరాయలు, విశ్వనాథనాయకుడు విశ్వంభర, మట్టి మనిషి, మంటలూ, మానవుడూ, మధ్యతరగతి మందహాసం నడకనాతల్లి, మొదలైన రచనలు చేశారు. ఆధునికాంధ్ర కవిత్వం – సంప్రదాయాలూ, ప్రయోగాలు, వీరి ప్రామాణికమైన విమర్శనా గ్రంథంలా గుర్తింపు పొందింది.

'విశ్వంభర' కావ్యానికి 1988 సంవత్సరంలో ప్రతిష్ఠాత్మకమైన “జ్ఞానపీఠ పురస్కారం లభించింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, సోవియట్ లాండ్ నెహ్రూ పురస్కారం భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలు. అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారుగా, సాంస్కృతిక మండలి అద్యక్షులుగా అధికార భాషా సంఘ అధ్యక్షులుగా, సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, రాజ్యసభ సభ్యులుగా ఉన్నతమైన బాధ్యతలు నిర్వహించాడు. అనేక చలన చిత్రాలకు అద్భుతమైన గీతాలు రాశారు.

## పాఠ్యభాగ ఉద్దేశ్యం (లేదా) సందర్భం

ప్రపంచ పదులులోని పద్యాలు ముక్తకాల రూపంలో సాగిపోయే కవితా ప్రక్రియ ఈ పద్యాలు నిర్దిష్ట గేయ గతితో మాత్రా చంధస్సులో ఐదు పాదాలుగా సాగే వైవిధ్యమైన రచన. ముక్తకాలు అంటే ఒక పద్యంతో మరో పద్యానికి సంబంధం లేకుండా ప్రత్యేకమైన భావాన్ని వ్యక్తం చేసే పద్యాలను “ముక్తకాలు” అంటారు.

ఈ పద్యాలలో సినారె గారు లోక రీతిని, మానవ ప్రవర్తనను చక్కని ఉపమానాలతో ఆవిష్కరించారు. ఈ గేయాలు మనిషిలోని దైన్యం పోయి నూతన ఉత్తేజం కలుగుతుంది. పిరికి తనాన్ని వదలి ధైర్యంగా అడుగులు

ముందుకు వేసే సంకల్ప బలాన్నే అందిస్తాయి. ప్రతికూల (వ్యతిరేక) పరిస్థితుల మధ్య మనలో ఆశావహ దృక్పథం, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి.

సినారె గారి విశిష్ట తాత్త్విక భావనల సమాహారమే 'ప్ర'పంచ పదులు సంపుటి ప్రస్తుత పాఠ్యాంశము ప్రపంచ పదులు అనే గ్రంథంలోని గేయాలు.

**పాఠ్యభాగ సారాంశము**

ఈ బ్రహ్మాండము యొక్క రహస్యం అంతా ఒక చిన్న అణువులో దాగి వుంది. ఆకాశం లోతు తెలుసుకోవాలంటే నీటి చుక్కను. రత్నం విలువ తెలుసుకోవాలంటే రాతి ముక్కను దర్శించు. మౌన శిల్పము చూడాలనుకుంటే మంచు గడ్డను, కలుసుకో, మనిషి మూలం తెలుసుకోవాలంటే మట్టి ముద్దను అడుగు. నీ జీవన గమ్యాన్ని తెలుపుతుంది.

ఆకాశంలో ఎగిరే పక్షికి మేఘాలు గొడుగులా మారడమే పక్షి జన్మకి సార్థకత. ప్రవహించే నీరు పంట పొలాలకు చేరినపుడు సార్థకత. నీ చదువు నీ జాతి జనుల జీవితాలను మార్చినపుడు నీ జన్మకి సార్థకత చేకూరుతుంది. ఎలాంటి వారికైనా వారు ఎంచుకున్న లక్ష్యం వల్లనే వారి జీవితానికి సార్థకత వస్తుంది.

అద్దం మసకబారిందని ముఖం చూసుకోకుండా ఉండగలమా? ముసురు (వర్షం) పడుతుందని బయటకు వెళ్ళకుండా ఆగుతామా? భయం కలిగింది అని గుండెలోకి రక్తం చేరకుండా ఆపుతామా? మనం అనుకున్న ఆశయాలను సాధించటానికి పిడికిలి మధ్యలో వదిలి వేస్తామా? ఎప్పుడో చనిపోతామని బెంగతో బ్రతకటం ఆపేస్తామా?

రాపిడి లేకపోతే వజ్రం మెరవదు అలజడి లేకుండా సముద్రం ఉండదు. ప్రేరణలేక పోతే నాదం పలుకదు. స్పందన లేక పోతే మనసుకు సంతోషం లేరు. చైతన్యం లేక పోతే ఈ సృష్టి నడవదు.

చెట్టును చూసి దానికి ఆధారమైన మట్టిని గుర్తించాలి. నదిని దాటి ఒడ్డును చేరటానికి సహకరించిన పుట్టిని (పడవను) గుర్తుంచుకోవాలి. మేడను ఎక్కిన తరువాత ఎదగటానికి తోడ్పడిన మెట్లను, సింహాసనం పైన కూర్చున్న తరువాత అధికార గర్వంతో విర్రవీగకుండా మంచి సూక్తులను తలచుకోవాలి. ఎంత ఉన్నతమైన స్థానాన్ని చేరుకున్నా మన జన్మకి కారణం అయిన మాతృమూర్తిని తలచుకోవాలి.

నిప్పులు కురిసే ఎడారి కూడా ఎదురు చూస్తుంది. ఓ నీటి చుక్క కోసం మరణించిన తరువాత నిర్మించిన ' సమాధి' పై మొలుస్తుంది గరిక. (చిన్న గడ్డి జాతి మొక్క). చీకటి నిండిన ఆకాశం ఎదురు చూస్తుంది. వేగు చుక్క కోసం. పక్కలు విరిగిన పక్షి శరీరానికి రెక్కలు ఆశను కలిగిస్తాయి. ఆశ లేకపోతే ఈ లోకం లేదు. ఆశే ఈ లోకానికి ఊపిరి.

ఆయుష్షును పెంచేది మందు. అక్రమాలను ఎదిరించేది ఆయుధం. మనస్సుకు ఊపిరినిచ్చేది మారుతం (గాలి).

కాకులు పెట్టిన సభలో కోకిల పాట పాడలేదు. కత్తులతో ప్రాణం తీసే గుడిలో భక్తి ఉండదు. మోసం చేసే ఇంట్లో మంచి తనం బ్రతకదు. విషము చిమ్మే నోటిలో న్యాయం వుండదు. కళ్ళముందు ఎన్ని అన్యాయాలు జరుగుతున్నా అంతా క్షేమం అనే మాటల వల్ల ఎలాంటి ఉపయోగం లేదు.

భూమిని ఎంత దున్నినా కలత చెందదు. నీరు పారినా అలసిపోదు. ఎంత ఎత్తుగా ఉన్నా ఆకాశంలో లోపం లేదు. ఎంత పీల్చినా గాలికి కొరత లేదు. కొంచెం పని చేసి, అలసిపోయాను అని భావించడము మూర్ఖత్వమౌతుంది.

ముల్లు గురించి తెలిస్తేనే పువ్వుల అందం తెలుస్తుంది పడిన బాధలు అర్థం అయితేనే వెలుగు విలువ తెలుస్తుంది. చీకటిలో పడిన బాధలు అర్థం అయితేనే వెలుగు విలువ తెలుస్తుంది. శోకం(బాధ) అనుభవిస్తేనే సుఖం ఏమిటో అర్థం అవుతుంది. చావును గుర్తిస్తేనే జీవిత పరమార్థం తెలుస్తుంది. ప్రతి అంశంలోను రెండో కోణం ఆలోచించకపోతే వాస్తవం తెలియదు.

ఎదుట ఈదితె నది దాని ఇస్తుంది. అడుగులతో నడిచే బాట సారికి నమస్కరిస్తుంది. చూసే చూపులో శక్తి వుంటే శూన్యం కూడా తల వంచుతుంది. తనను తాను సరిదిద్దికుంటూ సమన్వయం చేసుకుంటే ఏపనినైనా సాధిస్తాము.

మిణుగురు పురుగు చీకటిని పారద్రోలుతుంది. చిన్ని గొడుగు వర్షాన్ని అడ్డుకుంటుంది. చీమల పరుగు దూరాన్ని తగ్గిస్తుంది. పసిపిల్లల నవ్వులు పాపాలను కడిగివేస్తుంది. కనుక మార్పు రావాలంటే మంచి తనం ఉంటే చాలు. గొప్ప ప్రయత్నాలు చెయ్యనవసరం లేదు.

## వ్యాసరూప ప్రశ్న – సమాధానాలు

**Q1. సినారె తన కవిత ద్వారా అందించిన సందేశ మేమి?**

**(లేదా)**

**ప్రపంచ పదులులో నారాయణ రెడ్డి గారు లోకరీతిని, మనుష్యుల తత్త్వాన్ని ఏ విధంగా తెలియజేశాడు?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం

## లఘు సమాధాన ప్రశ్నలు

**1. మనుషులు తమ లక్ష్యసాధనకు ఎలాంటి ప్రయాణం కొనసాగించాలి?**

**జవాబు:**

సినారె గారు మనిషి తత్త్వాన్ని లోక రీతిని సందేశాత్మకంగా వివరించాడు. ఆకాశంలో ఎగిరే పక్షికి మేఘాలు గొడుగులా మారి నీడను యిచ్చినపుడే పక్షి జన్మకు సార్థకత ప్రవహించే నీరు పది మంది గొంతులను

తడుపుతూ పంట పొలానికి చేరి పది మంది ఆకలి తీర్చినపుడే ఆనది సార్థకతను పొందుతుంది. నీవు చదివిన చదువు నీ జాతి జనుల బాధలను తీర్చి వారి జీవితాలలో వెలుగు నింపినప్పుడే నీ జన్మకి సార్థకత. ప్రతి ఒక్కరికి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా మనిషి తన ప్రయాణాన్ని కొనసాగించాలి.

**2. ప్రేరణ యొక్క ఆవశ్యకతను కవి ఏవిధంగా వివరించాడు?**

**జవాబు:**

రాపిడి కలిగించినపుడే రాతి నుండి వజ్రం మెరుస్తుంది. సముద్రంలో నిరంతరం అలజడి రేగుతూనే ఉంటుంది. సముద్ర ఘోషకు అంతముండదు. ప్రేరణ కలిగించక పోతే వీణలో దాగిన నాదం పలుకదు. అలా మనం వీణను మీటినపుడే అది సప్తస్వరాలను పలికిస్తుంది. స్పందన లేకపోతే హృదయం బతుక లేదు. మన కోసం ప్రేమగా స్పందించే వారు లేనపుడు హృదయం బ్రతుకదని అర్థం. అదే విధంగా ఈ లోకాన్ని నడిపించే చైతన్యం లేకపోతే ఈ సృష్టి నడవటం ఆగిపోతుంది.

**3. మానవ జీవనం ముందుకు నడిపించేది 'ఆశ'. అదే లోకానికి ఊపిరి వివరించండి?**

**జవాబు:**

నిప్పులు కురిసే ఎడారి ఎదురు చూస్తుంది ఏదో ఓ రోజు వాన చినుకు పలకరిస్తుందని. మరణించిన తరువాత నిర్మించిన  సమాధిపైన గరిక యొక్క మొలుస్తుంది. చీకటి నిండిన ఆకాశము వేగు చుక్క వెతురు కోసం పరితపిస్తుంది. పక్కలు విరిగిన శరీరానికి పక్షి రెక్కలు ఆశను అందిస్తాయి. ఆశ లేకపోతే ఈ లోకానికి గమనం లేదు. గమ్యం లేదు. ఆశే ఈ లోకానికి ఊపిరి.

**4. మానవ ప్రయత్నం విజయానికి దారి చూపుతుంది వివరించండి?**

**జవాబు:**

ఎదురు ఈదే ప్రయత్నం చేస్తే నది దారి యిస్తుంది. అడుగులు వేస్తూ నడవగా, నడవగా నడిచేదారి నీకు సుగమము అవుతుంది. దారి వెదుకుచూ నీవు చేసే పయనం నిన్ను గమ్యానికి చేరుస్తుంది. చూసే చూపులో శక్తి వుంటే శూన్యం కూడా తలవంచుతుంది. తన్ను తాను సరిదిద్దుకుంటే ఎప్పటికైనా విజయం లభిస్తుంది. చిన్న మిణుగురు పురుగుతాను చీకటిలో ఉన్నా తన వెలుగును కోల్పోకుండా చీకటిని పారద్రోలుతుంది. ఏదైనా కూడా మన ప్రయత్నంతో సాధ్యపడతాయి.

## సందర్భసహిత వాక్యాలు

1. అణువు నడిగితె తెలియదా బ్రహ్మాండ మంటే ఏమిటో?

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ఈ లోకంలో మనం ఏదైనా పరిశీలన చెయ్యాలని ఆలోచిస్తే వాటి మూలాలను అడగాలని కవి చెప్పిన సందర్భం లోనిది.

**భావము :** ఈ బ్రహ్మాండము యొక్క నిర్మాణము ఎంత గొప్పదో తెలుసుకోవాలంటే ఒక చిన్న అణువును అడగమని భావం.

**వివరణ :** బ్రహ్మాండము యొక్క నిర్మాణము చాలా గొప్పది. ఎన్నో అణువుల కలయికతో ఏర్పడింది. అలాంటి ఒక్క చిన్న అణువును అడుగు, ఈ బ్రహ్మాండము ఎంత గొప్పదో నీకు వివరిస్తుంది.

**2.** నేర్చిన చదువుకు జాతి జాతకం మార్చినప్పుడే సార్థక్యం.

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము మనం కొనసాగిస్తున్న ఈ ప్రయాణం ఎవరో ఒకరికి ప్రయోజనం కల్గించాలి. లేకపోతే ఈ జన్మకి ఓ అర్థం ఉండదు. అని కవి చెప్పిన సందర్భం లోనిది.

**భావము :** మనం చదివిన చదువు మన జాతి జాతకం మార్చ గలిగేలా ఉండాలని భావం.

**వివరణ :** ప్రతి మనిషి ఓ ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆలక్ష్య సాధనలో కృషి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలి. అప్పుడు మన జీవితానికి అర్థం అని, మనం చదివిన చదువు మన జాతి ప్రజల జీవితాన్ని మార్చగలిగేలా వారికి బంగారు భవిష్యత్తును అందించేలా ఉండాలని కవి అభిప్రాయం.

**3.** ఎన్నడో ఒక నాడు మృత్యువు తన్నుకుని పోతుందిలే అని

(లేదా)

నడుం కట్టిన ఆశయాలకు పిడికి లెత్తక వీగుతామా.

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** భవిష్యత్తులో ఎప్పుడో ఏదో నష్టం వస్తుందని ఇప్పుడు మౌనంగా వుండరాదు. మన ఆశయ సాధనము మధ్యలో విడిచిపెట్టవద్దని కవి చెప్పిన సందర్భం లోనిది ఈ వాక్యం.

**భావము :**
1. ఎప్పుడో ఒక రోజు మరణం వస్తుందని ఇప్పుడు భయపడుతూ కూర్చోవాల్సిన అవసరం లేదని భావం.
2. ఆశయం కోసం పోరాడుతున్నపుడు ఎదురయ్యే కష్టాలకు భయపడవద్దు అని భావం.

**వివరణ :** ఏదో ఒక రోజు మరణిస్తాము. అని యిప్పటి నుండి బాధపడుతూ కూర్చోవాల్సిన అవసరం లేదు. మన ప్రయత్నాలను మనం పూర్తి అంకిత భావంతో పూర్తి చేయాలి. మనం నిర్ణయించుకున్న ఆశయాలను మధ్యలో విడిచి పెట్టకుండా తన లక్ష్యాన్ని చేరే దాకా ఓటమిని అంగీకరించ వద్దు. అని కవి మనకి అందించిన సందేశము. **2.** నేర్చిన చదువుకు జాతి జాతకం మార్చినప్పుడే సార్థక్యం.

---

**4.** నడిపించే చైతన్యం లేనిదే నడవదు ఈ సృష్టి

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ఏదైనా పని జరగాలి అంటే దానికి కారణమైన చైతన్యము వుంటుంది. స్పందన లేకుండా హృదయం బ్రతకలేదని కవి చెప్పిన సందర్భం లోనిది.

**భావము :** నడిపించే చైతన్యము లేనిదే ఈ సృష్టి నడువదని భావము.

**వివరణ :** వజ్రానికి మెరుగు పెడితేనే ఆ వజ్రం మెరుస్తుంది. అలజడి లేకుండా సముద్రం ప్రశాంతంగా ఉండదు. పలికించే వారు (వీణను మీటే వారు) లేకపోతే ఎలాంటి సంగీత పరికరమైనా సప్త స్వరాలు పలుకవు. అలాగే నడిపించే చైతన్యం లేకపోతే ఈ సృష్టి నడువదు అని కవి తెలియ జేశాడు.

---

**5.** ఆడదులే ఈ లోకం ఊపిరి ఆశే లేకుంటే (లేదా) వెలుతురు చచ్చిన గగనం కంటికి వేగు చుక్క ఆశ.

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యం మానవ జీవితంలో సమస్త ప్రాణికోటిలోను ఈ సృష్టిని ఆశ ఎలా నడిపిస్తుందో. కవి తెలియజేసిన సందర్భం లోనిది.

**భావము :** చీకట్లు కమ్ముకున్న ఆకాశానికి వెలుగును అందించేందుకు వేగు చుక్క ఆశగా కనిపిస్తుందని భావము.

**వివరణ :** నిప్పులు కురిపించే ఎండలో ఎడారి ఎదురు చూస్తుంది. చిన్న చినుకు పడాలని ఆశతో, చీకట్లు ఆవహించిన ఆకాశానికి నేను ఉన్నాను అనే భరోసాతో వెలుగుతుంది. ఓ వేగుచుక్క ఎలాంటి ఆశలేకపోతే ఈ లోకం బ్రతకలేదని భావము.

**6.** ఆయస్సును పొడిగించక పోతే ఔషధమా అది (లేదా) చావును ఇరుకున పెట్టకపోతే జీవితమా అది.

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ప్రతిదానికి విలువ వుంటుంది. ఆ విలువలు గుర్తించాలని ప్రతి అంశాన్ని పరిశీలించి తెలుసుకోవాలని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావము :**

1. ఔషధములు (మందులు) మన రోగాలను తగ్గించి మన ఆయుష్షును పెంచేవిగా ఉండాలని భావము.
2. జీవితంలోని ప్రతి సమస్య మనిషిని చావుదాకా తీసుకెళ్ళాలనే ప్రయత్నిస్తుంది. కాని మనిషి చావునే ఇబ్బంది పెట్టి జీవితాన్ని జయించాలని భావము.

**వివరణ :** మనము వేసుకునే మందులు మన ఆరోగ్యాన్ని ఆయుష్షును పెంచాలి. అలా చేస్తేనే అది ఔషధము అనబడుతుంది. చేతిలో ఆయుధం ఉన్నప్పుడు మన కళ్ళ ముందు జరిగే అన్యాయాలను ఎదిరంచాలి. చావును ఎదురిస్తూ, దానిని ఎదిరించైనా మనం బ్రతకాలి.

---

**7.** "అంతా భద్రం" అంటూ ఎంత కాలమీ సూక్తులు.

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము అంతా బాగుంది అంటూ అబద్ధాన్ని నిజంగా ప్రచారం చెయ్యకూడదు. ఉన్న విషయం చెప్పాలి. అంతేగాని మసి బూసి మారేడుకాయ చెయ్యకూడదు. అని చెప్పిన సందర్భం లోనిది.

**భావము :** అంతా భద్రం, అంతా బాగానే ఉందనే సూక్తులను ఇంకా ఎంత కాలం చెబుతారు అని భావం.

**వివరణ :** కాకులు ఏర్పాటు చేసిన సభలో కోకిల పాట వినేవారుండరు. కత్తులు దూసే గుడిలో భక్తి కనిపించదు. మోసం చేసే చోట మనిషికి విలువ వుండదు. ఒక వైపు చెడ్డపనులు చేస్తూనే నీతులు వల్లిస్తారని భావం.

---

**8.** పూల నునుపు తెలుస్తుంది ముళ్ళమొనలు ముడితేనే

(లేదా)

రెండో పార్శ్వం చూడక నిండు నిజం చెబుతావా?

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యం ఏదైనా ఒక అంశాన్ని రెండు వైపులా గమనించాలి. అప్పుడే అందులోని వాస్తవం తెలుస్తుంది. అని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావము :** ముళ్ళలో ఉన్న కాఠిన్యము చూసినపుడు పువ్వుల్లో ఉన్న సున్నితమైన గుణం అర్థమవుతుంది అని భావం. రెండు వైపులా ఆలోచన చెయ్యకపోతే నిజం తెలుసుకోలేము అని భావము.

**వివరణ :** ముళ్ళ మొనలు ఎంత వాడిగా వుంటాయో తెలిస్తే పూలల్లో ఉన్న సుకుమారం, ఆ నునుపుతనం అర్థమౌతుంది. మనకి ఎదురయ్యే ప్రతి సమస్యను మనము రెండు వైపులా ఆలోచించి సరియైన నిర్ణయాన్ని తీసుకోవాలని, నిజం తెలుసుకునేందుకు మన దృష్టి ఎప్పుడూ రెండూ వైపులా వుండాలని అలా వున్నపుడే మనకు జీవితం యొక్క సత్యం ఏమిటో తెలుస్తుంది అని కవి అభిప్రాయం.

---

**9.** ఎదురీదే చేతులుంటే ఏరు దారివ్వక ఏం చేస్తుంది?

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** పై వాక్యం కష్టపడి పనిచేసేవాడు ఏదైనా సాధించగలడు. లోకంలో మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని కవి చెప్పిన సందర్భంలోనిది.

**భావము :** నీటికి ఎదురు వెళ్ళి ఈదే ప్రయత్నం చేస్తే నీరు కూడా నీవు ముందుకు వెళ్ళే దారిని ఇస్తుంది అని భావము.

**వివరణ :** నీటి ప్రవాహానికి ఎదురుగా ఈదుతూ వెళితే నది కూడా వెళ్ళే దారిని ఇస్తుంది. నడిచే అడుగులు ఉంటే దారి కూడా చేతులు ఎత్తి స్వాగతం పలుకుతుంది.

---

**10.** చీకటికి చురకపెడుతుందిలే చిన్ని మిణుగురు పురుగు

(లేదా)

పాపాన్ని కడిగివేస్తుందిలే పాలనవ్వుల నురుగు.

**కవి పరిచయం :** ఈ వాక్యము డాక్టర్ సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశము అనే పాఠ్యాంశం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యం ఏ విషయంలోనైనా మార్పు తేవాలనే మంచి మనస్సుతో కొంచెం ప్రయత్నం చేసినా సరే, మార్పు మొదలవుతుంది అని కవి వివరించిన సందర్భంలోనిది.

**భావము :** చిన్ని మిణుగురు పురుగు కారు చీకట్లలో కూడా మెరుస్తుందని భావం. మనం చేసిన పాపాలను సైతం తొలగించే శక్తి పాలనవ్వుల పిల్లల్లో దాగి వుందని భావం.

**వివరణ :** చిన్న మిణుగురు పురుగు తన చుట్టూ ఉన్న చీకటిలో సైతం వెలుగుతుంది. రెండు మూరలున్న గొడుగు వర్షానికి అడ్డుగా నిలబడుతుంది. పిల్లలు నవ్వే నవ్వులకు పాపాలను హరించే శక్తి ఉంది.అందుకే మార్పు తేవాలనే మన ప్రయత్నమే చాలు, ఆ మార్పు వాటంతట అవే మనకి వస్తాయి. అని కవి చెప్పిన సందర్భంలోనిది.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ముక్తకాల రూపంలో సాగే కవితా ప్రక్రియలోని పద్యాలకు ఎన్ని పాదాలు ఉంటాయి. [ a ]

(a) 5 (b) 4

(c) 2 (d) 6

2. ఈ బ్రహ్మాండము యొక్క రహస్యమంతా దేనిలో దాగి వుంది. [ c ]

(a) ఆకాశంలో (b) రత్నంలో

(c) అణువులో (d) మంచుగడ్డలో

3. రాపిడి లేకపోతే ఏది మెరవదు. [ b ]

(a) కంకరరాయి (b) వజ్రం

(c) రత్నం (d) రాతి ముక్క

4. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చేది ఏది [ d ]

(a) కందిరీగ (b) తుమ్మెద

(c) తేనెటీగ (d) మిణుగురుపురుగు

5. పసిపిల్లల నవ్వులు పాపాలను ________ [ c ]

(a) పెంచుతాయి (b) తగ్గిస్తాయి

(c) కడిగివేస్తాయి (d) కలిగిస్తాయి

# ఖాళీలను పూరింపుము

1. డా॥ సి. నారాయణ రెడ్డి గారిని అనేక విశ్వవిద్యాలయాలు ________ తో సత్కరించాయి.
2. డా॥ సి.నా.రె గారు రాసిన 'విశ్వంభర' అనే కావ్యానికి ________ పురస్కారం లభించింది.
3. సి.నారె గారు తన చిన్ననాటి నుండి విన్న హరికథలు, జానపదాలు, జంగం కథల స్ఫూర్తితో ________ అయ్యారు.
4. ప్రపంచ పదులలోని పద్యాలు ________ రూపంలో సాగిపోయే ప్రక్రియ.
5. సి.నారె గారి విశిష్టతాత్త్విక భావనల సమాహారమే ________ అనే సంపుటి.

**జవాబులు**

1. గౌరవ డాక్టరేట్లతో
2. ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠం పురస్కారం
3. సాహిత్యవేత్తగా
4. ముక్తకాల
5. ప్రపంచపదులు

# లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. డా॥ సింగిరెడ్డి నారాయణ రెడ్డిగారు ఎక్కడ జన్మించారు?**

**జవాబు:**

కరీంనగర్ జిల్లా సిరిసిల్లా తాలూకాలోని హనుమాజీపేట అనే గ్రామంలో జన్మించారు.

**2. వీరి ప్రామాణికమైన విమర్శనా గ్రంథం ఏది?**

**జవాబు:**

'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయాలు, ప్రయోగాలు వీరి ప్రామాణిక విమర్శనా గ్రంథంగా గుర్తింపు పొందింది.

**3. భారత ప్రభుత్వం సి.నా.రె గారికి ఏయే పురస్కారాలతో గౌరవించింది?**

**జవాబు:**

భారత ప్రభుత్వం సి.నా.రె గారిని పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించాయి.

**4. మన జన్మకు సార్థకత ఎప్పుడు లభిస్తుంది?**

**జవాబు:**

ఎలాంటి వారికైనా వారు ఎంచుకున్న లక్ష్యం వల్లనే వారి జీవితానికి సార్థకత చేకూరుతుంది.

**5. చైతన్యం లేకపోతే నడవనిది ఏది?**

**జవాబు:**

ఈ సృష్టి

# 4. అల్విదా

**- కౌముది**

**కవిపరిచయం :**

కౌముది గారి పూర్తి పేరు షంసుద్దీన్. ఈయన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని, మీనవోలు అనే గ్రామంలో జన్మించారు. ఈయన ఉర్దూ, అరబీ, ఫార్సీ, తెలుగుభాషా సాహిత్యాలలో మంచి పాండిత్యం కలిగిన వారు.

ఈయన 'సుహాగ్‌కేనూపుర్' అను హిందీ రచనను "కల్యాణమంజీరాలు" అనే పేరుతో తెలుగులోనికి అనువదించారు. ప్రేమ్‌చంద్ గారి రంగభూమిని, రష్యన్ కవి రసూల్ గమ్జతోవ్ ఆత్మకథలోని కొంత భాగాన్ని తెలుగులోకి అనువదించారు. ఈయన రచనలు "అల్విదా" అను పేర కవితా సర్వస్వంగా వెలువడ్డాయి. ఈయన సృజనాత్మకమైన రచయిత గానే కాక, భాషా అనువాదకుడిగా గుర్తింపు పొందారు. 'అక్షరదీపం' అను పత్రికకు సంపాదకుడిగా పని చేశారు. ఈయన 1997లో మరణించారు.

**పాఠ్యభాగ సందర్భం**

మఖ్దూమ్ మొహియుద్దీన్ తన కవిత్వం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ సమాజానికి ఎంతో స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడు.

మఖ్దూమ్ మొహియుద్దీన్ హైదరాబాద్ స్టేట్‌లోని, మెదక్ జిల్లాలోని ఆందోల్ అనే గ్రామంలో 1908 సం॥లో జన్మించారు. మఖ్దూమ్ మొహియుద్దీన్ స్వాతంత్ర్య సమర యోధుడుగా అనేక కార్మిక సంఘాలకు నాయకుడిగా కమ్యూనిస్ట్ ఉద్యమకారుడిగా, ఉర్దూకవిగా, నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో క్రియాశీలకమైన పాత్ర పోషించాడు. ప్రగతిశీల భావాలతో కలమెత్తి గళమెత్తి నమ్మిన సిద్ధాంతము కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. మఖ్దూమ్ మొహియుద్దీన్ మరణాన్ని దగ్గరి నుండి చూసిన కౌముది షంసుద్దీన్ గారు భావోద్వేగంతో దుఃఖపడుతూ రచించిన స్మృతి గీతమే ఈ గేయం.

**పాఠ్యభాగ సారాంశము**

ఒక వైతాళికుడి మరణాన్ని దగ్గరి నుండి చూసి భావోద్వేగంతో దుఃఖాన్ని పొందిన కౌముదిగారు మఖ్దూమ్ గారి వ్యక్తిత్వాన్ని, వారిలోని గుణగణాలను కీర్తిస్తూ ఈ స్మృతిగీతాన్ని రచించారు.

లోకాన్ని జాగృతం చేసి మానవాళికి చైతన్యం అందించిన మహాకవుల మరణం సమకాలీన కవులకు విషాదాన్ని, తీవ్ర ఆవేదనను కలిగిస్తుంది. మఖ్దూమ్ మరణం వల్ల తెలంగాణ సమాజానికి ఏర్పడిన లోటును అల్విదా కవిత ఆవిష్కరిస్తుంది. ఆధునిక కవిత్వ సంవేదనలో అభివృద్ధికి ఉన్న శక్తిని ఈ కవితా గేయం నిరూపిస్తుంది.

సమసమాజం కోసం ప్రజల్ని సంఘటితపర్చటానికి గీతాలు (పాటలు, గేయాలు) రచిస్తున్న గీత శిల్పి వెళ్ళి పోయాడు. గీతం తెగిపోయింది. ఎలాంటి సంకేతం లేకుండా ఎవరికి తెలియకుండా ఆకాశంలో రాలిపోయే నక్షత్రములా ఆయన మరణించారు. కళ్ళనుండి జారిన కన్నీరు మట్టిలో కలిసినట్లు తలవంచుకొని సభలో నుండి వెళ్ళిపోయాడు. షాయిరా వెళ్ళింది. ముషాయిరా ఆగిపోయింది.

ఆయన మరణంతో పరిమళం పోయింది. పరువం పోయింది. కవి హృదయం, రవి ఉదయం రెండూ పోయాయి. ఆయనతోపాటు సొగసు, సోయగం పోయాయి. హాయిగా నిద్రించే పేదరాలు సామాన్యుడు కన్న కలల్ని తెలుగువారందర్నీ భాగ్యమతి నగరంలోని వారిని అభాగ్యులను చేస్తూ రాత్రి ఆకాశం విరిగినట్లు వారు వెళ్ళిపోయారు.

పాట శిల్పి వెళ్ళిపోయాడు. జ్యోతి అరిపోయింది. మనతో పాటు జైళ్ళను, కన్నీళ్ళను, రాళ్ళను రాపిడులను పంచుకున్నవాడు. కఠినమైన పరిస్థితుల్లో కూడా నమ్మిన ఆదర్శాలకోసం జీవించిన వాడు వర్గ రహిత సమాజం కోసం కన్నవాడు. వైషమ్యాలు లేని స్వర్గం కోసం తపించిన వాడు. ఎర్రజెండాకు అరుణోదయానికి అంకితమైన దీన బంధువు. బిందువులో ఇమిడిపోయిన మఖ్దూమ్ గారు మన నుండి వెళ్ళిపోయాడు.

(6) ఆయన భూమిని ఆకాశం వైపు, ఆకాశాన్ని భూమి మీదికి తీసుకొని వచ్చిన వాడు. మంచులో నిప్పును, నిప్పులో మంచును సృష్టించినవాడు. స్త్రీలపై రాసిన కవిత్వాన్ని, సారాయికంపు మిగిల్చిన మత్తుకు అగ్ని భిక్షపెట్టి, కవిత్వానికి నూతన నిర్వచనము ఇచ్చినవాడు. ఏడుస్తున్న చెల్లెళ్ళకి వెలుగును అందించిన వాడు. మాటలకు ప్రాణం పోసి, యుద్ధానికి నడిపించిన వాడు. వెన్నెల వెలుగును కలిపి అపురూప శిల్పాలు రూపొందించిన వాడు. అర్ధరాత్రి ఆకాశము వైపు ఎర్రని కాంతి దిశలో పయనించి వెళ్ళిపోయాడు.

(7) వారు తన కలంను విడిచారు. వారి కలలను మనలా బాధపడే ఎందరో హృదయాలను విడిచి కొండంత ఈ దుఃఖభారాన్ని ఈ గుండెకు అందించి, సంఘాన్ని సర్వాన్ని, సంగీతాన్ని, జీవితాన్ని అన్నింటిని విడిచి అందనంత దూరం వెళ్ళిపోయారు. అని మఖ్దూమ్ మరణాన్ని గుర్తుగా కౌముదిగారు ఈ కవితలో తన ఆవేదనను వ్యక్తం చేశారు.

## వ్యాసరూప ప్రశ్న – సమాధానాలు

**Q1. "అల్విదా" స్మృతి గీతంలో కౌముదిగారు మఖ్దూమ్‌ను చిత్రీకరించిన విధానాన్ని వివరించండి?**

**(లేదా)**

**"అల్విదా" స్మృతి గీత సారాంశాన్ని వ్రాయండి?**

**జవాబు:**

మఖ్దూమ్ మొహియుద్దీన్ గారు గొప్ప స్వాతంత్ర్య సమర వీరుడు. కమ్యూనిష్టు ఉద్యమ నిర్మాతగా, కార్మిక నాయకుడిగా, కవిగా ప్రజలలో గుర్తింపును పొందాడు. వీరు రచించిన గీతాలు పలు భాషలలోకి అనువదించారు. సమ సమజా స్థాపన కోసం నిరంతరం శ్రమించిన రాజకీయ నాయకుడు ప్రగతి శీల భావాలతో పీడిత ప్రజల పక్షాన పోరాడిన వీరుడు ముఖ్దూమ్ మొహియుద్దీన్.

మఖ్దూమ్ గారి మరణం దగ్గరి నుండి చూసిన కౌముది గారు భావోద్వేగంతో ఈ స్మృతి గీతాన్ని రచించాడు. సమాజ నిర్మాణం కోసం చైతన్య గీతాలను చెక్కిన గీత శిల్పి వెళ్ళిపోయాడు. వీరి చైతన్య గీతాలు ఇంక ఆగిపోయాయి. ఏ సంకేతం లేకుండా అనుకోకుండా ఓ నక్షత్రం రాలిపోయింది. కవి హృదయం మఖ్దూమ్ మరణంతో పాటు, పువ్వులో దాగిన పరిమళం, సొగసు, సోయగం ఇవన్నీరాలిన పూలతో పాటు నేలలో కలిసి పోయాయి.

హాయిగా నిదురించే పేదరాలు, సామాన్యుడు కంటున్న కలల్ని భగ్నం చేస్తూ, తెలంగాణ వారికి, భాగమతి నగరంలోని వారందరినీ అభాగ్యులను చేస్తూ మీరు ఈ లోకం నుండి నిష్క్రమించారు.

వెలుగులు పంచే జ్యోతి ఆరిపోయింది. పాటల నిర్మాణశిల్పివెళ్ళి పోయాడు. రాళ్ళను కవ్వించి, మోళ్ళను నవ్వించి పరిస్థితులనే కఠిన రాళ్ళ వర్షానికి పగిలిపోని ఆదర్శాల గాజు మేడను నిర్మించారు. వర్గాలు వైషమ్యాలు లేని సమసమాజ నిర్మాణం కోసం తాపత్రయపడినారు. బిందువులో అంటే నీటి చుక్కలో ఇమిడి ఉన్న సింధువు అంటే సముద్రం లాంటి మొహియుద్దీన్.

అసాధ్యాలను సాధించారు.

సారాంశంలో 6వ పేరా

అర్ధరాత్రి ఆకాశంలో అరుణోదయాన్ని, ఉషస్సును చూపించి పీడిత ప్రజలకి నూతన భవిష్యత్తును ఆవిష్కరించాడు మఖ్దూమ్.

సారాంశంలో 7వ పేరా

## సందర్భసహిత వాక్యాలు

**1.** గీత శిల్పి వెళ్ళిపోయాడు. (లేదా) మట్టిలో కలిసిపోయె కన్నీటి చుక్కలా!

**కవి పరిచయం :** ఈ వాక్యము మఖ్దూమ్ మొహియుద్దీన్ గారి మరణానికి దుఃఖిస్తూ "కౌముది" గారు రచించిన "అల్విదా" అనే స్మృతి గీతం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ముఖ్దూమ్ గారు మరణించారనే విషయాన్ని కౌముదిగారు ఆవేదన రూపంలో కవితాత్మకంగా చెప్పిన సందర్భం లోనిది.

**భావము :** కవిత, గీతాలను సృష్టిస్తున్న కవి మరణించాడని భావం. కన్నీరు మట్టిలో కలిసినట్టుగా మఖ్దూమ్ కూడా మట్టిలో కలిసిపోయారని భావం.

**వివరణ :** మఖ్దూమ్ మొహియుద్దీన్ మరణించారు. వారి మరణాన్ని దగ్గర వుండి చూసిన 'కౌముది' గారు తన ఆవేదనను తెలుపుతూ, ఇన్నాళ్ళూ కవిత, గీతాలను నిర్మించిన కవి మరణించాడు. వారి గీతం తెగిపోయింది అని, కన్నీరు మట్టిలో కలిసి పోయినట్లు ముషాయిరాను మధ్యలో ఆపినట్లు ఆయన ఈ లోకాన్ని విడిచి వెళ్ళారు.

**2.** భాగ్యమతి మీద అభాగ్యులందరి నడినెత్తిమీద.

**కవి పరిచయం :** ఈ వాక్యము మఖ్దూమ్ మొహియుద్దీన్ గారి మరణానికి దుఃఖిస్తూ "కౌముది" గారు రచించిన "అల్విదా" అనే స్మృతి గీతం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ముఖ్దూమ్ గారి మరణవార్త తెలిసిన సమయంలో కౌముది గారి మనస్సులో కలిగిన దుఃఖ భావాన్ని తెలిపిన సందర్భంలోనిది.

**భావము :** భాగ్యనగరంలో నివసించే వారిని మఖ్దూమ్ మరణం అభాగ్యులను చేసింది అని భావము.

**వివరణ :** మఖ్దూమ్ మరణిస్తారని ఎవరూ అనుకోలేదు. వారి మరణంతో పాటు ఉదయాలు, హృదయాలు సొగసు, సోయగాలు అన్నీ వెళ్ళిపోయాయి. భాగ్యనగరంలో నివసించే వారందర్నీ అభాగ్యులను చేస్తూ ఆకాశం హఠాత్తుగా ఊడి నెత్తిమీద పడినట్లు ఈ మరణవార్త హృదయాన్ని తాకింది అని కౌముదిగారు బాధపడ్డారు.

**3.** నిప్పులో మంచును, మంచులో నిప్పును పుట్టించిన వాడు.

**కవి పరిచయం :** ఈ వాక్యము మఖ్దూమ్ మొహియుద్దీన్ గారి మరణానికి దుఃఖిస్తూ "కౌముది" గారు రచించిన "అల్విదా" అనే స్మృతి గీతం లోనిది.

**సందర్భము :** ఈ వాక్యము ముఖ్దూమ్ గారు ప్రజలతో జీవించిన విశేషాలను, వారి వ్యక్తిత్వాన్ని, అభాగ్యుల కోసం అసాధ్యమైనవి సాధించాలనే వారి పట్టుదలను, కవిత్వానికి నూతన మార్గాన్ని అందించాలనే వారి తాపత్రయాన్ని కౌముదిగారు తెలిపిన సందర్భంలోనిది.

**భావము :** పీడిత ప్రజలకి సౌఖ్యమైన జీవితం అందించాలనే కలలు కన్నాడు అని భావం.

**వివరణ :** మఖ్దూమ్ గారు విప్లవ పోరాటాలు చేస్తున్నపుడు తన సోదరులందరితో కలసి బాధలను, సంతోషాలను పంచుకున్నాడు. కాని వారి మరణయాతనను ఎవరికి చెప్పలేదు. అనుక్షణం పీడిత ప్రజలకి సౌఖ్యవంతమైన జీవితం గురించి కలలుగన్నారు. తన కంటే ముందు రచించిన కవిత్వమునకు అగ్నిభిక్షపెట్టి, నూతనమైన మార్పు దిశలో విప్లవ సాహిత్య రచనకు పూనుకున్నాడు. అని కౌముది గారు తెలియజేశారు.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. కౌముది గారి పూర్తి పేరు [ d ]

   (a) అల్లావుద్దీన్ (b) మొహియుద్దీన్

   (c) జఫరుద్దీన్ (d) షంసుద్దీన్

2. "సుహాగ్‌కే నూపుర్" ను తెలుగులో ఏమని అనువదించారు. [ a ]

   (a) కళ్యాణ మంజీరాలు (b) కల్యాణ మువ్వలు

   (c) పెళ్ళి గడియలు (d) కల్యాణ తిలకం

3. కౌముది గారు ఏ పత్రికా నిర్వాహకుడిగా పని చేశారు. [ c ]

   (a) అక్షరాయుధం (b) అక్షరసత్యం

   (c) అక్షరదీపం (d) అక్షర రూపం

4. మఖ్దూమ్ మొహియుద్దీన్ మరణాన్ని దగ్గరి వుండి చూసి చలించిపోయినవారు ఎవరు [ d ]

   (a) వాసుకి (b) మహారథి

   (c) దుందుభి (d) కౌముధి

5. కౌముదిగారు మఖ్దూమ్ గారి బహుముఖ ప్రజ్ఞను ఏ కవితలో పొందు పర్చారు. [ b ]

   (a) జోహార్ (b) అల్విదా

   (c) షుక్రియా (d) ఖుదాగవా

# ఖాళీలను పూరింపుము

1. " అల్విదా" అను పాఠ్యభాగమును రచించిన కవి ________.
2. ________ అనే పత్రికకు సంపాదకుడిగా పనిచేశారు (షంసుద్దీన్) కౌముదిగారు.
3. ________ గారి వ్యక్తిత్వం 'అల్విదా' గీతంలో ఆవిష్కరింపబడింది.
4. ముఖ్దూమ్ మొహియుద్దీన్ రచనలు విస్తృతంగా ________ భాషలో అనువదింపబడ్డాయి.
5. కౌముది గారి పూర్తి (అసలు) పేరు ________.

**జవాబులు**

1. కౌముది
2. అక్షరదీపం
3. ముఖ్దూమ్ మొహియుద్దీన్
4. తెలుగు
5. షంసుద్దీన్

# లఘు సమాధానం గల ప్రశ్నలు

**1. 'అల్విదా' కవితలో కౌముదిగారు ఏమేమి ఆవిష్కరించాను.**

**జవాబు:**

మఖ్దూమ్ గారి కవిత్వంలోని ప్రత్యేకత, వారి విశిష్ట వ్యక్తిత్వం, సామాజిక, రాజకీయ దృక్పథాలను కౌముదిగారు తన 'అల్విదా' కవితలో ఆవిష్కరించారు.

**2. మఖ్దూమ్ గారి మరణాన్ని దగ్గరి నుండి చూసిన ఉద్వేగంలో కౌముది గారు ఏమి చేశారు?**

**జవాబు:**

మఖ్దూమ్ గారి మరణాన్ని చూసిన కౌముదిగారు ఆ ఉద్వేగంలో ఆయన వ్యక్తిత్వాన్ని గుణగణాలను కీర్తిస్తూ 'అల్విదా' అనే స్మృతి గీతాన్ని ఆలపించారు.

**3. 'అల్విదా' కవిత దేనిని ఆవిష్కరిస్తుంది?**

**జవాబు:**

తెలంగాణ సమాజానికి కలిగే లోటును

**4. సమాజ నిర్మాణం కోసం చైతన్య గీతాలను చెక్కిన శిల్పి ఎవరు?**

**జవాబు:**

మఖ్దూమ్ మొహియుద్దీన్

**5. మఖ్దూమ్ గారు ఎవరిని అభాగ్యులను చేసి పోయారు?**

**జవాబు:**

తెలంగాణ వారికి, భాగ్యమతి నగరంలోని వారిని అభాగ్యులను చేశారు.

| UNIT III | వచన విభాగం |
|---|---|
| | 1. యుగాంతం - నెల్లూరి కేశవస్వామి |
| | 2. ఎంకన్న - పి. యశోదారెడ్డి |
| | 3. మామిడిపండు - సురవరం ప్రతాపరెడ్డి |
| | 4. మా ఊరుపోయింది - కృష్ణశాస్త్రి |

# 1. యుగాంతం

**- నెల్లూరికేశవస్వామి**

**రచయిత పరిచయం (కవిపరిచయం) :**

నెల్లూరి కేశవస్వామి గారు హైదరాబాదులో పుట్టి పెరిగిన అచ్చమైన స్వచ్ఛమైన తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఈయన నిజాం కాలేజీలో "ప్రీ డిగ్రీ" పూర్తిచేసి, ఉస్మానియా యూనివర్శిటీ నుండి ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

కేశవస్వామి రచించిన కథలకు హైదరాబాద్ నగర నేపథ్యంలోని నగర జీవితంతో పెనవేసుకున్న అనుభావాలను, తెలంగాణ సాంస్కృతిక జీవన వైవిధ్యాన్ని ఇక్కడ ప్రజల జీవితాలను అద్భుతంగా తమ రచనలలో ప్రతిబింబించారు. వీరి తొలి కథా సంపుటి "పసిడి బొమ్మ"ను ఆగస్టు 1969లో రచించారు. ఈ కథా సంపుటిని కీర్తి శేషులు భాస్కరభట్ల కృష్ణారావు గారికి అంకిత మిచ్చారు.

నిజాం పాలనలో ప్రజలు అనుభవించిన బాధలు, కష్టాలను, కఠోరసత్యాలను కేశవస్వామి తన కథల ద్వారా ఆవిష్కరించారు. హైదరాబాద్ రాజ్యంను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేశారు. తన రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేసినప్పుడు హైదరాబాద్ నగరంలో వాస్తవ పరిస్థితులను ఈ సంఘటన వెనుక జరిగిన చారిత్రక అంశాలను, మానసిక సంఘర్షణలను కథరూపంలో అందించారు.

వీరు రచించిన పసిడిబొమ్మ, చార్‌మినార్ కథల సంపుటాల్లో కొన్ని కథలను నేషనల్ బుక్ ట్రస్ట్ వారు తెలంగాణ తొలితరం కథకుడు అయిన గూడూరు సీతారాం గారి సంపాదకత్వంలో "నెల్లూరి కేశవ స్వామి ఉత్తమ కథలు" అనే గ్రంథాన్ని ప్రచురించారు.

ప్రస్తుత పాఠ్యభాగము "నెల్లూరి కేశవస్వామి ఉత్తమ కథలు" అనే గ్రంథంలో నుండి తీసుకున్న కథనే "యుగాంతం" అనే పాఠ్యాంశం.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**Q1. "యుగాంతం" కథ ఇతివృత్తాన్ని తెల్పండి?**

**జవాబు:**

కేశవస్వామి, దిలావర్ చిన్ననాటి స్నేహితులు. ఇద్దరూ ఒకే బస్తీలో వుండేవారు. వారిద్దరికీ ఆటల్లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం స్నేహంగా మారింది. దిలావర్ చిన్నతంలోనే తల్లిదండ్రులు చనిపోయారు. అందుకని మేనమామ ఇంట్లో ఉండి చదువుకునే వాడు. యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లో దిలావర్‌కు ఇక్బాల్ అహమ్మద్‌తో పరిచయం ఏర్పడింది. ఇక్బాల్ మంచి హాకీ ఆటగాడు. అతను చుట్టూ ఉన్న ఆటగాళ్ళ బృందానికి నాయకుడుగా వుండేవాడు. స్వామి ఆ బృందంలో చేరలేదు.

దిలావర్ యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లో ఫిజికల్ డైరెక్టర్ బంధువుల ఇంటికి ట్యూషన్ చెప్పడానికి వెళ్ళేవాడు. అక్కడ ఒక అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనుకున్నా, వాడి మేనమామ ఒప్పుకోలేదు. అయినా దిలావర్ ఆమెను పెళ్ళి చేసుకున్నాడు. మేనమామ దిలావర్‌ని ఇంటి నుండి పంపించి వేశాడు. దిలావర్ పెళ్ళి తరువాత చాలా ఇబ్బందులు పడ్డాడు.

స్వామికి చదువు పూర్తి అయిన తరువాత ఇంజనీరింగ్ శాఖలో ఉద్యోగం వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. దిలావర్ చాలా ఇబ్బందులు పడుతూనే ఉద్యోగం సంపాదించుకున్నాడు. అజంపురాలో అద్దె ఇంట్లో కొత్త కాపురం పెట్టాడు. అప్పుడు స్వామి వచ్చి కలిసి వెళుతుండేవాడు. దిలావర్‌కి ఉద్యోగం మారి బదలీ అయింది. నల్లగొండకు వెళ్ళాడు. ఆ తరువాత దిలావర్‌కు సంబంధించిన ఏ విషయాలు స్వామికి తెలియలేదు.

ఆ రోజుల్లో హైదరాబాదును నిజాం రాజు పరిపాలిస్తుండేవాడు. అతని వద్ద ఖాసింరజ్వీ అనే అధికారి ఉద్యోగంలో వుండేవాడు. అతను కొంత సైన్యాన్ని, తన అనుచరులుగా మార్చుకున్నాడు. వీరినే రజాకార్లు అనేవారు. వీరు హిందువులపై అనేక రకాలుగా దాడులు చేసేవారు. హత్యలు, అత్యాచారాలు, హిందువుల ఇండ్లల్లో పడి వారిని దోచుకునేవారు. అడ్డం వచ్చిన వారిని నిర్దాక్షిణ్యంగా చంపేసేవారు. ఈ దాడులన్నీ మతోన్మాదంతో జరిగేవి. హిందువులు భయంతో ఇవన్నీ భరించేవారు. ముస్లీములు కత్తులతో, హాకీ కర్రలతో తిరిగేవారు.

దిలావర్ తన భార్య చెడు ప్రవర్తన వలన మనశ్శాంతిని కోల్పోయాడు. సరిగ్గా ఆసమయంలోనే ఇక్బాల్ రజాకార్‌గా మారాడు. నల్లగొండ చుట్టు పక్కల జరిగే దాడులన్నీ ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగేవి. ఇక్బాల్ ప్రభావంతో దిలావర్ కూడా రజాకార్‌గా మారి మరణ హోమం సృష్టించాడు. హైదరాబాద్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, నిజాం హైదరాబాదును స్వతంత్రరాజ్యంగా ఉండాలని చేస్తున్న ప్రయత్నాలు గమనించిన భారత

ప్రభుత్వం "పోలీస్ ఆక్షన్ మొదలు పెట్టింది. భారత బలగాల ముందు తన ఓటమి తప్పదు. అని నిర్ధారించుకున్న నిజాం భారత ప్రభుత్వం ముందు లొంగిపోయాడు. రజాకార్లుగా వుండి ప్రజలను దోపిడీ చేస్తున్న వారిని భారత సైన్యం చంపుతుందని భావించి భయపడి రజాకార్లు పారిపోయారు.

ఆ విధంగా నల్లగొండ నుండి పారిపోయిన దిలావర్ ప్రాణభయంతో హైదరాబాద్ చేరుకున్నాడు. అర్థరాత్రి సమయం దిలావర్ స్వామి ఇంటికి చేరుకున్నాడు.

స్వామి దిలావర్‌ని ఇంట్లోకి ఆహ్వానించాడు. స్వామి వాళ్ళమ్మ దిలావర్‌కి అన్నం పెట్టింది. ఇద్దరూ మాట్లాడుకో సాగారు. అప్పుడు "దిల్లు ఎందుకలా ఉన్నావని అడిగాడు స్వామి. అప్పుడు దిలావర్ నిజాం నవాబు లొంగి పోయాడు అని కన్నీళ్ళు పెట్టుకున్నాడు. ఆ మాట వినగానే మనసులోనే ఎంతో ఆనందించాడు స్వామి మరి నీవెందుకిలా ఉన్నావని దిలావర్‌ని స్వామి అడిగాడు. స్వామికి తన కథనంతా వివరించాడు. దిలావర్ అప్పుడు స్వామికి తన ముందు కూర్చున్నది క్రూర మృగమేమో అనిపించింది. ఇంక వీడితో ఎక్కువ సేపు మాట్లాడటం మంచిది కాదనిపించి, సరే గాని అలసి పోయావ్ పడుకో అని చెప్పిన స్వామికి దిలావర్ ఓ నగల మూటను ఇచ్చి, దాచి పెట్ట మంటాడు. స్వామిదాన్ని తీసుకుంటాడు. ఆ రోజు రాత్రంతా స్వామికి నిద్రపట్టలేదు. దిలావర్ ఎందుకు ఇలా మారాడు? అని అనుకుంటూ, ఇక్బాల్ సహచర్యం వలన దిలావర్ ఇలా మారి ఉ ంటాడనుకుంటాడు.

స్వామి కంటే ముందే నిద్రలేచిన దిలావర్, తాను రాత్రి యిచ్చిన మూటను యిమ్మని అడిగాడు. స్వామి తెచ్చి యివ్వగా, దానిలో నుండి నిజాం కరెన్సీని యిచ్చి దానిని మార్చమని చెప్పాడు. తనకు అవసరమైన కొన్ని వస్తువులను తెమ్మని చెప్పాడు. నా కోసం నువ్వు మరో పని చెయ్యాలి. ఒకటి నా భార్యను కలవాలి. తరువాత నా మేనమామను కలిసి రావాలని, తనకు చెప్పాలని చెబుతాడు దిలావర్ కానీ తన విషయం వాళ్ళెవరికీ చెప్పవద్దని కోరతాడు. దిలావర్. స్వామి వాడు చెప్పినట్లే వాళ్ళిద్దరిని కలుస్తాడు. కానీ వాళ్ళకు దిలావర్ సంగతులేవీ చెప్పడు. దిలావర్‌కు బనియన్లు, అండర్‌వేర్లు, చెప్పులు తెచ్చి యిస్తాడు. కానీ కొత్త బట్టలు మాత్రం కొనడు స్వామి కారణం దిలావర్ ఇప్పుడా బట్టలు ధరించి బయటకు పోవటం మంచిది కాదు అని భావిస్తాడు.

ఒక రోజు దిలావర్ తానే స్వయంగా కొత్త బట్టలు కొని తెచ్చుకున్నాడు. అవి వేసుకొని 11 గం॥లకు ఎక్కడికో బయలు దేరాడు. ఎక్కడికని అడిగాడు స్వామి. నమాజ్ చేయటానికి మాక్క మస్జిద్‌కు వెళుతున్నానని అంటూ, స్వామి చేతులను దగ్గరగా తీసుకొని, అతని కళ్ళలోకి బాధగా చూస్తూ, మరో ప్రశ్నకు ఆస్కారం ఇవ్వకుండా అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అలా వెళ్ళిన దిలావర్ మళ్ళీ రాలేదు. 10 రోజులు గడిచాయి. అతడిచ్చిన నగల మూట అలానే ఉండి పోయింది. అసలు ఇంతకూ దిలావర్‌కు ఏమై ఉంటుందని స్వామికి ఆందోళన ఎక్కువ అయింది.

పది రోజుల తరువాత దిలావర్ నుంచి ఒక ఉత్తరం వచ్చింది స్వామికి. ప్రస్తుతం తాను ముంబయిలో ఉన్నానని, ఈ లేఖ చేరు సమయానికి తాను పాకిస్తాన్‌కు వెళతాను అని, ఇక్కడ వుంటే తనని చంపుతారని, తను పాకిస్తాన్‌కి వెళ్ళక తప్పదని, జీవితంలో ఎన్నో కష్టాలు పడ్డానని, ఎలాంటి డిగ్రీ లేకుండానే ఓ అనామకుడిలా పాకిస్తాన్‌కి వెళుతున్నానని, స్వామి లాంటి స్నేహితుని, అయిన వాళ్ళందరినీ వదలి వెళ్ళటం చాలా బాధగా ఉందని, స్వామిని చివరి సారిగా కౌగిలించుకోలేక పోయాడని. అమ్మకు నమస్కారాలు చెయ్యలేక పోయానని రాసి ఉన్నాడు. ఆ రోజు తాను యిచ్చిన ఆ నగల మూట తన కష్టార్జితం కాదని, అది పేద ప్రజలపై జరిపిన దాడులలో కొల్లగొట్టిన సొమ్ము, దానిని తన భార్యకు ఎట్టి పరిస్థితుల్లోను ఇవ్వవద్దు. కారణం నా భార్య మంచిది కాదు. ఆమె వల్ల మనశ్శాంతిని కోల్పోయి, ఇక్బాల్ స్నేహం వల్ల నేను ఇలా మారిపోయాను అని రాసి వుంది. లేఖలో తాను బ్రతికి వుంటే మళ్ళీ కలుస్తాను అని లేఖను ముగించాడు.

ఆ ఉత్తరం చదివిన స్వామిమనసు కొంత కుదుట పడింది. ఆ ధనము నుండి ఒక్క చిల్లి గవ్వ కూడా తీసుకో కూడదనుకున్నాడు. కొత్తగా వచ్చిన తహసీల్దార్‌కు స్వామి ఆ సొమ్మును తీసుకు వెళ్ళి ఇచ్చాడు.

**యుగాంతం అందించే సందేశం**

హిందువులకు వ్యతిరేకి అయిన దిలావర్ రజాకార్‌గా మారి ఎంతో మంది హిందువులకి అన్యాయం చేశాడు. అలాంటి దిలావర్ ప్రాణభయంతో పారిపోయి, తన స్నేహితుడు హిందువు అయిన స్వామి సహాయమే కోరి ప్రాణాలు కాపాడుకోవటం. దిలావర్‌లో మంచి మిత్రుడున్నా అతనిలో మతోన్మాదము అతనిని దుర్మార్గుడిలా మార్చింది.

స్వామి హిందువు అయినా, మత పిచ్చిలేని కారణంగా స్నేహానికి ప్రాధాన్యము యిచ్చి దిలావర్ ప్రాణాలను రక్షించాడు. కష్ట పడకుండా వచ్చిన ధనాన్ని కాదు అనుకొని దానికి దూరంగా ఉండే ప్రయత్నం చేశాడు.

స్నేహానికి కులమతాలు అడ్డుకావని రచయిత స్వామి పాత్ర ద్వారా లోకానికి తెలియజేశాడు.

## లఘు సమాధానప్రశ్నలు

**1. 1946-50 సం॥రాల మధ్య కాలంలో నిజాం సాగించిన దుష్టపరిపాలనా విధానం ఎట్టిది?**

**జవాబు :**

స్వాతంత్ర్య పోరాటం తరువాత భారతదేశానికి బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం లభించింది. ఆ తరువాత మన దేశం మత ప్రాతిపదికన భారతదేశం, పాకిస్తాన్‌గా విడిపోయింది. అప్పుడు మన దేశంలో అనేక దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ రోజుల్లో హైదరాబాద్‌ను నిజాం రాజు పాలిస్తుండేవాడు. అతని వద్ద ఖాసింరజ్వీ అనే అధికారి ఉండేవాడు. అతను సైన్యంలో కొందరిని తన అనుచరులుగా మార్చుకున్నాడు. వీరినే రజాకార్లు అనే వారు. వీరు హిందువులపై దాడులు చేసే వారు. హత్యలు, అత్యాచారాలు, హిందువుల ఇండ్లల్లో పడి దోచుకునేవారు.

అడ్డు వచ్చిన వారిని చంపేసేవారు. ఈ దాడులన్నీ మతోన్మాదంతో జరిగేవి. నిజాం రాష్ట్రానికి అనుకూలంగా హిందువులను మార్చాలనే ఉద్దేశ్యంతో దారుణహింసాకాండలు నిరంతరం జరిగేవి.

**2. యుగాంతం అందించే సందేశమేది?**

**జవాబు :**

స్వామి, దిలావర్ చిన్ననాటి స్నేహితులు. ఇద్దరూ ఒకే బస్తీలో వుండేవారు. వారికి ఆటల్లో పరిచయం ఏర్పడి స్నేహంగా మారింది. యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లో వారి మధ్య స్నేహం మరింత పెరిగింది. యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లోనే దిలావర్‌కి ఇక్బాల్‌తో పరిచయం అయింది. దిలావర్ ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. చదువులు ముగిశాక స్వామి ఇంజినీర్‌గా ఉద్యోగంలో స్థిరపడగా, దిలావర్ రేషనింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగి. అప్పుడప్పుడు స్వామి విలావర్‌ని కలిసేవాడు. దిలావర్‌కి బదిలీ అయింది. అప్పటి నుంచి స్వామి, దిలావర్ కలుసుకోలేదు. కానీ కొంత కాలానికి దిలావర్ ఇక్బాల్‌తో చేరి రజాకార్‌గా మారాడు. భారత ప్రభుత్వం బలగాల ముందు నిజాం లొంగిపోయాడు. రజాకార్లు పారిపోయారు. ప్రాణభయంతో స్వామిని చేరుకున్నాడు దిలావర్. స్నేహితుడిని ఎంతో ప్రేమతో చూశాడు స్వామి. కాని దిలావర్ ఇచ్చిన డబ్బు మూటను చూసిన స్వామికి దిలావర్ పై గల మంచి భావన పోయింది. అయినా ఓ హిందువుగా ముస్లిం స్నేహితుని ఆదరించాడు స్వామి. కాని అదే దిలావర్ ఎందరో హిందువులను దెబ్బతీసి సంపాదించిన డబ్బు మూటను వదిలించుకున్నాడు. నమాజుకు వెళ్ళివస్తానని వెళ్ళిన దిలావర్ మళ్ళీరాలేదు. అప్పటికీ స్వామి వాడిని ఓ స్నేహితునిగా చూశాడేగాని, ఓ రాజాకారుగా చూడలేదు.

స్నేహానికి కులమతాలు అడ్డురావని స్వామిగారు తెలిపారు.

# 2. ఎంకన్న

- ఆచార్య పాకాల యశోదారెడ్డి

## రచయిత్రి పరిచయం

ఆచార్య పాకాల యశోదారెడ్డిగారు మహబూబ్ నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. తెలంగాణ యాస భాష అంటే ముందుగా గుర్తుకు వచ్చేవారు పాకాల యశోదారెడ్డిగారు. తెలంగాణ ప్రాంతంలోని సంస్కృతి సాంప్రదాయాలను, భాషా మాధుర్యాన్ని ఈ ప్రాంత వైవిధ్యభరిత నుడికారాన్ని తెలుసుకోటానికి వీరి కథలు ఎంతో ఉపయోగపడతాయి. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖలో ప్రొఫెసర్‌గాను, అధికార భాషా సంఘానికి తొలి మహిళా అధ్యక్షురాలుగా పనిచేశారు. ఆంధ్ర సాహిత్య వికాసము, పారిజాతాపహరణ పర్యాలోచనము, ఎర్రాప్రెగడ వంటి పరిశోధనా గ్రంథాలను, మా ఊరి ముచ్చట్లు వంటి కథా సంపుటాలను రచించారు. యశోదారెడ్డి గారు తెలంగాణ భాష సౌందర్యాన్ని, ఈ ప్రాంత సంస్కృతినీ, తెలంగాణ మాండలికంలోని మాధుర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే ఆకాంక్షతో రచనలు చేసింది. నేషనల్ బుక్ ట్రస్ట్‌వారు ప్రచురించిన “యశోదారెడ్డి ఉత్తమకథలు” అనే గ్రంథంలోనిది ప్రస్తుత పాఠ్యాంశము “ఎంకన్న”

## పాఠ్యభాగ ఉద్దేశ్యం

ప్రేమ, అనురాగం, మమకారం అనేవి మనుషులకే కాదు, మూగ జీవులకు కూడా వుంటాయని నిరూపిస్తుంది ఈ కథ.

ఎంకన్న, సీతక్కలు పశువులైనప్పటికీ ఆదర్శవంతమన జీవితాన్ని గడుపుతూ తమ మూగ ప్రేమలోని శక్తిని లోకానికి చాటే ప్రయత్నం చేసి శాశ్వతంగా అమరత్వాన్ని పొందిన ధన్యజీవులు. ఆత్మీయ అనురాగాలకు ప్రతీకలుగా సీతక్క ఎంకన్నలు గడిపిన జీవితం నేటి మానవులకి ఆదర్శప్రాయమైంది.

పల్లెటూర్లలోని మనుష్యులు పశువులను తమ స్వంత ఇంటి సభ్యులుగా భావించే వ్యక్తిగా ముత్తమ్మ మనకి ఈ కథలో కనిపిస్తుంది. పట్టణ జీవనానికి, గ్రామీణ జీవనానికీ గల తేడాను ఈ “ఎంకన్నకథ” నిరూపిస్తుంది. గ్రామీణ ప్రజలు తమ చుట్టూ ఉన్న మనుషులనే కాదు, పశువుల పట్లవాటి బాగోగుల పట్ల ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటారనేది ఈ కథ ద్వారా రచయిత్రి తెలియజేసింది.

**పాఠ్యభాగ సారాంశం**

సీతక్క ఒక ఆవుపేరు. దాని యజమాని ముక్తమ్మ. సీతక్కకి చాలా యేండ్లు గడిచిపోయినవి. కానీ సీతక్క కట్టలేదు. అదే ఊళ్ళో వెంకట్రామిరెడ్డి అనే అతను శ్రీ రంగపురం వెళ్ళి రెండు వేలు పెట్టి రెండు కోడెలు తెచ్చుకున్నాడు. అదే రోజు అతని బావ వచ్చి ఆ రెంటిలో ఒక కోడెను తీసుకెళ్ళాడు. మిగిలిన ఎద్దుకు 'ఎంకన్న' అని పేరు పెట్టాడు. ఎంకన్న కొత్తవారిని ఎవరినీ దగ్గరకు రానిచ్చేది కాదు. రంకెలు వేసేది ఆ రంకెకి కోడె దూడులన్నీ భయపడినాయి. ఆ రంకెను సీతక్క విన్నది. సీతక్క ఎంకన్నను చూసి సిగ్గుపడింది. ఎంకన్న సీతక్క చుట్టూ తిరిగాడు. రెండూ పక్కపక్కన నిలబడి నడుస్తున్నాయి. ఆ రోజు సాయంత్రం మేతకు వెళ్ళిన సీతక్క ఇంటికి రాలేదు. ముక్తమ్మ అది గమనించి " బాలిగాడు" అనే పాలేరును అడిగింది. ఏమోనమ్మ ఇవ్వాళ సీతక్క విచిత్రంగా ప్రవర్తించింది. అని మాట్లాడుకుంటుండగా వెంకట్రామిరెడ్డి జీతగాడు వచ్చి, అమ్మా! మీ సీతక్క మా ఎంకన్నతో పాటు మా ఇంటికి వచ్చింది. రేపు యిక్కడికి వస్తాయి. అని చెప్పి వెళ్ళిపోయాడు.

మరుసటి రోజు సీతక్క ఎంకన్నను తీసుకొని ముక్తమ్మ ఇంటికి వచ్చింది. ఎంకన్న పొగరును ఆపేవారు ఆ ఊరిలో ఎవరూ లేదు. ఇంతలోనే సీతక్క కట్టింది. అందరూ ఎంకన్నలాంటి కోడెదూడ పుట్టాలని అనుకున్నారు. కాని సీతక్కకు ఆవుదూడ పుట్టింది. ఆ దూడకి లక్ష్మీ అని పేరు పెట్టారు. ఎత్తూ, పొడవు అచ్చం అంతా ఎంకన్నలాగే ఉంది. కండ్లలో కళ మాత్రం సీతక్కది.

ఎన్నో సంవత్సరాలు గడిచాయి. ఎంకన్న బిగువు తగ్గిపోయింది. దాని గంగిడోలు ముడతలు పడింది. సీతక్క, ఎంకన్నలు పొలానికి మేతకోసం వెళ్ళాయి. సీతక్కకి పురుగు ముట్టింది. పసుల కాపరి అది గమనించలేదు. సాయంత్రానికి పశువులను ఇంటికి తీసుకు వెళ్ళాడు. అలవాటు ప్రకారం ముక్తమ్మ వచ్చి అన్ని ఆవులను గమనించింది. అన్నీ వచ్చాయిగానీ సీతక్క రాలేదు. ముక్తమ్మ తన జీతగాడిని వెంకట్రామిరెడ్డి ఇంటికి పంపగా అక్కడ ఎంకన్న లేదని తెలిసి, ఇద్దరు జీతగాండ్లు కలసి పొలానికి వెళ్ళి చూడగా, అక్కడ ఒకచోట సీతక్క పడిపోయి వుంది. ఎంకన్న సీతక్కను లేపే ప్రయత్నం చేస్తూ ఉన్నాడు. కాని సీతక్క లేవకుండా పడి వుంది. పాలేర్లు బండిని తీసుకొచ్చి సీతక్కను ఇంటికి తీసుకెళ్ళారు.

వైద్యుడు వచ్చి నోట్లో పసరు పోశాడు. నోరు బిగుసుకొని పోయింది. చిన్న గొట్టంతో నోట్లో మందు పోశారు. ఎంకన్న 'అంబా' అన్నాడు. ఇవన్నీ ముక్తమ్మ చూసి తన కండ్లను తాను నమ్మలేదు. ఇంతలోనే సీతక్క ప్రాణం విడిచింది.

సీతక్కను తీసుకెళ్ళటానికి పెద్దింటోడు వచ్చాడు.ఎంకన్న అడ్డు వచ్చి అతడిని కుమ్మబోయింది. అప్పుడు ముక్తమ్మ సీతక్కను సమాధి చేద్దామని చెప్పగా ఎంకన్న శాంతించి, సీతక్కను పూడ్చి సమాధి చేశారు.

ఎంకన్న ఇంటికి వెళ్ళాడు. ఆ రోజు దాణా, గడ్డి తినలేదు. తెల్లారే సరికల్లా ఎంకన్న కూడా ప్రాణం వదిలాడు. ఈ విషయం ఊర్లో తెలిసింది. ఊరు ఊరంతా ఏడ్చారు. "ఇవి పశువులు కావు దేవతలు" అన్నారు.

ఆ రోజు ఎవరూ తమ పనులకు వెళ్ళలేదు. ఎంకన్న చివరి యాత్రను పండుగలా చేయాలని ఊరంతా నిర్ణయించుకొని అందరూ పనులు పంచుకున్నారు. సీతక్కని సమాధి చేసిన చోటే ఎంకన్నను సమాధి చేశారు. రెండు సమాధులను కలిపి ఒకే అరుగు కట్టారు. ఆ అరుగు ప్రాంతంలో గున్న మామిడి చెట్టు వేశారు. పూత, కాత ఎప్పుడూ నిండుగా ఉంటాయి. ఈ చెట్టు ఊరందరివి. ఆ దారిలో వెళ్లే బాటసారులు తమ సద్దిమూటలు విప్పుకొని, తిని సీతక్క ఎంకన్నల కథలను చెప్పుకుంటారు. ఆ ఊర్లో ఏ తల్లి బిడ్డకి జన్మనిచ్చినా, ఏ అమ్మాయికి పెళ్ళైనా సీతక్క ఎంకన్నల ఆశీర్వాదం ఇప్పిస్తారు.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**Q1. సీతక్క ఎంకన్నల మూగ ప్రేమను వర్ణించండి?**

**జవాబు:**

సారాంశం చదవాలి.

# 3. మామిడిపండ్లు

- సురవరం ప్రతాపరెడ్డి

## రచయిత పరిచయం

సురవరం ప్రతాపరెడ్డి గారు తెలుగు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక వైతాళికుడు. ఈయన మహబూబ్ నగర్ జిల్లా, గద్వాల సంస్థానంలోని బోదవెల్లి గ్రామంలో జన్మించారు. వీరి తల్లి దండ్రులు రంగమ్మ, నారాయణ రెడ్డి ఈయన తెలంగాణలో తొలి తెలుగు పత్రిక " గోల్కొండ పత్రిక"కు వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేశారు. పత్రికా సంపాదకుడిగా మాత్రమే గాక సామాజిక కార్యకర్తగా, సాహిత్య కారునిగా, తెలుగుజాతి చరిత్రలో బహుముఖప్రజ్ఞాశాలిగా చిరస్మరణీయమైన సేవలందించారు.

తెలంగాణమున కవులు లేరు అనే విమర్శకు ధీటుగా, కవిత్వం ఒక ప్రాంతం సొత్తు కాదని తెలంగాణలో కవులు ఉన్నారని నిరూపిస్తూ 1934 సం॥లో గోల్కొండ కవుల సంచికను ప్రచురించి, తెలంగాణ కవుల సృజనాత్మకతను, వారి రచనలను వెలుగులోనికి తెచ్చారు.

వీరు రచించిన " ఆంధ్రుల సాంఘిక చరిత్ర" అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

## పాఠ్యభాగ సందర్భం

ప్రస్తుత పాఠ్యభాగం "సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు" అనే గ్రంథంలోని రెండవ భాగము నుండి గ్రహించబడిన " మామిడిపండు" పాఠ్యాంశము లోనిది.

పండ్లు అన్నింటిలో రారాజు మామిడి పండు. అందరికీ ఇష్టమైన పండు. తినాలని ఆసక్తి లేని వారికి సైతం ఈ పండు వంక చూస్తే చాలు మనస్సులో మామిడి పండును తినాలనే కోరిక కలుగుతుంది. మరి అలాంటి మామిడి పండు గురించి మనకు తెలియని ప్రత్యేకతలు, ఎన్నో ఆసక్తికరమైన విషయాలను మనం ఈ పాఠం ద్వారా తెలుసుకుందాం.

**పాఠ్యభాగ సారాంశం**

మనదేశంలో లభించే అన్నీ పండ్లులో కెల్లా ఉత్తమమైన ఫలం అన్ని పండ్లలో కెల్లా రారాజు అనదగిన పండు మామిడి పండు. ప్రతి పండుకి రుచి ఉన్నా, మామిడి పండు మాత్రం ఫలజాతిలో చక్రవర్తి లాంటిది. ఈ మామిడి చెట్లు శీతల ప్రదేశాలలో పెరగవు. ఇవి ఉష్ణ మండల ప్రాంతాలలోని ఎర్ర మట్టి నేలలో పెరుగుతాయి.

మామిడి పండును సంస్కృతంలో ఆమ్రం, చూతం, రసాలం, సహకారం అని పిలుస్తారు. హిందీ ఉర్దూలలో 'ఆమ్' అని పిలుస్తారు. దక్షిణ భారతదేశంలో మాంగాయి, మావికాయ, మాగాయ అని పిలుస్తారు.

మనదేశం వర్తకులు వ్యాపారం కోసం వెళ్ళినపుడు ఈ పండు రుచిని విదేశాలలో వ్యాప్తి చేశారు. మామిడి పండు జన్మస్థానం మన "హిందూదేశం" (భారతదేశం). ఈ పండు సుమారు 4000 సంIIరాల క్రితం నుండి మన దేశంలో ఉన్నట్లు తెలుస్తుంది. కాళిదాసు తన కవిత్వంలో మామిడి పండ్లను వర్ణించాడు.

భారతదేశాన్ని ముస్లీములు పరిపాలిస్తున్న కాలంలో ఈ చెట్లపైన అనేక పరిశోధనలు చేశారు. పిచ్చి తుగ్లక్‌కు ఉన్న పిచ్చిలతో మామిడిపండు పిచ్చి ఒకటి. "బాబరు" కి కూడా ఈ పండంటే చాలా ఇష్టం. అక్బరు అనేక మామిడి పండ్ల తోటలను పెంచాడు. పోర్చుగీసు, ఫ్రెంచ్ వారు కొత్త రకాలైన మామిడి పండ్లను ఉత్పత్తి చేసేవారు.

దాదాపుగా మామిడి పండ్లలో 500 రకాలు ఉన్నాయి. అందులో 122 రకాలు మన హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో దొరుకుతాయి. భారత దేశంలో బొంబాయి, బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రతెలంగాణ మైసూరు ప్రాంతాలలో మామిడి పండ్లు లభిస్తాయి. బీదరు జిల్లాలోని కోహీరు ప్రాంతం మామిడి పండు జన్మ స్థలమని కొందరి అభిప్రాయం. కర్నూల్ జిల్లాలోని బనగాన్‌పల్లి మామిడి పండు ప్రత్యేకమైనది.

మామిడి పండ్లలో నిమ్మకాయ సైజు నుండి గుమ్మడి కాయసైజు వరకు పండ్లు లభిస్తాయి. మామిడి ఆకు, పూత, కాయలు, పండ్లు అన్ని సువాసన భరితమైనవే. హిందువులు తమ శుభకార్యాలలో, పండుగ రోజుల్లో మామిడి ఆకులతో అలంకరణ చేస్తారు. మామిడిలో అనేక ఔషధమైన గుణాలు ఉన్నాయి. ఈ కాయలను ఊరగాయగా వాడతారు. పప్పు, చారు, కూరల్లో ఉపయోగిస్తారు.

హైదరాబాద్ రాజ్యంలో 23910 ఎకరాల్లో 17 లక్షల చెట్లు ఉన్నాయి. మామిడి పండ్లలో ఎ,బి విటమిన్లు లభించే బలవర్ధకమైన ఆహారం.

పూర్వం పర్షియా దేశం నుండి ఒక సర్దార్ భారతదేశానికి వచ్చాడు. మన మామిడి పండు రుచిని సంతృప్తికరంగా ఆస్వాదించి తిరిగి తన దేశం వెళ్ళిపోతాడు. అక్కడ ఉన్న "పాదుషా" ఈ మామిడి పండు రుచి ఎలా ఉంటుందో చెప్పమని అడిగాడు. అప్పుడు ఆ సర్దార్, ఒక వ్యక్తి పొడవైన గడ్డానికి తేనె పెట్టించి, ఆ గడ్డాన్ని రుచి చేస్తే మామిడి పండు రుచి కొంత వరకు తెలుసుకోవచ్చు అన్నాడట. ఇది హాస్యం తెప్పించే కథ. ఇందులో కొంత వాస్తవం కూడా వుంది.

మామిడి పండులో ఔషధగుణాల గూర్చి కానీ, ఉపయోగాల గురించి గానీ, వైద్య శాస్త్రంలో మామిడి ఉపయోగాలు అనే అంశాల గురించి మళ్ళీ మళ్ళీ చర్చించాల్సిన అవసరం లేదు. అన్ని పండ్లలోకెల్లా చక్రవర్తి అనదగిన పండు ఈ మామిడిపండు. ఎలాంటి వారినైనా తన రుచితో ఆకర్షించతగ్గి ఫలరాజు మామిడి అనడంలో అతిశయోక్తి లేదు.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**Q1. పండ్లలో రారాజు మామిడిపండు – సమర్థించండి?**

**లేదా**

**మామిడి పండు పుట్టు పూర్వోత్తరాలు, చరిత్రను వివరించండి?**

**జవాబు:**

పాఠ్యభాగ సారాంశం మొత్తం చదవండి.

# 4. మాఊరు పోయింది

- దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

## రచయిత పరిచయం

దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిగారు తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం సమీపంలోని చంద్రంపాళెం అనే గ్రామంలో జన్మించారు. వీరి తల్లి దండ్రులు సీతమ్మ, తమ్మన్నశాస్త్రి. వివిధ కళాశాలలో తెలుగు అధ్యాపకుగాను, హైదరాబాద్ ఆకాశవాణిలో పనిచేశారు. భావకవితోద్యమంలో నాయకుడుగా నిలబడి, శ్రీశ్రీతో పాటు ఎందరో యువకవులను ప్రభావితం చేసిన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిగారు తెలంగాణ సాహిత్యంలో "ఆంధ్రాషెల్లీ" గా పేరు గాంచారు. బ్రహ్మసమాజ సిద్ధాంతంపట్ల ఆకర్షితుడై వారి కోసం ప్రార్థనా గీతాలను రచించాడు. చలన చిత్రాలకు పాటలు రాసి, సినిమా పాటలకు సాహిత్య పరిమళాలను అందించారు.

మహావక్తగా సాహితీ అభిమానులను అలరించిన కృష్ణశాస్త్రి గారి గళం మూగబోయింది. అయినా కూడా "మూగబోయిన నా గొంతు నందు కూడా నిదురవోయిన సెలయేటి రొదలు గలవు" అంటూ తన రచనలను కొనసాగించారు. కృష్ణశాస్త్రిగారి పద్య,గేయ శైలికన్నా వచన శైలి చాలా విలక్షణమైనది. కృష్ణశాస్త్రి గారిని భారత ప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదుతో సత్కరించింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదుతోసత్కరించింది.

కృష్ణపక్షం, ప్రవాసము, ఊర్వశి అనే పద్యకృతులను రచించాడు. 1980వ సం॥లో మరణించారు.

## పాఠ్యభాగ ఉద్దేశ్యం

ప్రసుత్తం పల్లెటూరిలోని ప్రజలు బ్రతుకు తెరువు కోసం, ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వలస వెళుతున్నారు. ఈ పరిస్థితుల వల్ల పల్లె ప్రజల జీవనంపై పట్టణ ప్రభావం పడుతుంది. రోజువారి ఆహారపుటలవాట్లు, అభిరుచులూ, సంస్కృతి సంప్రదాయాలు, విలాసవంతమైన జీవన విధానాలు అన్నీ ఇవాళ గ్రామీణ వాతావరణములోని ప్రవేశించాయి. ఊరు కూడా కృత్రిమ సాగులను సంతరించుకొని అందుకు అనుగుణంగా మారిపోతుంది.

ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) జరగని ఆ పాత రోజులలో ఊరిని చూసిన కృష్ణశాస్త్రిగారు తన ఊరికి వెళ్ళాలని బయలు దేరి తీరా అక్కడికి వెళ్ళిన తరువాత వారి జ్ఞాపకాలలో ఉన్న ఊరి ఆనవాళ్ళు ఏవీ ప్రస్తుతం కన్పించక పోయేసరికి "మా ఊరుపోయింది" అని తీవ్ర ఆవేదన చెందుతాడు. ఈ నేపథ్యంలోనే మనందరికి వారి ఊరి జ్ఞాపకా నందిస్తూ మన ఊరిని గుర్తు చేస్తూ ఈ పాఠ్యాంశం అందించాడు. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మనం పుట్టిన ఊరిని మరచిపోవద్దు. మన జన్మకి చిరునామా ఇచ్చిన  ఊరు చిరు ఆశతో నీ వైపు చూస్తుంది. అయిన వాళ్ళు దూరం అయితే మనకు గుర్తు మన ఊరే అనే సందేశాన్ని ఈ కథ అందిస్తుంది.

ప్రస్తుత పాఠ్యభాగము "పుష్పలావికలు" అనే వ్యాస సంపుటిలోని " మా ఊరు పోయింది" అనే పాఠ్యాంశం లోనిది.

**పాఠ్యభాగ సారాంశం**

కృష్ణశాస్త్రిగారి సొంతూరు చంద్రంపాళెం. ఆయన తన ఊరును విడిచి పట్నంలో నివాసం ఉంటున్నాడు. పట్నం జీవనానికి అలవాటుపడ్డాడు. అతనికి ఎప్పుడు పదిమంది స్నేహితులు, మిత్రులు ఉండాలి. ఒంటరిగా జీవించలేడు. కృష్ణశాస్త్రిగారికి తన స్వంత ఊరికి వెళ్ళాలనే ఆలోచన వచ్చింది. ఇన్నాళ్లూ పుట్టి పెరిగిన ఊరంతా కళ్ల ముందు కదలాడింది. మనం పుట్టి పెరిగిన ఊరు తల్లి లాంటిది. అక్కడి చెట్టు, పుట్టా, పంటచేలై మామిడి తోటలు, రామునిగుడి, రచ్చబండ ఇవన్నీ మనసులో మెదిలాయి. రామయ్య కాపు, కామయ్య మాష్టారు.హరికథ చెప్పే శాస్త్రి గారు రామభజన చేయించే శ్రీరాములు, భక్తి పారవశ్యంలో మునిగిపోయే జియ్యన్న లాంటి వారందరూ ఒకరి తరువాత ఒకరు పలకరిస్తున్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరికీ తమ ఊరితో మంచి అనుబంధం వుంటుంది. పరిస్థితుల ప్రభావమో, కాలం విధించిన శాపమో తెలీదుకానీ ఊరికి దూరంగా బ్రతకడం మనస్సుకు కష్టమనిపించే విషయం.

మా ఊరిలో రెండె చెరువులు ఉన్నాయి. ఒకటి ఉత్తరాన, మరొకటి దక్షిణాన ఉన్నాయి. అందులో చేప పిల్లలు ఆనందంతో ఈదుతూ వుంటాయి. సూర్యోదయానికి మా ఊరు నిద్రలేస్తుంది. చెరువు గట్టు ప్రక్కనే మా ఇల్లు వుంది. మా ఇంటి వెనకాలదివాణం (జమీందారులు నివసించే పెద్ద భవనం) ఉంటుంది. ఈ దివాణాన్ని రాతిగోడలతో నిర్మించారు. అక్కడక్కడ పగుళ్ళ మధ్యన రావి మొలకలు ఉండేవి. దివాణానికి ఎదురుగా రావి చెట్టు. ఆ ప్రక్కనే రాముల వారి గుడి. రావి చెట్టు క్రింద పెద్ద అరుగు ఉంటుంది. ఆ అరుగు మీదనే మా ఊరి ప్రజలు మాట్లాడుకునేవారు . మా ఊరి సంగతులన్నీ ఈ రావి చెట్టుకు తెలుసు. ఆ అరుగు ఎన్నో సంఘటనలకి ప్రత్యక్ష సాక్షి. మా ఇంటి ముందున్న ఖాళీ స్థలంలో తొమ్మిది తరువాత రామశాస్త్రి గారు పురాణం చెప్పేవారు. వారి ముందు  వ్యాస పీఠం, ఆ పీఠం మీద మహాభారత గ్రంథం, ఆ పక్కనే వెలుగుతున్న ఆముదపు దీపం, ఎదురుగా మా ఊరి ప్రజలు దుప్పట్ల ముసుగులు వేసుకొని పురాణాన్ని వినేవారు. ఆకాశంలో మెరిసే చుక్కలు, క్రింద వింటున్న శ్రోతలు, అప్పుడప్పుడూ వెలిగించే చుట్టనిప్పు, మహాభారతం వింటున్నట్లు ఆముద దీపం తల అటూ ఇటూ ఊపుతున్నట్లుండేవి.

మా ఊర్లోని వారందరూ అన్నా, తమ్ముడూ, పిన్నీ, వదినా అంటూ ఆత్మీయ బంధాల మధ్య ఒకే కుటుంబ సభ్యుల్లాగా బ్రతుకుతారు.  మా రంగయ్య కాపు ఇంటి పక్కన పద్మశాలి మాదన్న ఇల్లు. ఈ ఇంటికి కొంత దూరంలోనే కావయ్య మాష్టారు బడి. ఇవన్నీ కండ్ల ముందు తిరిగాయి.

మా బడి ప్రక్కన శ్రీరాములు అంగడి, ఊరి ప్రజల చేత రామభజన చేయించడంలో శ్రీరాములు గారికి మంచిపేరు వుంది. మా ఊరిలో జియ్యన్న అనే భక్తుడు కూచి మంచి తిమ్మనకవి లాంటి కవులు ఉన్నారు. మా ఊరికి ప్రక్కనే మరో పెద్ద ఊరు. దానే పట్నం అంటారు. అక్కడ మమ్మల్ని పరిపాలించే రాజు గారు వుంటారు. నేను, మాపెదనాన్న, నాన్నగారితో కలసి రంగయ్య వీపు మీద ఎక్కి పట్నం  వెళ్లే వాణ్ణి. అలా వెళుతున్నపుడు మా నాన్నగారు అమరం, రఘువంశం చెప్పేవారు. ఆ ఊర్లో రెండు దేవాలయాలు ఉన్నాయి. ఒకటి శివాలయం మరొకటి మాధవదేవుని ఆలయం. ఆ ఊరి ప్రజలు ఒకప్పుడు దేవాలయాలవైపు, రాజుగారి ఇంటివైపు వెళ్లేవారు. కానీ వీరందరూ ఇప్పుడూ పంచదార ఫ్యాక్టరీ వైపు వెళుతున్నారని తెలిసింది. ఇలా మా ఊరికి సంబంధించిన ఆలోచనల మధ్య ఊరికి వెళ్ళాను. అక్కడ ఒకర్ని పిలిచి చంద్రం పాలెంకు దారి ఇదేనా? అని అడిగాను. ఆ టూరింగ్ సినిమా టాకీస్ కనిపిస్తుందే, అటు వైపే ఊరు అని చెప్పారు. నేను త్వరగా మా ఊరి వైపు వెళ్ళాను. కానీ ఆశ్చర్యం! అక్కడ మా చంద్రం పాలెం లేదు.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**Q1. " మాఊరు పోయింది" లో దేవులపల్లి వర్ణించిన గ్రామీణ వాతావరణం తెలపండి?**

**జవాబు:**

పాఠ్యాంశ సారాంశాన్ని చదవాలి

# UNIT IV ఛందస్సు

## ఛందస్సు

పద్య లక్షణాలను, పద్య నిర్మాణాన్ని వివరించే శాస్త్రాన్ని ఛందస్సు అంటారు. గణాల కూర్పుతో పద్యపాదాలు ఏర్పడతాయి.

గణాలు – లఘువు – I

గురువు – U –లనే చిహ్నాలతో వుంటాయి.

గురు, లఘువుల నియమిత కలయికను 'గణము' అంటారు.

చిటికె వేసినంత సేపు పలికే అక్షరాలను లఘువు – I అంటారు.

రెండు చిటికెలు వేసినంత సేపు పలికే అక్షరాలను గురువు – U అంటారు.

పద్యాలు ప్రధానంగా 3 రకాలు

1) వృత్తాలు 2) జాతులు 3) ఉపజాతులు

I. వృత్తపద్యాలలో ప్రధానంగా ఏడు వున్నాయి. అవి

1. ఉత్పలమాల 2. చంపక మాల 3. శార్దూలం 4. మత్తేభం
5. తరళం 6. స్రగ్ధర 7. మహాస్రగ్ధర

II. జాతులు

1. కందం 2. ఉత్సాహం 3. ద్విపద

III. ఉపజాతులు

ఆటవెలది తేటగీతి సీసం

**1. ఉత్పలమాల**

**లక్షణాలు :**

1. ఈ పద్యము నందు నాలుగు పాదములు ఉంటాయి.
2. ప్రతి పాదము నందు భ ర న భ భ ర వ – అనే గణాలు వస్తాయి.
3. ప్రతి పాదములో 20 అక్షరాలు వుంటాయి.
4. ప్రతి పాదములోని 10వ అక్షరము యతిమైత్రి కలిగి ఉంటుంది.
5. ప్రాసనియమం కలిగి వుంటుంది.

**ఉదా–1:** ఓక మలాప్తయో వరద యోప్రతిపక్ష విపక్ష దూరకు / య్యో

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| ఓకమ | లాప్తయో | వరద | యోప్రతి | పక్షవి | పక్షదూ | రకు |
| భ | ర | న | భ | భ | ర | వ |

పై పద్యపాదంలోని మొదటి అక్షరం – ఓ తో

పదవ అక్షరం – యో తో – యతి మైత్రి చెల్లినది.

కాబట్టి ఇది ఉత్పలమాల పద్యము.

**ఉదా-2:** ఆపద లందుధైర్య గుణ మంచిత సంపద లందుఁదాల్మియున్

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| UII | UIU | III | UII | UII | UIU | IU |
| ఆపద | లందుధై | ర్యగుణ | మంచితే | సంపద | లందుదా | ల్మియున్ |
| భ | ర | న | భ | భ | ర | వ |

ఉత్పలమాల

పైపద్యపాదములో మొదటి అక్షరము - ఆ తో

10వ అక్షరము -మంతో - యతిమైత్రి చెల్లినది.

**2. చంపకమాల**

**లక్షణాలు :** ఈ పద్యములో నాలుగు పాదములు ఉంటాయి.

ప్రతిపాదానికి వరుసగా న జ భ జ జ జ ర అనే గణాలు వస్తాయి.

ప్రతిపాదంలోనూ 21 అక్షరాలు ఉంటాయి.

11వ అక్షరము యతిమైత్రి చెల్లుతుంది.

**ఉదా-1:** జనకుని భంగి రామనృప చంద్రుని నన్నును దల్లిమాఱుగాఁ

జనకుని భంగి రామనృప చంద్రుని నన్నును దల్లి మాఱుగాఁ

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| III | IUI | UII | IUI | IUI | IUI | UIU |
| న | జ | భ | జ | జ | జ | ర |

చంపకమాల

ఇందు మొదటి అక్షరము - జ తో

11వ అక్షరము - చ తో యతిమైత్రి చెల్లినది.

**ఉదా-2:** మకరముఖాంతరస్థమగు మానికమున్ బెకలింపవచ్చుఁబా

మకరముఖాంతరస్థమగు మానికమున్ బెకలింపవచ్చుఁబా

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| III | IUI | UII | IUI | IUI | IUI | UIU |
| న | జ | భ | జ | జ | జ | ర |

చంపకమాల

పైపాదము నందు 1వ అక్షరము - మతో

11వ అక్షరము - మాతో యతిమైత్రి చెల్లినది.

**3. శార్దూలం**

**పద్యలక్షణాలు :**

1. ఈ పద్యానికి నాలుగు పాదాలు ఉంటాయి.
2. ప్రతిపాదంలోను మ స జ స త త గ అనే గణాలు వస్తాయి.
3. ప్రతి పాదంలోను 19 అక్షరాలుంటాయి.
4. 13వ అక్షరము యతిమైత్రికి చెల్లుతుంది.
5. ప్రాసనియమం ఉంది.

**ఉదా-1:** ఆకాశంబున నుండి శంభుని శిరంబం నుండి, శీతాద్రి సు / శ్లో

ఆకాశంబున నుండి శంభుని శిరంబందుండి శీతాద్రిసు

| UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |
|---|---|---|---|---|---|---|
| మ | స | జ | స | త | త | గ |

శార్దూలము

ఈ పాదము 1వ అక్షరము - ఆ తో

13వ అక్షరము - బ తో - యతిమైత్రి చెల్లును.

**ఉదా-2:** ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై

ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై

| UUU | IIU | IUI | IIU | UUI | UUI | U |
|---|---|---|---|---|---|---|
| మ | స | జ | స | త | త | గ |

శార్దూలం

పైపద్యపాదంలోని 1వ అక్షరం - ఆ తో

13వ అక్షరం - ఘ్నాతో- యతిమైత్రి చెల్లినది.

**4. మత్తేభం**

**పద్యలక్షణాలు :**

1. ప్రతి పద్యములో నాలుగు పాదాలు వుంటాయి.
2. ప్రతి పాదానికి స భ ర న మ య వ అనే గణాలు వస్తాయి.

3. ప్రతి పాదానికి 20 అక్షరాలు వుంటాయి.

4. ప్రతి పాదంలోని 14వ అక్షరంతో యతిమైత్రి చెల్లుతుంది.

5. ప్రాస నియమం కలిగి వుంటుంది.

**ఉదా-1:** అలవైకుంఠ పురంబులో నగరిలో నామూల సౌధంబు దా

అలవైకుంఠపురంబులో నగరిలో నామూల సౌధంబుదా

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| స | భ | ర | న | మ | య | వ |

మత్తేభం

పద్యపాదంలోని మొదటి అక్షరం - అతో

14వ అక్షరం - నాతో - యతి మైత్రి చెల్లినది.

**ఉదా-2:** సిరికిం జెప్పఁడు శంఖచక్ర యుగముం జేదోయి సంధింపఁడే

సిరికిం జెప్పడు శంఖచక్ర యుగముంజేదోయి సంధింపడే

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| స | భ | ర | న | మ | య | వ |

మత్తేభం

పద్యపాదం మొదటి అక్షరం - సి - తో

14వ అక్షరం - జే - తో - యతిమైత్రి చెల్లినది.

**5. తరళం**

**పద్యలక్షణాలు :**

1. ప్రతి పద్యములో నాలుగు పాదాలు వుంటాయి.

2. ప్రతి పదాము నందు వరుసగా న భ ర స జ జ గ

3. ప్రతి పాదానికి 19 అక్షరాలు ఉంటాయి.

4. 12వ అక్షరం యతి మైత్రి కలిగి వుంటుంది.

5. ప్రాస నియమం ఉంటుంది.

**ఉదా-1:** ప్రవిమ లాగమ తత్త్వవే దితపః ప్రబాసి జగత్త్ర యీ

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| III | UII | UIU | IIU | IUI | IUI | U |
| స | భ | ర | స | జ | జ | గ |

పై పద్యమందు మొదటి అక్షరం 'ప్ర' కు, 12వ అక్షరం 'పః' కు యతిమైత్రి.

**ఉదా-2:** శివకరుండు హితోపదేశము సేయగాగదువేద్కతో

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| III | UII | UIU | IIU | IUI | IUI | U |
| స | భ | ర | స | జ | జ | గ |

పై పద్యపాదము నందు మొదటి అక్షరము 'శి'కు 12 వ అక్షరము 'సే' కు యతి మైత్రి చెల్లినది.

**1. కందం**

**పద్యలక్షణాలు :**

1. కందపద్యమునకు నాలుగు పాదాలు ఉంటాయి.
2. 1,2 పాదములను పూర్వార్థమనీ, 34 పాదములను ఉత్తరార్థమని అంటారు.
3. 1,3 పాదాలలో మూడేసి గణములు, 2,4 పాదాలలో ఐదేసి గణములు చొప్పున పద్యము నందు మొత్తం 16 గణములు ఉంటాయి.
4. ఈ పాదములోని గణాలను నల గగ భ జ స అను గణములచే పూరించాలి.
5. 1-3 పాదములలో యతి ఉండదు.
6. 2,4 పాదములలో మొదటి, నాల్గవ గణముల మొదటి అక్షరాలతో యతిమైత్రి పాటించాలి.
7. ప్రాసనియమం ఉండాలి.
8. ప్రాసయతి ఉండదు.
9. 2,4 పాదాల చివర గురువు తప్పక ఉండాలి.
10. బేసి గణములలో అనగా 1, 3, 5, 7, గణములలో 'జ' గణము ఉండరాదు.
11. 6వ గణము 'జ' గణము గాని, నలముగాని తప్పక ఉండాలి.

| | | |
|---|---|---|
| UU | IUI | UII |
| నానా | ధుక్షేమ | మంతయు |
| గగ | జ | భ |

| | | | | |
|---|---|---|---|---|
| U I I | U U | I U I | I I I I | U U |
| దీనిధి | నీచే | త వింటే | దెలియగ | నైనన్ |
| భ | గగ | జ | నల | గగ |

| | | |
|---|---|---|
| U I I | U I I | U I I |
| నీనిజ | రూపము | చూడక |
| భ | భ | భ |

| | | | | |
|---|---|---|---|---|
| నేనా | రత్నంబు | బునమ్మి | నీకీ | యజుమీ |
| UU | UU | I U I | UU | I I U |
| గగ | గగ | జ | గగ | స |

**వివరణ :** 1, 4 గణాల మొదటి అక్షరంతో యతి మైత్రి చెల్లినది.

రెండవ పాదం మొదటి అక్షరం 'దే' – కు, నాల్గవ గణం మొదటి అక్షరం 'దె' – తో యతి మైత్రి చెల్లినది.

**సీసము**

**పద్యలక్షణాలు :**

1. సీస పద్యంలో నాలుగు పాదములు ఉంటాయి.
2. ప్రతి పాదము నందు 6 ఇంద్ర గణములు, 2 సూర్యగణములు ఉంటాయి.
3. 1,3 గణముల మొదటి అక్షరములకు , 5, 7 గణముల మొదటి అక్షరములకు యతిమైత్రి పాటించాలి.
4. ప్రాసయతి పాటించ వచ్చు ప్రాస నియమము ఉండదు.
5. నాలుగు పాదముల చివర తేటగీతిగాని, ఆటవెలదిగానీ చెప్పవలెను. దీనినే ఎత్తు గీతి అంటారు.

**ఉదా –1:**

| | | | |
|---|---|---|---|
| U I U | I I I I | I I U I | I I U I |
| అర్కసం | భవునకు | నభయంబు | దయచేసి |
| ర(ఇం) | నల(ఇం) | సల (ఇం) | సల (ఇం) |
| U I I | U U I | U I | U I |
| దుందుభి | కాయమ్ము | దూల | దన్ని |
| భ(ఇం) | త(ఇం) | హ(సూ) | హ(సూ) |

ఇంద్ర గణములు -6, సూర్య గణములు, ఇన గణములు 2 వస్తాయి.

ప్రతిపాదములోను ఇంద్ర -6

సూర్య -2- వస్తాయని అర్థము.

**ఉదా -2:**

| | | | |
|---|---|---|---|
| IIUI | UUI | UIU | IIIU |
| కవిరాజు | కంఠంబు | కౌగిలిం | చెనుగదా |
| సల(ఇం) | త(ఇం) | ర (ఇం) | సగ (ఇం) |
| IIUI | IIUI | III | UI |
| పురవీధి | నెదురెండ | గడపొ | దండ |
| సల(ఇం) | సల(ఇం) | న(సూ) | హ(సూ) |

**ఆటవెలది**

**పద్యలక్షణాలు :**

1. ఇందు నాలుగు పాదాలు ఉంటాయి
2. 1,3 పాదల్లో వరుసగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్ర గణాలు
3. 2,4 పాదాల్లో వరుసగా ఐదు సూర్యగణాలు ఉంటాయి.
4. ప్రతి పాదంలో మొదటి అక్షరానికి, నాలుగవ గణం యొక్క మొదటి అక్షరానికి యతిమైత్రి పాటించాలి.
5. ప్రాసయతి చెల్లుతుంది.
6. ప్రాస నియమం ఉండదు.

**ఉదా -1:**

| | | | | |
|---|---|---|---|---|
| III | III | UI | UUI | UIU |
| కలహ | మగుట | లక్ష్మి | గావించుఁ | బ్రాణహా |
| న(సూ) | న(సూ) | హ(సూ) | త(ఇం) | ర(ఇం) |
| III | UI | UI | UI | UI |
| నియమ | జేయు | నింత | నిక్కు | వంబు |
| న(సూ) | న(సూ) | హ(సూ) | హ(సూ) | హ(సూ) |

మొదటిపాదం మొదటి అక్షరం క-కు, నాల్గవ గణం మొదటి అక్షరం గా-తో యతిమైత్రి

**తేటగీతి**

**పద్యలక్షణాలు :**

1. ఇందు నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతి పాదంలోనూ ఒక సూర్య గణం, రెండు సూర్యగణాలు, రెండు సూర్యగణాలు ఉంటాయి.

   (సూర్యుడొక్కడు, సురరాజు లిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి) అంటే ప్రతి పాదంలో ఐదు గణాలు వుంటాయి.
3. ప్రతిపాదంలో మొదటి అక్షరానికి, నాల్గవ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి
4. ప్రాసయతి పాటించవచ్చు.
5. ప్రాస నియమం లేదు.

**ఉదా -1:**

| | | | | |
|---|---|---|---|---|
| తివిరి | యిసుమున | దైలంబుఁ | దీయ | వచ్చు |
| I I I | I I I U | U U I | U I | U I |
| న | నగ | త | హ | హ |

పైపద్యపాదమందలి మొదటి అక్షరము 'తి'– కు, నాల్గవ గణం మొదటి అక్షరమైన 'ది' తో యతిమైత్రి పాటించవచ్చు.

**ఉదా -2:**

| | | | | |
|---|---|---|---|---|
| దిరిగి | కుందేటి | కొమ్ము | సాధింప | వచ్చు |
| I I I | U U I | U I U | U I | U I |
| న | త | ర | హ | హ |

పై పద్యపాదమున మొదటి అక్షరము 'ది' – కు, నాల్గవ గణం మొదటి అక్షరమైన 'ధి' తో యతిమైత్రి పాటించవచ్చు.

**ద్విపద**

**లక్షణాలు :**

1. ద్విపద పద్యంలో రెండు పాదాలు ఉంటాయి.
2. ప్రతి పాదంలో వరుసగా మూడు ఇంద్ర గణాలు, తరువాత 1 సూర్యగణం ఉంటాయి.
3. ప్రతి పాదంలో మొదటి అక్షరానికి, 3వ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి చెల్లుతుంది.

**ఉదా :**

| శివదేవు | దననొక్క | శివభక్తి | యుతుండు |
|---|---|---|---|
| I I U I | I I U I | I I U I | I I I |
| సల | సల | సల | న |
| ను విదయు | దానుబొ | రూరికేc | గుచును |
| I I I I | U I U | U I U | I I I |
| సల | సల | సల | న |

**ఉత్సాహము**

**పద్యలక్షణాలు :**

1. ఉత్సాహము అనే పద్యము నాలుగు పాదాలుంటాయి.
2. ప్రతిపాదము నందు వరుసగా ఏడు సూర్యగణాలు, ఒక గురువు ఉండాలి.
3. పాదములోని మొదటి అక్షరానికి, ఐదవ గణంలోని మొదటి అక్షరానికి యతి మైత్రి ఉంటుంది.
4. ప్రాస నియమం ఉంటుంది.

**ఉదా:**

| ధరణి | నాథ | వినుము | మధుర | ధార | లెల్ల | ప్రొద్దు | నున్ |
|---|---|---|---|---|---|---|---|
| I I I | U I | I I I | I I I | U I | U I | U I | U |
| న | హ | న | న | హ | హ | హ | గ |

1-5 గణ మొదటి అక్షరంతో యతి మైత్రి

**స్రగ్ధర**

**పద్యలక్షణాలు :**

1. ఈ పద్యం నాలుగు పాదాలు కలిగి వుంటుంది.
2. ప్రతి పాదంలోను మరభనయయయ అనే గణాలుంటాయి.
3. మొదటి అక్షరానికి 8,15 అక్షరాలకు యతి మైత్రి
4. ప్రాస నియమం ఉంటుంది. ప్రాస యతి చెల్లుతుంది.

**ఉదా:**

| గాంజీవ | జ్యారవం | బుత్కట | మయిపె | లుచంగ్ర | మ్మినన్ భీ | ముబాహా |
|---|---|---|---|---|---|---|
| UUU | U IU | UI I | I I I | I UU | I UU | I UU |
| మ | ర | భ | న | య | య | య |

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

**January / February - 2021**

**SUBJECT: TELUGU(SECOND LANGUAGE)**

**PAPER - II**

## తెలుగు

Time : 2 Hours] [Max. Marks : 80

**భాగం - ఎ (4 × 5 = 20 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు రాయండి.

1. లెక్కకు రానీయదు కార్యసాధకుడు దు:ఖంబున్ సుఖంబున్ మదిన్.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 56, Q.No. 11.

2. ఈ బికారి బ్రతకు లెన్నినాళ్ళు.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 70, Q.No. 4.

3. రాయప్రోలు సుబ్బారావు గారి నవ్య కవిత్వాన్ని క్లుప్తంగా తెల్పండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 59, కవిపరిచయం

4. మఖ్దూం సమాజాన్ని మేల్కొలిపిన విధానాన్ని కౌముది ఎలా వర్ణించాడు.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 88, Q.No. 1.

5. మామిడి పండుని ఏ ఏ భాషలోం ఏమని పిలుస్తారు - కారణాలు వివరించండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 104, సారాంశము

6. "ఏల యెఱుకలేని యితరుల యట్లనీ" – పద్యపాదమును గణవిభజన చేసి చంధో విశేషాలను తెలపండి.

**జవాబు :**

| | | | | |
|---|---|---|---|---|
| U I | I I I | U I | I I I I | U I U |
| ఏల | యెఱుక | లేని | యితరుల | యట్లనీ |
| హ | న | హ | నల | ర |

**పద్య లక్షణాలు :**

1. ఇది ఉపజాతి పద్యం.
2. ఈ పద్యములో నాలుగు (4) పాదాలుంటాయి
3. 1, 3 పాదాలలో వరుసగా 3 సూర్యగణాలు మరియు 2 ఇంద్రగణాలు ఉంటాయి.
4. 2, 4 పాదాలలో వరుసగా 5 సూర్యగణాలు ఉంటాయి.
5. ప్రతిపాదములో 1వ గణం–4వ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి ఉంటుంది.
6. ప్రాసయతిని పాటించాలి.
7. ప్రాసయ నియమం ఉండదు
8. యతి కుదరనప్పుడు ప్రాసయతి వాడవచ్చు.

7. భావుకత అందే ఏమిటి వివరించండి.

**జవాబు :**

Out of Syllabus

8. తెలుగు భాషలో అన్యభాషలు కలిసిన విధమును వివరించుము.

**జవాబు :**

Out of Syllabus

**భాగం – బి (3 × 20 = 60 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన మూడు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

9. ఈ కింది పద్యానికి సమగ్ర వ్యాఖ్యను రాయండి.

విను వీథిం జనుదేరగాంచి రమరుల్ విష్ణున్ సురారతి జీ
వన సంపత్తి నిరాకరిష్ణు గురుణావర్ధిష్ణు యోగీంద్ర హృ
ద్వన వర్తిష్ణు సహిష్ణు భక్తజన బృంద ప్రాభవాలంకరి
ష్ణు నవోఢోల్లసదిందిరా పరిచరిష్ణున్ జిష్ణు రోచిష్ణునిన్

**జవాబు :**

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| విను వీథిన్ | = | ఆకాశ వీధిలో |
| చనుదేరన్ | = | విష్ణుమూర్తి వస్తున్నప్పుడు |
| సురారాతి(సుర+అరాతి) | = | రాక్షసుల |
| జీవన | = | జీవన |
| సంపత్తి | = | భాగ్యము (రాక్షసుల అదృష్టాన్ని) |
| నిరాకరిష్ణున్ | = | పోగొట్టగల స్వభావము గలవాడు శ్రీమహావిష్ణువు |
| కరుణావర్ధిష్ణున్ | = | దయచేత వృద్ధి పొందేవాడు |
| యోగీంద్ర | = | యోగుల యొక్క |
| హృత్ + వన | = | మృదయం అనే వనం (వనసు అనే అడవి)లో |
| వర్తిష్ణున్ | = | ఉండేవాడు |
| సహిష్ణున్ | = | ఓర్పుగలవాడు |
| భక్తజన బృంద | = | భక్తుల సమూహాన్ని |
| ప్రాభవ | = | వారి వైభవాన్ని |
| అలంకరిష్ణున్ | = | వృద్ధి చేసేవాడు |
| నవ | = | క్రొత్త |
| ఊఢా | = | పెండ్లి కూతిరిలా! |
| ఇందిరా | = | లక్ష్మీదేవి చేత |

| | | |
|---|---|---|
| పరిచరిష్ణున్ | = | పరిచర్యలు పొందేవాడు (సేవలు చేయించుకొనేవాడు) |
| జిష్ణున్ | = | జయశీలము గలవాడు |
| రోచిష్ణునిన్ | = | గొప్ప కాంతిలో వెలుగుతున్న |
| విష్ణున్ | = | ఆ విష్ణుమూర్తిని |
| అమరుల్ | = | దేవతలు |
| కాంచిరి | = | చూశారు. |

**భావము :**

రాక్షసుల జీవన భాగ్యము (వారి అదృష్టం)ను పోగొట్ట గలవాడు, దయతో యోగీశ్వరుల హృదయవనములో విహరించేవాడు, సహనంతో భక్తుల గొప్పతనాన్ని పెంచేవాడు! క్రొత్త పెండ్లి కూతిరిలా వెలుగుతున్న లోక్ష్మదేవి చేత సేవలు పొందేవాడు. నిరంతరము జయశీలంతో శ్రీమహావిష్ణువు ఏనుగును (గజేంద్రుడిని) రక్షించేందుకు ఆకాశమార్గంలో వస్తున్నప్పుడు దేవతలందరు చూశారు అని భావం.

10. ఈ కింది పద్యానికి సమగ్ర వ్యాఖ్యను రాయండి.

రవికుల వార్ధిచంద్రుఁడగు రాముని సేమము చాల వింటి నా

వివిధములైన పాట్లు వృథివీపతికిం దగఁజెప్పఁగల్గెనేఁ

డవిరళభంగి నీవలన నచ్చుగ నే నుపకార మేమియం

దవిలి యెనర్పలేను వసుధాస్థలి వర్థిలు బ్రహ్మకల్పముల్

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 27, Q.No. 2.

**ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానము రాయండి.**

11. అంతర్నాదములో ప్రకటించిన ఆత్మవిశ్వాసాన్ని తెల్పండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 68, Q.No. 1.

12. "అల్విదా" స్మృతి గీతంలో కౌముది ముఖ్దాం ఎలా చిత్రించాడు?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 88, Q.No. 1.

**ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానము రాయండి.**

13. యుగాంతం ఆధారంగా స్వామి వృత్తాంతాన్ని తెలియజేయండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 96, Q.No. 1.

14. 'మా ఊరు పోయింది' అను పాఠ్యాంశం ఆధారంగా దేవులపల్లి తన ఊరు గురించి చెప్పిన విశేషాలు.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 108, Q.No. 1.

**ఈ కింది పేర్కొన్న ఛందస్సులను, ఉదాహరణలతో లక్ష్య లక్షణ సమన్వయం తెలపండి.**

15. (ఎ) ఉత్పలమాల (బి) ద్విపద (సి) తేటగీత

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 109, 1 bit

యూనిట్-3, పేజీ నం. 116, 10 bit

యూనిట్-3, పేజీ నం. 116, 9 bit

**ఈ కింది ఇవ్వబడిన పద్యపాదాలను గణవిభజన చేసి, ఛందో విశేషాలను తెలపండి.**

16. (ఎ) ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రుస్తులై

(బి) నీ నిజరూపము చూడక నేనారత్నంబు సమ్మి నీ కీయఁజుమీ

(సి) రామునిడా గురించి నిను రావణుఁడెత్తుక వచ్చువేళ నీ

**జవాబు :**

(ఎ)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I I U | I I U | U U I | U U I | U |
| ఆరంభి | ంపరునీ | చమాన | వులువి | ఘ్నాయాస | సంత్రస్తు | లై |
| మ | స | జ | స | త | త | గ |

పై పద్యపాదములో మొదటి 'లా' అనే అక్షరానికి, 13వ అక్షరమైన 'ఘూ' అనే అక్షరానికి యతమైత్రి సరిపోయింది. కాబట్టి ఇది శార్దూల పద్యపాదము.

(బి)

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| U I I | U I I | U I I | U U | U U | I U I | U U | I I U |
| నీ నిజ | రూపము | చూడక | నే నా | రత్నర | బునమ్మి | నీ కీ | యజుమీ |
| భ | భ | భ | గ గ | గ గ | జ | గ గ | స |

1, 3, 5, 7 లో 'జ' గణం లేదు.

6వ గణంలో 'జ' గణం ఉంది.

(సి)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| రాముని | డాఁగురిం | చినిను | రావణుఁ | డెత్తుక | వచ్చువే | ళనీ |
| భ | ర | న | భ | భ | ర | వ |

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

## May / June - 2019

## SUBJECT: TELUGU(SECOND LANGUAGE)

## PAPER - II

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం – ఎ (5 × 4 = 20 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఈ క్రింది నాలుగు పదాలు విడదీసి సంధి పేర్లు రాయండి.

    1. శరణార్థి 2. అక్కోమలి 3. మహోదధి 4. సోమయ్య

**జవాబు :**

Out of Syllabus

2. ఈ క్రింది రెండు సంధులకు లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

    1. వృద్ధి సంధి 2. గసడదవాదేశ సంధి

**జవాబు :**

Out of Syllabus

3. ఈ క్రింది నాలుగు సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి ఏ సమాసాలో తెలపండి.

    1. లోకబాంధవుడు 2. పాలనవ్వు 3. మహోగ్రతపము 4. కలిపి లేములు

**జవాబు :**

Out of Syllabus

4. ఈ క్రింది రెండు సమాసాలకు లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

    1. విశేషణ పూర్వపద కర్మధారయం 2. ద్వంద్వ సమాసం

**జవాబు :**

Out of Syllabus

5. 'అల్విదా' కవిత ప్రత్యేకత

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 88, Q.No. 1.

6. పండ్లలో రారాజు మామిడిపండు - సమర్థించండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 105, Q.No. 1.

7. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. | అంతర్నాదము | [ ] | (ఎ) పోతన |
| 2. | రోడ్డురోలర్ | [ ] | (బి) ఏనుగు లక్ష్మణకవి |
| 3. | భోగినీ దండకం | [ ] | (సి) సురావరం ప్రతాపరెడ్డి |
| 4. | సుభాషిత రత్నావళి | [ ] | (డి) దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి |
| 5. | ఎంకన్న | [ ] | (ఇ) దాశరథి కృష్ణమాచార్యులు |
| 6. | ఆంధ్రా షెల్లీ | [ ] | (ఎఫ్) సందగిరి ఇందిరాదేవి |
| 7. | హాస్య తోరణం | [ ] | (జి) పాకాల యశోదారెడ్డి |
| 8. | గోల్కొండ కవుల సంచిక | [ ] | (హెచ్) పేర్వారం జగన్నాథం |

**జవాబు :**

| | | | |
|---|---|---|---|
| 1. (ఇ) | 2. (హెచ్) | 3. (ఎ) | 4. (బి) |
| 5. (జి) | 6. (డి) | 7. Out of Syllabus | 8. (సి) |

8. ఈ క్రింది వాక్యాల ఆధారంగా ఒక చిన్న కథను ఊహిస్తూ వ్రాయండి.

'పుస్తక పఠనం మనిషిని సంస్కరిస్తుంది. మంచి పుస్తకాలు సేకరించడం నిజంగా ఒక సవాలే. పుస్తక ప్రదర్శనం ఒక మహత్తర అవకాశం'.

**జవాబు :**

Out of Syllabus

**భాగం – బి (5 × 12 = 60 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన మూడు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

9. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యానికి సమగ్ర వాఖ్యను రాయండి.

అల వైకుంటపురంబులో నగరిలో నామూలసౌధంబు దా
వల మందార వనాంతరామృతసర: ప్రాంతేందుకాంతోపలో
తృల పర్యంక రమావినోది యగు నాపన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము 'పాహి పాహి' యనఁ గుయ్యాలించి సంరంభి యై

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 4, Q.No. 3.

లేదా

రవికుల వార్ధిచంద్రుఁడగు రామునిసేమము చాల వింటి నా
వివిధము లైనపాట్లు పృథివీపతికిం దగఁ జెప్పఁ గల్గె నేఁ
డవిరళభంగి నీవలన నచ్చుగ నే నుపకార మేమియుం
దవిలి యొనర్ప లేను వసుధాస్థలి వర్థిలు బ్రహ్మకల్పముల్

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 27, Q.No. 2.

10. క్రింది వానిలో 'అ' – భాగం నుండి రెండింటికి 'ఆ' – భాగం నుండి రెండింటికి సందర్భసహిత వాఖ్యాలు రాయండి.

**అ – భాగం**

1. సందేహ మయ్యెఁ గరుణావార్ధీ!

**జవాబు :**

యూనిట్–1, పేజీ నం. 15, Q.No. 5.

2. ధిక్కారించిరో దుర్జనుల్

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 17, Q.No. 9.

3. బలుకునప్పుడు సున్నాఁడఁ బాదపమున

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 33, Q.No. 1.

4. ప్రకృతి సిద్ధ గుణంబులు సజ్జనాళికిన్

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 55, Q.No. 8.

**ఆ - భాగం**

1. జల ధారల్ చల్లి చల్లార్చెదన్

**జవాబు :**

**కవి పరిచయం :**

ఈ వాక్యము దాశరథి గారు రచించిన "అగ్నిధార" అనే కవిత సంపుటిలోని "అంతర్నాదము" అనే పాఠ్యాంశములోనిది.

**సందర్భము :**

నా పాటలతో చైతన్యం అనే అగ్నిని రగిల్చిన తరువాత ప్రజలలోఓ మార్పు వస్తుందని చెప్పిన సందర్భంలోనిది.

**భావము :**

వేడి ఎక్కిన వాతావరణాన్ని నీటిని చల్లి చల్లబరుస్తాను అని భావము.

**వ్యాఖ్యానము :**

పీడించే దౌర్జన్యపరుల స్వభావము ఎర్రగా వేడిగా ఉంటుంది. ప్రజల కన్నీటి ధారలతో ఆ వేడిని చల్లబరుస్తాను అని కవి ఆలోచన.

2. ఎతం పీల్చినా గాలికి ఎప్పుడైన కోత వున్నదా?

**జవాబు :**

**కవి పరిచయం :**

ఈ వాక్యము డాక్టర్. సి. నారాయణరెడ్డి గారు రచించిన 'ప్రపంచపదులు' అనే పాఠ్యాంశంలోనిది.

**సందర్భము :**

మనం ప్రారంభించే ఏ పని అయినా ఉత్సాహంగానే పూర్తి చేయాలి గాని, నీరసం వస్తుందని ఆ పనిని మధ్యలో ఆపవద్దని చెప్పిన సందర్భంలోనిది.

**భావము :**

1. భూమిని ఎంత దున్నినా కలత పడకుండా బంగారు పంటలని అందిస్తుంది అని భావము.
2. కొందరు కొంచెము పని చెయ్యగానే అలసిపోయాము అని, ఆ పనిని ఆపేస్తారు అని బావము.
3. మనము గాలిని ఎంత పీల్చినా మనకి గాలి ఏమైనా కోత విధిస్తుందా? అని భావము.

**వ్యాఖ్యానము :**

మనం భూమిని ఎంత దున్నినా మట్టి కలత (బాధ) చెందదు. నీరు ఎంత దూరం ప్రయాణించినా అలసిపోదు. ఆకాశం వైపుగా ఎంత ఎదగాలని ప్రయత్నించినా నీ ఎదుగుదలను ఆకాశం అడ్డగించదు. మనము గాలిని ఎంత పీల్చినా ఆ గాలి మనకి కోత (పీల్చవద్దు అని చెప్పదు) ఉండదు. మనము పని చేస్తునప్పుడు అలసిపోయామని ఆగిపోతే మన గమ్యానికి మనం చేరలేము. కాబట్టి లక్ష్యసాధనలో అలుపు లేకుండా ప్రయాణం చేయ్యాలనే స్ఫూర్తిని కవి మనకి అందించాడు.

---

3. అడుగుజాడల్నే అనుసరిస్తుందు

**జవాబు :**

Out of Syllabus

4. మంచులో నిప్పును పుట్టించినవాడు.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 90, Q.No. 3.

11. గజేంద్రుడు శ్రీమన్నారాయణున్ని మొరబెట్టుకున్న వైనాన్ని, తత్పర్యవసానాన్ని వివరించండి.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 12, Q.No. 1.

లేదా

శ్రీరాముని దివ్య మంగళ రూపాన్ని హనుమంతుడు సీతమ్మకు తెలియబరిచిన వైనం, సీతమ్మ ప్రతిస్పందన వివరించండి.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 31, Q.No. 1.

12. 'అంతర్నాదము' కవితలో దాశరథి కృష్ణమాచార్యులు తెలిపిన పరమార్థాన్ని వివరించండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 68, Q.No. 1.

లేదా

'రోడ్డు రోలర్' కవితలో పేర్వారం జగన్నాథం మధ్యతరగతి జీవితాన్ని చిత్రించిన వైనం.

**జవాబు :**

Out of Syllabus

13. 'యుగాంతం' కథ ఆధారంగా 'దిలావర్' వృత్తాంతాన్ని తెలియజేయండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 96, Q.No. 1.

లేదా

"మా ఊరు పోయింది" లో దేవులపల్లి వర్ణించిన గ్రామీణ వాతావరణం తెలపండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 108, Q.No. 1.

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

## May / June - 2018

## SUBJECT: TELUGU(SECOND LANGUAGE)

## PAPER - II

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం – ఎ (5 × 4 = 20 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది ప్రశ్నలకు ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ఈ క్రింది నాలుగు పదాలను విడదీసి సంధి పేర్లు వ్రాయండి.

 1. జలాభిషేకము 2. సుగుణోత్తమ 3. చేతికిచ్చి 4. ప్రత్యక్షము

**జవాబు :**

Out of Syllabus

2. ఈ క్రింది రెండు సంధులకు లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.

 1. త్రికసంధి 2. గసడదవాదేశసంధి

**జవాబు :**

Out of Syllabus

3. ఈ క్రింది నాలుగు సమాసాలకు విగ్రహవాక్యాలు రాసి, ఏ సమాసాలో తెల్పండి.

 1. వాగ్భూషణం 2. పూవుదండ 3. ఆసాధ్యము 4. వైకుంఠపురము

**జవాబు :**

Out of Syllabus

4. ఈ క్రింది రెండు సమాసాలకు లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.

 1. విశేషణపూర్వపద కర్మాధారయము 2. ద్విగుసమాసం

**జవాబు :**

Out of Syllabus

5. సినారె (సి. నారాయణ రెడ్డి) గూర్చి తెలుపుము.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 75, Q.No. 0.

6. పేర్లు గుర్తుంచుకోవడంలో సమస్యలు కొన్ని తెల్పుము.

**జవాబు :**

Out of Syllabus

7. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. | మొల్ల | [ ] | (ఎ) పేర్వారం జగన్నాథం |
| 2. | జ్ఞాన పీఠ్ అవార్డు | [ ] | (బి) భాగవతం |
| 3. | సుభాషిత త్రిశతి | [ ] | (సి) కౌముది |
| 4. | రోడ్డురోలర్ | [ ] | (డి) యశోదారెడ్డి |
| 5. | షంసుద్దీన్ | [ ] | (ఇ) సి. నారాయణ రెడ్డి |
| 6. | మా ఊరి ముచ్చట్లు | [ ] | (ఎఫ్) రామాయణం |
| 7. | నెల్లూరి కేశవస్వామి | [ ] | (జి) యుగాంతం |
| 8. | గజేంద్రమోక్షం | [ ] | (హెచ్) భర్తృహరి |

**జవాబు :**

| | | | |
|---|---|---|---|
| 1. (ఎఫ్) | 2. (ఇ) | 3. (హెచ్) | 4. (ఎ) |
| 5. (సి) | 6. (డి) | 7. (జి) | 8. (బి) |

8. ఈ క్రింది వాక్యాల ఆధారంగా ఒక చిన్న కథను ఊహిస్తూ వ్రాయండి.

"కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు. ఆనంద్ బాగా కష్టపడతాడు. ఏదో ఒక రోజు అనుకున్నది సాధిస్తాడు. మంచి వారికి ఎప్పుడూ మంచే జరుగుతుంది."

**జవాబు :**

రవి చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. తల్లియే అన్ని అయి పెంచింది. కుటుంబ పరిస్థితులు తనకు

సహరించకపోయినా చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ చదివేవాడు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అనే ఉద్దేశ్యంతో పట్టదలతో చదివి డిగ్రీ పూర్తి చేసాడు.

ఆ తరువాత రవి ఎలగైనా ఐఏస్(I.A.S) చదివి కలెక్టర్ అవ్వాలని తన ప్రయత్నాలను ప్రారంభించాడు. మంచిదారిలో ప్రయాణం చేసే వారికి ఎప్పటికీ మంచే జరుగుతుంది అన్నట్లు రవి ఐఏఎస్ పాసయి కలెక్టర్ అయినాడు. కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని రవి నిరూపించడాడు.

**భాగం - బి (5 × 12 = 60 మార్కులు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన మూడు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

9. విద్య నిగూఢగుప్తమగు విత్తము, రూపము పురుషాళికిన్
విద్యయశస్సు భోగకరి, విద్యగురుండు, విదేశబంధుఁడున్
విద్య విశిష్టదైవతము, విద్యకు సాటి దనంబు లే దిలన్,
విద్య నృపాలపూజిత, విద్య నెఱుంగనివాఁడు మర్త్యుఁడే?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 43, 6 bit

లేదా

రవికుల వార్ధి చంద్రుఁడుగు రామునిసేమము చాల వింటి నా
వివిధము లైనపాట్లు పృథివీపతికిం దగఁ జెప్పఁ గల్గె నేఁ
డవిరళభంగి నీవలన నచ్చుగ నే సుపకార మేమియం
దవిలి యొసర్ప లేను వసుధాస్థలి వర్థిలు బ్రహ్మకల్పముల్.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 27, 2 bit

10. క్రింది వానిలో 'అ' - భాగం నుండి రెండింటికి 'ఆ' - భాగం నుండి రెండింటికి వ్యాఖ్యలు వ్రాయము.

## అ - భాగం

1. గలడు గలం డనెడెవాడు గలడో లేడో

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 13, Q.No. 1.

2. పగ తీర్పక వచ్చు టుచితంబుకాదు

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 36, Q.No. 7.

3. మూర్ఖులమనసు రంజింప రాదు

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 53, Q.No. 2.

4. ప్రకృతి సిద్ధ గుణంబులు సజ్జనాళికిన్

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 55, Q.No. 8.

## ఆ - భాగం

1. ఈ బికారి బ్రతుకు లెన్ని నాళ్లు

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 70, Q.No. 4.

2. 'అంతాభద్రం' అంటూ ఎంత కాలమీ సూక్తులు

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 81, Q.No. 7.

3. గీత శిల్పి వెళ్ళిపోయాడు

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 89, Q.No. 1.

4. ఏ లక్ష్యానికి కట్టుపడక బతుకీడ్చుకుపోతే ఏంలాభం

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 79, Q.No. 2.

11. సుభాషితాలలో కవి వివరించిన నీతులు కొన్ని తెల్పుము.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 51, Q.No. 1, 2, 3, 4.

లేదా

గజేంద్రుడు భగవంతుని ప్రార్థించిన విధము తెల్పుము.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నం. 12, Q.No. 1.

12. రోడ్డు రోలర్ కవిత ద్వారా జగన్నాథం గారు సమాజానికిచ్చిన సందేశమేమి?

**జవాబు :**

Out of Syllabus

లేదా

అంతర్నాదంలో దాశరథి గారు ప్రకటించిన ఆత్మవిశ్వాసాన్ని తెల్పుము.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నం. 68, Q.No. 1.

13. సీతక్క ఎంకన్నల మూగ ప్రేమను గూర్చి తెల్పండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 102, Q.No. 1.

లేదా

చంద్రంపాలెం గూర్చి కృష్ణశాస్త్రిగారు చెప్పిన విశేషాలేవి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నం. 108, Q.No. 1.

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

## MODEL PAPER - I

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం – ఎ (4 × 5 = 20 మార్కులు)**

**(సంగ్రహరూప సమాధాన ప్రశ్నలు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. గజ ప్రాణావనోత్సాహియై. ఈ ప్రశ్నకు సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయండి.

**జవాబు :**

పేజీ నం. 16, 7వ సందర్భ సహిత వ్యాక్యం

2. డా॥ సి.నా.రె గురించి పరిచయం చేయండి?

**జవాబు :**

పేజీ నం. 75, కవి పరిచయం

3. ఈ క్రింది పద్యమును విశ్లేషించండి.

కందుకము వోలెసుజనుఁడు
గ్రిందంబడి మగుడుమీఁదికి న్నెగయుఁజుమీ
మందుఁడు మృత్పిండమువలెఁ
గ్రిందంబడి యడంగి యుండుఁ గృపణత్వమునన్

**జవాబు :**

పేజీ నం. 50

4. అణువునడిగితే తెలియదా బ్రహ్మాండమంటే ఏమిటో....సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయండి.

**జవాబు :**

పేజీ నం. 78, Q.No.1

5. యుగాంతం కథలోని దిలావర్‌ను గురించి తెల్పండి.

**జవాబు :**

పేజీ నం. 96

6. ఈ క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతిస్థానాన్ని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెల్పండి.

మకరము ఖాంతరస్థమగు మానికమున్ బెకలింపవచ్చుఁబా

**జవాబు :**

పేజీ నం. 38

**భాగం – బి (4 × 15 = 60 మార్కులు)**

**(వ్యాసహరూప సమాధాన ప్రశ్నలు)**

**సూచన:** ఈ క్రింది ప్రశ్నలకు వివరముగా సమాధానాలు రాయండి.

7. ఈ క్రింది ప్రశ్నలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం, తాత్పర్యమును వివరించండి.

(అ) లావోక్కింతము లేదు, ధైర్యము విలోలంబయ్యె, బ్రాణంబులున్
రావుల్ దప్పెను, మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్
నీవే దప్ప నితఃపరంబెఱుఁగ మన్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా!

**జవాబు :**

పేజీ నం. 2, Q.No.1

లేదా

(ఆ) తివిరి యసుమునఁ దైలంబుఁ దేయవచ్చుఁ
దవిలి మృగ తృష్ణలో నీరు ద్రావవచ్చుఁ
దిరిగి కుందేటి కొమ్ము సాధింప వచ్చుఁ
జేరి మూర్ఖుల మనసు రంజింపరాదు

**జవాబు :**

పేజీ నం. 39, Q.No.1

8. ఈ క్రింది వానిలో ఒక దానికి సమాధానం రాయండి.

(అ) హనమ సందేశాన్ని వివరించండి.

**జవాబు :**

పేజీ నం. 31, Q.No.1

లేదా

(ఆ) స్నేహలత తన తండ్రికి రాసిన లేఖ సారాంశాన్ని వ్రాయండి

**జవాబు :**

పేజీ నం. 60, Q.No.1

---

9. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

(అ) సీతక్క, ఎంకన్నల మూగ ప్రేమను వర్ణించండి.

**జవాబు :**

పేజీ నం. 102, Q.No.1

లేదా

(ఆ) "మా ఊరు పోయింది"లో కవి వివరించిన పల్లెటూరి సంస్కృతీ, సంప్రదాయాలను తెలుపండి.

**జవాబు :**

పేజీ నం. 106, 107, Q.No.1

---

10. (అ) ఈ క్రింది పద్యాల లక్ష్యలక్షణాలను ఛందో బద్ధంగా వివరించండి.

1. సీసము 2. ఆటవెలది 3. చంపకమాల

**జవాబు :**

1. పేజీ నం. 114
2. పేజీ నం. 115
3. పేజీ నం. 110

లేదా

(ఆ) ఈ క్రింది మూడు పద్యపాదాలకు గణవిభజన చేసి, అవి ఏ పద్యపాదాలో తెల్పండి.

1. భూషలుగావుమర్త్యులకుభూరిమయాంగదితారహారముల్
2. కందుకమువోలెసుజునుcడు
3. తెలివి యెకింత లేని యెడ దృప్తుడనైకరి భంగి సర్వమున్

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

## MODEL PAPER - II

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం - ఎ (4 × 5 = 20 మార్కులు)**

**(సంగ్రహరూప సమాధాన ప్రశ్నలు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. పోతన గారి గురించి పరిచయం చేయండి?

**జవాబు :**

పేజీ నం. 1

2. నన్ను గన్న దోషమునకు

జ్ఞాన వతిని చేసిన పాపకర్మమునకు - ఈ వాక్యములను సందర్భ సహితంగా విశ్లేషించండి?

**జవాబు :**

పేజీ నం. 64

3. ప్రేరణ యొక్క ఆవశ్యకతను కవి ఏవిధంగా వివరించాడు.

**జవాబు :**

పేజీ నం. 78

4. శ్రీరాముని దివ్యమంగళ స్వరూపాన్ని హనుమంతుడు సీతమ్మకు తెలియజేసిన విధానమును వివరించండి?

**జవాబు :**

పేజీ నం. 31

5. యుగాంతం కథలోని స్వామి-దిలావర్‌ల మధ్య స్నేహ బంధాన్ని వివరించండి?

**జవాబు :**

పేజీ నం. 96, 97

6. ఈ క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి, ఏపద్యపాదమో గుర్తించి, యతిమైత్రిని తెలపండి?

**జవాబు :**

ఆ కాశంబున నుండి శంభుని శిరంబందుండి, శీతాద్రి సు....శార్దూలం

**భాగం – బి (4 × 15 = 60 మార్కులు)**

**(వ్యాసహరూప సమాధాన ప్రశ్నలు)**

**సూచన:** ఈ క్రింది ప్రశ్నలకు వివరముగా సమాధానాలు రాయండి.

7. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం, తాత్పర్యమును వివరించండి.

(అ) ఒక చో నేలను బవ్వళించు, నోకచో నొప్పారుcబూసెజ్జపై
నొకచో శాకము లారణించు, నొకచోనుత్కృష్ట శాల్యోదనం
నొకచోc బొంత దరించు, నొక్కొక్కతరిన్ యోగ్యాంబర శ్రేణివె
క్కకురానీయcడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్

**జవాబు :**

పేజీ నం. 49, Q.No.11

లేదా

(ఆ) నీ విభcడబ్ధిదాcటి భరణీ తల నాధులు సన్నుతింపసు
గ్రీవసుషేణ ముఖ్యబల బృందముతో నరుదెంచి నీచునిన్
రావణు నాజలో దునిమి రాజసమొప్పcగ నినున్నcగొంచుసే
నావళి తోడ నీపురికి నారయ నేగు నిజంబు నమ్ముమా

**జవాబు :**

పేజీ నం. 29, Q.No.4

8. ఈ క్రింది వానిలో ఒక దానికి సమాధానం రాయండి.

(అ) విష్ణుమూర్తి గజేంద్రుని రక్షించిన విధానాన్ని తెలపండి?

**జవాబు :**

పేజీ నం. 12, Q.No.1

లేదా

(ఆ) స్నేహలత తన తండ్రికి రాసిన లేఖ సారాంశాన్ని వివరించండి.

**జవాబు :**

పేజీ నం. 60, Q.No.1

---

9. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

(అ) మామిడి పండు పుట్టు పూర్వోత్తరాలను తెలిపి, దాని చరిత్రను, జాతి బేధాలను తెలపండి?

**జవాబు :**

పేజీ నం. 104, Q.No.1

లేదా

(ఆ) యుగాంతం పాంత్యాంశం మనకందించే సందేశాన్ని వివరించండి?

**జవాబు :**

పేజీ నం. 97, 98

---

10. (అ) ఈ క్రింద ఇచ్చిన వాటిని ఛందోబద్ధంగా వాటి లక్ష్యలక్షణ సమాన్వతం చేసి, వివరించండి.

1. కందము 2. ఉత్పలమాల 3. ద్విపద

**జవాబు :**

1. పేజీ నం. 113
2. పేజీ నం. 109
3. పేజీ నం. 116

లేదా

(ఆ) ఈ క్రింది పద్యపాలను గణవిభజన చేసి యతి స్థానాన్ని గుర్తించి అవి ఏ పద్యపాదాలో వివరించండి.

1. తివిరి యిసుమన దైలంబు దీయవచ్చు
2. అల వైకుంటపురంబులో నగరిలో నామూల సాధంబు దా
3. జనకుని భంగి రామన్నప చంద్రుని నన్నును దల్లిమాఋగాఁ

FACULTIES OF ARTS, COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

**B.A., B.Com., B.B.A., B.Sc. & B.S.W I-Year II-Semester (CBCS) Examination**

## MODEL PAPER - III

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

**భాగం – ఎ (4 × 5 = 20 మార్కులు)**

**(సంగ్రహరూప సమాధాన ప్రశ్నలు)**

**సూచన:** ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. వరుస సౌమిత్రి బంగారు వన్నెవాఁడు – ఈ ప్రశ్నరు సహిత వ్యాఖ్యను వ్రాయండి.

**జవాబు :**

పేజీ నం. 34, Q.No.2

2. హాలా హలమును వడబోసి అవృతధార దేర్చి త్రాగి త్రేన్చెద – ఈ ప్రశ్నకు సందర్భసహిత వ్యాఖ్యను రాయండి.

**జవాబు :**

పేజీ నం. 71, Q.No.5

3. దాశరథి గారిని గూర్చి పరిచయం చేయండి.

**జవాబు :**

పేజీ నం. 67

4. ఈ క్రింది పంక్తులను రచించిన వారు ఎవరో తెలిపి, సందర్భాన్ని విశ్లేషించండి.

పూల నునుపు తెలుస్తుంది ముళ్ళ మొనలు ముడితేనే

రెండో పార్శ్యం చూడక నిందు నిజం చెబుతావా?

**జవాబు :**

పేజీ నం. 81, 82, Q.No.8

5. 'అల్విదా' స్మృతి గీతం పుట్టకకు కారణం వివరించండి.

**జవాబు :**

పేజీ నం. 87, సారాంశం

6. ఈ క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి, యతి స్థానాన్ని గుర్తించి అది ఏ పద్యపాదమో తెల్పండి.

నీ విభుఁడబ్ధి దాంటి ధరణీతల నాధులు సన్నుతింప సు

**భాగం – బి (4 × 15 = 60 మార్కులు)**

**(వ్యాసహరూప సమాధాన ప్రశ్నలు)**

**సూచన:** ఈ క్రింది పద్యాలలో ఒక దానికి కవిపరిచయం, సందర్భ, ప్రతిపదార్థ తాత్పర్యము.

7. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి కవిపరిచయం, సందర్భం, ప్రతిపదార్థం, తాత్పర్యమును వివరించండి.

(అ) సిరికి జెప్పఁ శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపఁడే

పరివారంబును జీరఁడభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం

తర ధమ్మిల్లముఁ జక్క నోత్తుడు వివాదప్రోద్ధత శ్రీకుచో

పరి చేలాంచల మైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై

**జవాబు :**

పేజీ నం. 5, Q.No.4

లేదా

(ఆ) ఆరంభిపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రిస్తులై

యారంభించి పరిత్యజింతురురు విఘ్నాయత్తులై మధ్యముల్

ధీరుల్ విఘ్ననిహన్యమానులకు చున్ ధృత్యున్నతో త్సాహులై

ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞా నిధుల్ గావునన్

**జవాబు :**

పేజీ నం. 48, Q.No.10

8. ఈ క్రింది వానిలో ఒక దానికి సమాధానం రాయండి.

(అ) ఏనుగు లక్ష్మణకవి జీవిత విశేషాలను తెలుపుతూ, మూర్ఖుల గూర్చి, వివేకభ్రష్టుల గురించి కవి ఏమన్నాడో వివరించండి?

**జవాబు :**

పేజీ నం. 37

లేదా

(ఆ) దాశరథి 'అంతర్నాదం'లో ప్రకటించిన ఆత్మ విశ్వాసాన్ని తెలియజేయండి

**జవాబు :**

పేజీ నం. 68, Q.No.1

9. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

(అ) యుగాంతం కథ ఇతివృత్తాన్ని తెల్పండి.

**జవాబు :**

పేజీ నం. 96, Q.No.1

లేదా

(ఆ) పాకాల యశోదారెడ్డి గారు తెలంగాణ ప్రాంత సంస్కృతీ, సంప్రదాయాలను, నుడికారాలను తెలియజేసే ఓ ఇతివృత్తాన్ని వ్రాయండి.

**జవాబు :**

పేజీ నం. 102, Q.No.1

10. (అ) ఈ క్రింద ఇవ్వబడిన మూడు ఛందస్సులను లక్ష్య, లక్షణ సమన్వితంగా వివరించండి

1. శార్దూలము  2. మత్తేభము  3. తేటగీతి

**జవాబు :**

1. పేజీ నం. 111

2. పేజీ నం. 111

3. పేజీ నం. 116

లేదా

(ఆ) ఈ క్రింది మూడు పద్యపాదాలకు గణవిభజన చేసి, యతిస్థానాన్ని గుర్తించి అవి ఏ పద్యపాదాలో తెల్పండి.

1. విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
2. తమ కార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనేల్
3. తెలివి యొకింత లేని యెడ దృప్తుఁడనై కరిథంగి సర్వమున్